
5-12-7
60 పైస

చేసిన పరీక్షల వలన తేలింది...





రుచికీ, విటమిన్లకూ, పుష్టికీ బిస్కట్ అంటేనే ఇది

బ్రిటానియా

గ్లూకోజ్-డి



బ్రిటానియా గ్లూకోజ్–డి బిస్కట్లతో పాటు మరో ప్రముఖ బ్రాండ్ గ్లూకోజ్ బిస్కట్లను పోల్చి చూసేందుకు చేసిన పరీక్షల వలన తేలిందేమిటంటే: విటమిన్లు మరియు మొత్తం మీద పుష్టినిచ్చే పదార్థాలు గ్లూకోజ్–డిలో ఎక్కువగా ఉన్నాయని. అంతేగాక రుచికోసం, తియ్యదనం కోసం, కరకరలాడే తనానికి దీనివి కావాలంటారని. శక్తినిచ్చే విషయంలో, గ్లూకోజ్ కన్న గ్లూకోజ్ డి 20% ఎక్కువ శక్తినిస్తుంది।
బ్రిటానియా గ్లూకోజ్–డి–తియ్యటి రుచితో కూడిన శక్తి।





అందుకే మరి ఏ ఇతర గ్లూకోజ్ బిస్కట్ కన్న బ్రిటానియా గ్లూకోజ్-డి అంటేనే ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు.

బ్రిటానియా బ్రిటానియా బిస్కట్లు అత్యుత్తమమైనవి

లింటాస్-B3C.GL-16-140TL

మజ్దా ఇంటియందున్నప్పుడు...







ప్రకాశవంతముగా పని చేయును, దీర్ఘ కాలము శ్రమించును.

మజ్దా మీ యింటిలోనికి వచ్చినప్పుడు. మీకు తప్పక పటిష్ఠమైన మూడు లాభములు కలుగునట్లు చేయును—

మొదట సరియైన వాల్టేజి మరియు ఎక్కువ ప్రకాశవంతమైన కాంతి కలుగుట. రెండవది ఎక్కువ ఎలక్ట్రిసిటి యూనిట్లను ఖర్చుచెయ్యదు. మూడవది మీరు సహజముగా అనుకొన్న దాని కన్నా ఎక్కువ కాలమున్నును (మీకు ఆశ్చర్యము కలుగును)

వీటన్నిటి వెనుక—మజ్దా యొక్క సరియైన లోప రహితమైన తయారీ తప్పులకు తావియ్యదు

మజ్దా ల్యాంప్ కంపెనీ లిమిటెడ్

అధిక కాంతికీ, ఎక్కువ జీవనముకు అది తప్పక

మజ్దా

(THORN (గ్రేట్ బ్రిటన్ థరన్ గ్రూప్ యొక్క ఒక సభ్యులు)


అట్టమీద బొమ్మ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక ప్రతివారం చదివే వాళ్లలో నేను మా వారు కూడా వున్నాము. వారపత్రిక కోసం ఎదురు చూసే వేము 14.11.75 వీక్లీ ముఖచిత్రం "గుణ

ఉత్తరాలు

వంతుడు"లో శోభన్‌బాబు, మంజుల పోటోలు

(45వ పేజీ చూడండి)



SAA/AM/1907 TEL



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం : 5-12-'75
రాక్షసనామసం. మార్గశిరమాస శు. తదియ
సంపుటము : 69 సంచిక : 13
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
★
సంవత్సర చందా - రు. 33-80
ఆరుమాసాల చందా - రు. 16-90
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

కుటుంబ సమేతంగా చూడండి!






పూర్ణిమా పిక్చర్స్ వారి

దేవుడులాంటి మనిషి

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం:
సి.యస్.రావు B.A.,(L.T.T.)

నిర్మాత:
డి.యస్.రాజు



సంగీతం: కె.వి.మహదేవన్
మాటలు: డి.వి.నరసరాజు
పాటలు: నారాయణరెడ్డి, కొసరాజు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: జి.కె.రాము

VIJAYA

రూ. 800 బహుమతి పొందిన కథ

ఆరోజు శుక్రవారం. ప్రసూన సాయంత్రం గుడికి వెడుతుంది. అందుకే కోర్టు నుండి ఏ స్నేహితునింటికో, సినిమాకో వెళ్లి ఇంటికి వెడుతుంటాడు సుబ్బారావు. అదే మామూలుగా ఆ రోజు ఒక స్నేహితుని ఇంటికి వెళ్ళాడు. శ్రీనివాస్ అని అతడు చిన్ననాటి స్నేహితుడు.

సుబ్బారావుని చూస్తూనే,

"ఎన్నాళ్లకురా దర్శనం. రా రా" అంటూ సాదరంగా ఆహ్వానించాడు.

"ఎన్నాళ్లో ఏమిట్రా వారం పది రోజుల క్రితమేగా నేనొచ్చింది" అన్నాడు సుబ్బారావు కూచుంటూ.

"ఏమిటి విశేషాలు?" చిలిపిగా అన్నాడు శ్రీనివాస్.

సుబ్బారావుకి అర్థం కాలేదు.

"ఏముంటాయిరా? అదే కోర్టు, అవే కేసులు" అన్నాడు మామూలుగా

"అదికాదు లేవోయ్ మొన్న మీఆవిడతో హాస్పిటల్‌లో కనిపించావట వెంకట్‌గాడికి".

(గత సంచిక తరువాయి)

"ఓరి వెధవా! అదా సంగతి. నిజమేరా" నవ్వుకుంటూ అన్నాడు.

"ఇన్నాళ్లకయినా సరేరే కంగ్రాచ్యు-లేషన్స్" అన్నాడు శ్రీనివాస్ చేయిచాపుతూ.

"అదీ గొప్పేనుట్రా" అన్నాడు సుబ్బారావు, చేయి అందుకుంటూ.

కాసేపు పిచ్చాపాటీ కబుర్లు చెప్పుకున్నారు. టీ తాగుతుండగా, ప్రక్కగదిలోంచి గాజుల గలగల వినిపించింది.

"పక్కింటాయన బ్రహ్మచారనుకుంటాను. ఆ గలగల లేమిట్రా?" అన్నాడు సుబ్బారావు.

"అదంతా ఓ కథలేరా" హుషారుగా అన్నాడు శ్రీనివాస్.

"ఏమిటో కథ?" కుతూహలం వ్యక్తపరచాడు సుబ్బారావు

"మరేంలేదు. మనవాడితో చిన్ననాడు చదువుకున్న ఓ అమ్మాయి, పెళ్లయింది, కానీ మొగుడితో తృప్తిపడలేక మనవాడిని చేరింది అలా అప్పుడప్పుడూ 'యిలా' వచ్చేస్తూంటుంది. దీన్ని కట్టుకున్న వాడెవడో గానీ పాపం. పూర్ ఫెలో".

"అంతకన్నా ఏం చేస్తుందిరా ఏ ఆడదైనా. అయినా వాడితో విడాకులు తీసుకోవలసింది" జాలిగా అన్నాడు సుబ్బారావు.

"వాడివ్వాలికదా? వీడు పెళ్ళాడాలికదా? ఐనా యిలాంటివి అంత దూరం పోవు, ఇలాగే సాగుతాయిరా"

"పోనీలేరా నవ్వు ఈ వూరొచ్చి మూణ్నెల్లు అయినా మాయింటికి రానేలేదు. రేపు ఆదివారం తప్పకుండా రావాలి" — సుబ్బారావన్నాడు.

"అలాగేలేరా నాకూ వేరే పనులంటూ ఏమీలేవు"

వెళ్లటానికి సన్నద్ధుడయ్యాడు సుబ్బారావు. లేవబోతూండగా పక్కింటి తలుపు చప్పుడయ్యింది.

"ఆ అమ్మాయి బయటికొస్తూంది" నెమ్మదిగా అన్నాడు శ్రీనివాస్, సుబ్బారావును భుజంమీద చెయ్యివేసి ఆపుతూ.

"ఏ అమ్మాయి?" విషయం మరిచిపోయి అడిగాడు.

"అదే ఆ పూర్‌ఫెలో అనుకున్న వాడి పెళ్లాం" అంటూండగా గుమ్మం ముందు నుండి వెడుతున్న ఒక యువతి కనిపించింది.

"ఆవిడే" అన్నాడు శ్రీనివాస్.


ఎందుకో సడన్‌గా, భుజం మీదున్న శ్రీనివాస్ చేయి తీసివేసి గుమ్మం బయటికెళ్లి చూశాడు సుబ్బారావు.


చేతిలో పూలబుట్ట పట్టుకుని, నిండుగా పైటకప్పుకుని, తలవంచుకుని నడుస్తూందామె.

"పూర్‌ఫెలో... పూర్‌ఫెలో"అస్పష్టంగా గొణుక్కున్నాడు సుబ్బారావు.

దగ్గరగా వచ్చిన శ్రీనివాస్‌కు, సుబ్బారావు ముఖంలో ఏదో వెలితి కనిపించింది. అతడి పెదాలు వణుకున్నాయి. అప్రయత్నంగా పిడికిలి బిగబట్టాడు. అదంతా ఏమీ అర్థం కాలేదు అతడికి.

"వెళ్లొస్తా రా" ఏదో మాట్లాడబోతున్న శ్రీనివాస్‌తో అంటూ బయటికి నడిచాడు సుబ్బారావు.





శ్రీనివాస్‌కు తెలియదు ఆ పూర్ ఫెలో, పాపం సుబ్బారావేనని.

*　　*　　*

రాత్రి పన్నెండు కావస్తూంది.

''ప్రసూనా'' తలుపు తట్టడంతోనే తీసింది ప్రసూన.

అలవాటుగా రెండు భుజాలమీద చేతులు వేసి తీగలా అల్లుకుపోయింది. సున్నితంగా ఆ చేతుల్ని తొలగించి, చేతిలో ఫైలు టేబిల్ పైన పడేశాడు.

జరిగిన కథ 1 : సుబ్బారావు ప్లీడరు గుమాస్తాయే అయినా పేరున్న రచయిత. పెళ్లాం పరాయి మగాడితో సంబంధం పెట్టుకోటానికి మొగుడు కూడా కారకుడే కాబట్టి అతను ఆమెని శిక్షించటం నేరమనే సుబ్బారావు మన స్వత్వం భార్య ప్రసూనను ఆశ్చర్యపరుస్తుంది.

''దేనికో శ్రీవారి అలక'' నేరగామాస్తూ అంది ప్రసూన.

ఒకసారి ప్రసూన వంక తీక్షణంగా చూశాడు. ఆ చూపుల్లో అర్థం మాత్రం ఆమెకు బోధ పళ్ళేదు.

''తల భారంగా వుందా'' అంది దగ్గరగా వచ్చి నుదురుమీద చేయి వేస్తూ.

సుబ్బారావు మాట్లాడలేదు.

''అరెరె. వొళ్ళంతా కాలిపోతూంది. ఏమిటండీ, చిన్న పిల్లాడిలా చెప్పరు'' అంది

నొచ్చుకుంటూ. ఆ కళ్ళల్లో అనురాగం పొంగుతూంది.

యింగీ కట్టుకున్నాడు సుబ్బారావు అతను వాసిస్తున్న లమృతాంజనం రాసింది ప్రసూన. నిండుగా దుప్పటి కప్పి, లైటార్పేసి వేరే మంచంలో పడుకుంది.

అలవాటుకు విరుద్ధంగా సుబ్బారావు కన్నీళ్ళతో తడిసిపోతూ తెల్లబోయింది తలగడా !

*   *   *

కాఫీకప్పు యిచ్చి వెళ్ళబోతున్న ప్రసూనను పిలిచాడు సుబ్బారావు.

"నువ్వూ తెచ్చుకో" అన్నాడు.

విచితంగ చూసింది ప్రసూన.

"నాకు బోలెడు పనుంది. మీతో మాట్లాడుతూ కూర్చునేంత తీరికలేదు." అంటూ వెళ్ళబోయింది.

"ప్రసూనా" కఠినంగా ధ్వనించింది సుబ్బారావు గొంతు.

"ఇవ్వాళ నేను కోర్టుకు వెళ్ళటంలేదు. వంట చేయటానికి తొందర లేదు" అన్నాడు.

మౌనంగా లోపలకెళ్ళి, కాఫీ కప్పు తీసుకుని వచ్చి సుబ్బారావు ఎదురుగా కూర్చుంది.

"ప్రసూనా, ఒకరిమీద ఒకరికి యిష్టం వున్నంతకాలమే దాంపత్య బంధం అందంగా వుంటుంది అలా లేనినాడు కలిసి వుండడం కంటే విడిపోవటం మంచిదంటాను. ఏమంటావు ?" అని ఆగి, ప్రసూన వంక చూశాడు.

అదంతా ఎందుకు చెబుతున్నాడో అర్థం కాలేదు ప్రసూనకు. కానీ ప్రశ్నకు జవాబు చెప్పాలి కనుక "అవును" అంది.


"ఇప్పుడు చెప్పు. నేనంటే నీకిష్టం లేదా ?"

ఉలిక్కిపడింది ప్రసూన.

సుబ్బారావు గమనించాడు.

"చూడు, ప్రసూనా నా మనసేమిటో నీకు తెలుసు. నీకు, నామీద ప్రేమ వుండి తీరాలని నేననను. నువ్వంటే నాకిష్టమే. కానీ, నీకూ నేనంటే ఇష్టమున్నప్పుడే మనిద్దరం కలిసి వుండటంలో అర్థం వుంది. నీకు నేనేదో లోటు చేస్తున్నాను. నాకు తెలుసు. దానికోసం, నా కారణంగా నువ్వు దారి తప్పటం నేను సహించలేను. నువ్వేం చేశావో నీకు తెలుసు. నాకు నీ మీద అసహ్యం లేదు, పైగా 'ఇలాంటి పని యికముందు

కుటుంబము అంతటికి 2 ఫోస్ఫోమిన్ టానిక్కు వలన ఆరోగ్యము కలుగును



ఫోస్ఫోమిన్ ఐరన్
స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి, శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి. అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రథమ టానిక్—ఫోస్ఫోమిన్ ఐరన్.



ఫోస్ఫోమిన్ విటమిన్
కుటుంబము అంతటికి విటమిన్ టానిక్

పండ్ల రుచిగల టానిక్. ఆహారాన్ని పూరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి. కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్—ఫోస్ఫోమిన్ విటమిన్.

ఫోస్ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో
రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

SQUIBB® SARABHAI CHEMICALS LTD ఇ ఆర్ స్క్విబ్ & సన్స్ ఇన్కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు దీన్నిం లైసెన్సుదారు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.
Shilpi SC 4A/75 tel

చేయవు' అని అనుకోగలిగితే నీతో కలిసి వుండటానికి నాకు అభ్యంతరంలేదు. కాదంటే నీ యిష్టం. చూడు, ఇది నీ జీవిత సమస్య. మౌనంగా వుండి, ఎవరికో భయపడి ఎందుకు నీకై నువ్వు నరకం సృష్టించుకుంటావు?''

ప్రసూన తలఎత్తి చూసింది. అతడి కళ్ళల్లో ఏ భావమూ కనిపించుట లేదు. ఒక్కసారిగా ఎక్కడలేని తెగింపు వచ్చింది ఆమెలో.

''మీలో పొరపాటు వుందనను నేను. కానీ ప్రతి విషయంలోనూ మీకూ, నాకూ సరి పోదు. అది నా తప్పే. ఈ విషయంలో బాధ పడనంటే...''

''సరే. నువ్వు చెప్పనక్కర్లేదు. నీకు విడాకులివ్వటానికి నా కభ్యంతరం లేదు. కానీ అతడు నిన్ను పెళ్ళి చేసుకుంటాడా ?''

ఆశ్చర్యపడింది ప్రసూన. పెళ్ళాం మరొకడితో మాట్లాడిందంటేనే చంపే సెంతటి మగ, మానవ జాతిలోని వాడేనా ఇతడు.- ఇంకా తనగురించే ఆలోచిస్తున్నాడు. అనుకుంటూ మౌనంగా తలూపింది.

''నువ్వు గర్భవతివి. ఈ విషయం తెలుసా అతడికి''

తల వంచుకుంది ప్రసూన.

''తెలుసు'' అంది నెమ్మదిగా.

''చూడు ప్రసూనా, నీమీద నాకు కోపం రావటంలేదు జాలి కలుగుతూంది, ఇన్నాళ్ళా మౌనంగా యిష్టంలేని కాపురం చేసి నందుకు. నా కిన్నాళ్ళా నువ్వెంతో సహాయం చేశావు. దానికి ఏ విధంగానూ నేను ప్రతిఫలం యివ్వలేను. అతడితో కనీసం నిన్ను కలిపి నా ఋణభారం తీర్చుకుంటాను''

ఉలిక్కిపడింది ప్రసూన. సుబ్బారావు యింకా మాట్లాడుతున్నాడు.

''కానీ, చూడు. అతనితో సుఖపడగలనన్న నమ్మకం నీకుందా ? మళ్ళీ జీవితంలో నువ్వు క్షోభ అనుభవించకూడదని నా ఆరాటం.''

''నిజంగా మీరు దేవుడు'' అతని పాదాల మీద వాలిపోయింది ప్రసూన.

''పిచ్చిదానా'' అంటూ లేవనెత్తాడు.

''నువ్వు వంట ప్రయత్నాలేమీ చేయకు. హోటల్నుంచి తెస్తాను'' అంటూ కారియర్ తీసుకుని వెళ్ళిపోయాడు.

* * *

వారం రోజుల్లో ప్రసూన, సుబ్బారావు విడాకులు తీసుకోవటం, శ్రీనివాస్ ఇంటిపక్క సూర్యనారాయణతో ప్రసూన పెళ్ళి జరిగి పోవటం అయ్యింది. చాలామంది సుబ్బారావు చేసిన పనికి ఆశ్చర్యపడ్డారు. అతని మంచి మనసును అభినందించారు ఎందరో. భార్యకు విడాకులిచ్చి, ఆమె కోరినవాడితో పెళ్ళిచేసేం తటి ఉదారు లెంతమందుంటారు ? ఐతే అతణ్ని పిచ్చివాడికింద జమకట్టిన వాళ్ళు కూడా లేకపోలేదు. లోకంతీరే అంత !

* * *

ప్రసూన పెళ్ళి జరిగిన రోజున ఇల్లంతా బోసిగా, ఏదోలా కనిపించింది సుబ్బారావుకు.

ఆ వెలితిని భరించలేక పోయాడు. ఊరంతా తిరిగి, తిరిగి సెకండ్ షో సినిమా చూసి, రాత్రి రెండుగంటలకల్లా ఇల్లు చేరుకుని గాఢంగా నిదురబోయాడు.

తెల్లవారి నిదురలేచి, ''ప్రసూనా, కాఫీ'' అనబోతూ ఆగిపోయాడు. నీరసంగా ప్రక్క మించి లేచాడు. ఆరోజుకు హోటల్లో భోజనం కానిచ్చి, కోర్టుకు వెళ్ళిపోయాడు.

నాలుగైదు రోజులు వరుసగా హోటలు భోజనం చేసే సరికి మొహం మొత్తింది. పైగా ఈమధ్య సిగరెట్లు విపరీతంగా కాల్చటం ఆరంభించటంతో డబ్బుకూడా సరిపోదనిపించింది. చేయికాల్చుకోక తప్పలేదు.

ఓసారి శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి అలాగే ప్రసూన దగ్గరకు వెళ్ళాడు.

సుబ్బారావు రాకను ఊహించలేదు ప్రసూన. ఐనా, సాదరంగా ఆహ్వానించింది.

''ఎట్లావుంది మీ కాపురం'' స్నేహితుడి లాగే ప్రశ్నించాడు సుబ్బారావు.

''కొత్తగా వుంది'' నవ్వుతూ అంది ప్రసూన.

లోపల షేవింగ్ చేసుకుంటున్న సూర్య నారాయణ బైటి కొచ్చాడు.

''మీరా ? నమస్కారం. బాగున్నారా ?'' అన్నాడు ఒక్కసారిగా.

''నేనే నమస్కారం. బాగానేవున్నాను'' వరుసగా జవాబులిచ్చాడు సుబ్బారావు.

''ముందది పూర్తి చేసుకుని రండి ఆయన కూచుంటారు గానీ'' అని ప్రసూన అనటంతో లోపలికి వెళ్ళాడు సూర్యనారా యణ.

''హోటల్లో భోంచేస్తున్నారా ?''

''లేదు. నేనే చేసుకుంటున్నాను.''

''అందుకేనన్నమాట చాలా చిక్కి పోయారు''

సుబ్బారావు ఏమీ మాట్లాడలేదు.

''మీరు పెళ్ళి ఎందుకు చేసుకోలేదు.''

''చేసుకునే అర్హత లేదు కనుక'' అప్రయత్నంగా అన్నాడు.

''నన్ను బాధపెట్టడానికేనా మీ రిక్కడి కొచ్చింది ?''

''సారీ. నా మనసు ఏదో ఆలోచిస్తూంది. అప్రయత్నంగా అన్నాను.'' నొచ్చుకుంటూ అన్నాడు.


''పోనీలెండి. కానీ అందరూ ప్రసూనలు ఉండరు, సుబ్బారావు లాగే.''

''నిజానికి నా కింతవరకూ ఆ ఆలోచనే రాలేదు'' అన్నాడు ప్రసూన అన్న మాట లోని అర్థం ఆలోచిస్తూ.

కాస్సేపైనాక, ఆ యిద్దరి కోరిక మీద అక్కడే భోజనంచేసి వెళ్ళిపోయాడు.

ప్రసూనలాగే శ్రీనివాస్, ఒకరిద్దరు స్నేహి తులూ పెళ్ళి మాటలు ఎత్తారు. చివరకు పెళ్ళి చేసుకోవటానికి ఒప్పుకున్నాడు సుబ్బా రావు. ఐతే శాస్త్రోక్తమైన పెళ్ళిచూపులు, గుళ్ళో పెళ్ళిళ్ళకు వ్యతిరేకి సుబ్బారావు. అలా చేసు కోవటం సుతరామూ అంగీకరించలేదు అతడు. ప్రసూనకు విడాకులిచ్చిన విషయం తెలిసికొని కొందరూ, ఈ విషయాన్ని ఒప్పుకోలేక కొందరూ— మొత్తానికి చాలామంది సుబ్బా రావుకు పిల్లనివ్వటానికి వెనుకాడారు.

సుబ్బారావు షరతుల కొప్పుకొని, పిల్ల నిచ్చేవాళ్ళెవరూ దొరకలేదు అథవా దొరికినా ముందూ, వెనకా ఎవరూలేని సుబ్బారావు లాంటివాడికి పిల నివ్వటానికి చాలా మంది వెనుకాడారు. కట్నాలు యివ్వలేక ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయలేకపోతున్నామని వాపోరాలేగాని



సుబ్బారావు లాంటి మంచివాడికి పిల్లనివ్వటానికి, పెళ్ళిలో దేవుడు ప్రసక్తి వద్దన్నంత మాత్రాన ఎవ్వరూ ఒప్పుకోకపోవటం నిజంగా విచారించవలసిన విషయం. అర్థంలేని నమ్మకాలు, అంతరార్థాలు మాసిపోయిన మూఢాచారాలూ మనవాళ్ళలో ఎంతగా పాతుకొని పోయాయో— ఈ ఒక్క విషయంలో తెలుసుకోవచ్చు.

కుదిరినట్టే కుదిరి ప్రతి సంబంధమూ చెదిరిపోవటంతో సుబ్బారావు మనసుకు బాధ, దాంతోపాటు విసుగూ కలిగాయి. ఒక రోజున ఒక చిన్న కాగితం మీద రాసుకున్నాడు— "జూన్ పదిహేను తరువాత పెళ్ళి చేసుకోను" అని. చేయాలనుకున్నవీ, చేయకూడదనుకున్నవీ అలా కాగితం మీద రాసుకోవటం అతని అలవాటు.

ప్రసూనకు విడాకులిచ్చిన తరువాత సుబ్బారావు దగ్గరికి శ్రీనివాస్ తరచుగా వస్తున్నాడు అలాగే ఆరోజు కూడా వచ్చాడు.

రాదారి పడవ

ముఖం కడుక్కోవటానికి సుబ్బారావు పెరట్లోకి వెళ్ళాడు, అతన్ని కూర్చోమని చెబుతూ. టేబిల్ మీద పేపర్ కోసం చేయి పెట్టిన శ్రీనివాస్‌కు ఆ పేపర్ కనిపించింది. ఆరోజు 'మే' పది. అంటే నెల రోజుల్లోగా సంబంధం కుదిరిపోవాలన్నమాట. ఆ కాగితం పట్టుకుని అలాగే కూర్చుండిపోయాడు కుర్చీలో.

సుబ్బారావు ఎంత మొండివాడో అతనికి తెలుసు. చదువు పూర్తి కాగానే, రెండు సంవత్సరాలపాటు ఉద్యోగాలకు అప్లికేషన్లు రాసి, ఇంటర్వ్యూలకు వెళ్ళి విసిగెత్తిపోయి, చివరకు ఓ రోజు ఇలాగే ఓ పేపర్ మీద రాసుకున్నాడు — 'మూడునెలల తరువాత ఏ గవర్నమెంట్ ఉద్యోగమూ చేయను' అని. మూడునెలల్లో ఏ ఉద్యోగమూ రాలేదు. అంతే. ఎవరెంత చెప్పినా మళ్ళీ ఏ గవర్నమెంటు జాబ్‌కీ అప్లై చేయలేదు.

శ్రీనివాస్ మనసంతా ఆదోలా అయింది. ప్రసూనంటే అతను ఎంత యిష్టపడేవాడో తనకి తెలుసు. అలాంటి ప్రసూన దూరమైపోయింది. అందుకు బాధపడ్డా దాన్ని మరిచిపోయాడు కానీ మళ్ళీ అతన్ని పెళ్ళి చేసుకోమని ఒప్పించటం ఎవరివల్లా కాలేదు. ప్రసూన బలవంతం వల్ల ఒప్పుకున్నాడు. ఇప్పుడు మాత్రం జూన్ పదిహేనవ తేదీ దాటిందంటే అతడిని ఒప్పించటం దేవుడివల్ల కూడా కాదు.


టవల్‌తో ముఖం తుడుచుకుంటూ వచ్చిన సుబ్బారావుకు శ్రీనివాస్ చేతిలో కాగితం కనిపించింది. చూడనట్టుగా ఊరుకున్నాడు.

"ఏమిట్రా ఇది?" శ్రీనివాసే ఆరంభించాడు.

సుబ్బారావు మౌనంగా కూర్చున్నాడు.

"నేను దీన్ని ఒప్పుకోనురా" అంటూ చించేశాడు శ్రీనివాస్.

ఆ తరువాత నువ్వు నన్ను పెళ్ళి చేసుకో



మంటే నేనూ ఒప్పుకోను" నవ్వుతూ అన్నాడు సుబ్బారావు.

"ఒరేయ్, ఎవడూ ఒప్పుకోని షరతులు పెట్టి, నెలరోజుల తరువాత పెళ్లి చేసుకోను అంటే ఎట్లా కుదురుతుందిరా"

"కుదరకుంటే పోనీ మనే నేనూ అంటున్నది"

"పోనివ్వి, నువ్వు జీవితాంతం యిలాగే వుంటే మా అందరికీ ఎంత బాధగా వుంటుందో నీకు తెలుసా ?"

"పెళ్లి చేసుకోకుండా వుండటం నాకూ బాధగానే అనిపిస్తూంది మరి"

"పోనీ రిజిష్టర్ మ్యారేజ్‌కో, కనీసం గుళ్లో చేసుకోవటానికో ఒప్పుకో"

"జీవితంలో కొన్ని ప్రిన్సిపుల్స్‌కు మనిషి కట్టుబడి ఉండాలిరా"

"అవన్నీ జీవితం కోసమేకదా. జీవితం సాఫీగా సాగిపోలేనప్పుడు వాటిని సడలించుకోవాలి. లేదంటే మనం ఏదీ సాధించలేం. ఆశయాల సాధనకే కదా జీవితం."

"నాకుతెలుసు. కాని జీవితం కోసం ఆశయాలనుండి పారిపోవటం నావల్ల కాదు. చేయాలనుకున్నవి చేయడం. చేయకూడదనుకున్నవి మానుకోవటం ఇదే జీవితం."

"కాదురా— చేయాలనుకున్నవన్నీ చేయలేము జరగకూడదనుకున్నవన్నీ మనం ఆపలేము. ఇది నువ్వు తెలుసుకోవాలి."

"తెలుసు నాకు. కానీ అంత నిరాశావాదిని కాలేను నేను. గాలిలో దీపం పెట్టి దేవుడా నీదే భారం అనటం నేను చేయలేను. మనిషిగా, నేనే చేయాలనుకున్న వాటికోసం సాధన చేయటమే నా కిష్టం."

"ఇప్పుడైనా అదే చేయి. ఫలానా తేదీ తరువాత 'పెళ్లి కుదరదు' అని ఎందుకనుకోవాలి?" తెలివిగా అన్నాడు శ్రీనివాస్.

"కుదరదు అనుకుంటే, చేసుకోను అనటం అనవసరం. చేయగలిగిన ప్రయత్నమేదైనా వుంటే ఈలోపలే చేసుకోవాలి అనుకుంటున్నాను."


'నువ్వుసాధననిహద్దుల్లోబంధిస్తున్నావు'

"కాదురా. జీవితాన్ని హద్దులు దాటి వెళ్లకుండా చూసుకుంటున్నాను. జీవితమంటే పెళ్లి ప్రయత్నాలు చేసుకోవటమే కాదుకదా"

"ఒరేయ్, నువ్వు రచయితవని ఒప్పుకుంటున్నాను. కానీ మాటల గారడీచేసి, నిపు

(46వ పేజి చూడండి)

తమసోమా జ్యోతిర్గమయ · ధర్మపథం · బులుసు వేంకటరమణయ్య



మానవజన్మ ఇతరప్రాణుల జన్మకంటె ఎందువల్ల గొప్పదయింది? యుక్తాయుక్తములను తెలుసుకునే జ్ఞానం ఉండబట్టే కదా! ఆ జ్ఞానం ఉన్నందుకు అతడు చెయవలసినది దైవప్రార్థనయే! ఈ విషయాన్ని ప్రపంచములోని జనులు — నూటికి తొంభైతొమ్మిదిపాళ్లు ఉంటారని ఊహించవచ్చు ఏ కొద్దిమందికో దేవుడిపై నమ్మకం లేకపోతే లేకపోవచ్చు.

అయితే, ఆ ప్రార్థన ఏ విధంగా ఉండాలనేదే ప్రశ్న. 'భగవంతుడా! నా ఈ కోరిక సఫలం చెయి, అలా చేస్తే నీకు మొక్కుబడి చెల్లిస్తాను' అనే విధంగా ఉండకూడదు. 'అంధకారంలోనుంచి వెలుగులోనికి తీసుకొనిరా. నా అజ్ఞానాన్ని పోగొట్టి జ్ఞానాన్ని అనుగ్రహించు' అనే ఉండాలి. 'తమసోమా జ్యోతిర్గమయ' అని వేద, వేదాంతాలు ఈ అంశాన్నే తెలుపుతున్నవి.

మంత్రాలలో గాయత్రీ మంత్రమే అత్యుత్తమమని 'న గాయత్ర్యాః పరో మంత్రః' అనే ఆర్యోక్తి చాటుతున్నది. ఆ మంత్రంలో మనకు తిమిరంనుంచి తప్పించి వెలుగులోకి దారిచూపే సూర్యుని ప్రార్థనయే ఉంది. సంధ్యావందనంలో ప్రధానమైనది ఆ మంత్రమే అని అందరికీ తెలుసును.

సనాతన హిందూ మతంలో మాత్రమే కాదు. ఇతర మతాలలో కూడా ఇదే ప్రార్థన కానవస్తుంది

ఆంగ్లభాషలో న్యూమన్స్ ప్రార్థన క్రైస్తవ మతస్థుల అభిప్రాయాన్ని ఈ రీతిగా తెల్పుతున్నది —

"లీడ్ కైండ్లీ లైట్
అమిడ్ ది ఎన్సర్క్లింగ్ గ్లూమ్
లీడ్ దీ మి ఆన్"

చుట్టూ ఆవరించివున్న తమస్సులో కొట్టుమిట్టాడుతున్న నన్ను వెలుగులోకి తీసుకు వెళ్ళు అని దీని భావం. ఇందులోని వెలుగూ, చీకటీ జ్ఞానానికీ, అజ్ఞానానికీ సూచకాలు.

మహమ్మదీయ మతస్థుల అభిప్రాయమున్నూ ఇటువంటిదే. వారి పవిత్ర గ్రంథమైన ఖురానులోని ప్రార్థన ఇలా ఉన్నది —

"ఓ భగవంతుడా! మేము నిన్ను సేవిస్తున్నాము. మాకు సహాయం చెయ్యవలెనని నిన్ను వేడుకొంటున్నాము మమ్మల్ని మంచి మార్గంలో ప్రవేశపెట్టు. ఎవ్వరిపైని నువ్వు అనుగ్రహం చూపుతూ ఉంటావో వారి మార్గంలోనే నన్ను నడిపించు."

"చెడ్డతలపులలో మమ్మల్ని ప్రవేశపెట్టక, పాపపు మార్గాలనుంచి తప్పించు" అని క్రైస్తవుల మత్తయి సువార్తలో ఉన్నది. దానినే ఎన్నడో ఋగ్వేదం 'అగ్నే నయ సుపథా' అని చెప్పి ఉన్నది.

మొత్తంపయి అన్ని మతాలూ అపమార్గంనుంచి సరియైన మార్గంలో ప్రవేశపెట్టవలెననే భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఉన్నవి. 'తమసోమా జ్యోతిర్గమయ' అనే దాని అంతరార్థం ఇదే!

ఆదివారం అన్ని రోజులలాగ భళ్లుమని తెల్లవారిపోదు. క్రమము తప్పని కిరణమాలి ఆకాశాన ఎక్కి మిర్రిమిర్రి చూస్తున్నా విసుగనిపించదు. పైగా అతనిని చూసి కొంటెగా నవ్వాబుద్దేస్తుంది—

పరుగెత్తిపోయే కాలంతో అడుగుకలిపే అవసరం లేదు ఈరోజు. విశ్రాంతిగా — తెమ్మెరలా ప్రతి ఆదివారం ఓ పండుగలా సాగిపోతుంది! అందుకే 'జానెట్'కు ఆదివారం ఆనందంగ వుంటుంది.

'జానెట్' పడకపై అటు ఇటు దొర్లి తలఎత్తి చల్లగ వున్నచోట దిండుపై చెంపను ఆనించింది.

అంతలో అమ్మ 'అహల్య' జానీ, అంటూ పిలిచింది. అహల్య నల్లగవున్నా యింపైన స్వరం. మరోసారి పిలవాలి - పిలిపించుకోవాలని పలకలేదు జానెట్. అమ్మ పిలుపుకోసం ఎదురుచూస్తున్న జానెట్‌కి 'మౌతార్గన్' సంగీత తరంగాలు వీనులకి విందు చేశాయి.

ఆ పెదాల నొక్కులలో ఎంత నేర్పు! ఎంత కమ్మదనం. ఆ అధరాలను ఒక్కసారి వ్రేళ్ళతో... ఆ తలంపుకే సిగ్గు – బిడియం కలిగాయి. బాబోయ్! ఆతలంపు పాపమా? పూవుకు అంటిపున్న తావిని ముక్కుదగ్గర వుంచి ఆఘ్రాణిస్తాము. ఓ అందమైన వస్తువును తాకిచూస్తేగాని తృప్తివుండదు. అందుకే అలా అనుకున్నాను' అని జానెట్ సరిపెట్టుకుంది.

ఈసారి శబ్దతరంగాలు మరీ దగ్గరగా వినవచ్చాయి. ఆపాటలో వూదేవాడి తొందర కానవచ్చింది. మెల్లిగా నిద్రలో నవ్వుకున్నట్లు నవ్వుకుంది.

"రూప్‌తేరా మస్తానా – ష్యాద్ మేరా దీవానా–భూల్ కోయి హమ్ సీనా హోయేగ జానీ...జానీ...జానీ..."

చివర 'జానీ' అని స్పష్టంగ విని పూర్తిగ కళ్లు విప్పింది. తనేకాక మరెవ్వరైన వింటే?...గబుక్కున తల ఎత్తింది. అవతల మేడింటి అబ్బాయి 'డేవిడ్' ఎడంచెయ్యి ఎత్తి సలాం చేశాడు. ఒకప్రక్క ఆర్గన్ పెదాలమీద తిప్పుతూనే.

"ఈడేవిడ్ మరీ బరితెగించి పోతున్నాడు" అనుకుంటూ గిరుక్కున వెనక్కి తిరిగింది. అమ్మ పిలుపు ఎదురొచ్చి పలుకరించింది.

అప్పటికే టిఫిన్, కాఫీలు పూర్తిచేసి పేపరు పట్టుకొని వున్నారు జానెట్ నాన్న జోసఫ్ రెడ్డి! జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్.

"గుడ్ మార్నింగ్ పాప్పా" అంది.

"వెరీ గుడ్ మార్నింగ్" అంటూ వాచీ చూసుకున్నారు. పావుతక్కువ తొమ్మిది. "చర్చి ఎన్ని గంటలకి!" అన్నారు

జానెట్‌కి అప్పుడు జ్ఞాపకంవచ్చింది చర్చికి పోవాలని. కాని జానెట్‌కి చర్చికి పోవటంకన్నా ఇంట్లోనేవుండటం ఇష్టం. "ఇంట్లోనే మనస్సులో దేవుణ్ణి ప్రార్థించుకుంటే సరిపోదా!" అనుకున్నా పాపంచేస్తున్నానా అని లోలోన చెంపలు వేసుకుంది.

అంతలో ప్రక్కింటి అమ్మాయి 'మెర్సి' (డేవిడ్ చెల్లెలు) బైబిల్ పట్టుకొనివచ్చింది. వాళ్ల నాన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టరు. పెద్దవాడు డేవిడ్. బి. ఏ. ఫెయిల్ అవుతూనే వున్నాడు. చదువుమీద కంటే ఆటలు — పాటలు మీద శ్రద్ధ. స్వంత ఖర్చుల మీద పొరుగూర్లకి వెళ్లి ఫుట్ బాల్ ఆడి — పాటలు పాడి వస్తుంటాడు.

"మెర్సి మంచి పిల" అని మెచ్చుకొని యింగ్లీష్ బైబిల్ పట్టుకొని

"మీరిద్దరు వస్తారుగా నేను వెళ్తున్నా." అంటూ జోసఫ్ రెడ్డి చర్చిదారి పట్టారు.

జానెట్ స్నానాదులు ముగించి– కాంబినేషన్ చీర– జాకెట్లు మార్చి మార్చి కట్టి బయలుదేరేటప్పటికి పదిగంటలైంది,

అందరూ నిలబడి ప్రార్థన చేసేటప్పుడు గబుక్కున లోపలికి వెళ్లి చివర్లో నిల్చు



న్నారు పాస్టరు నెమ్మదిగ ప్రార్థన చేస్తున్నా ఆ కంఠధ్వని గంభీరంగా స్పష్టంగా విన వస్తూ వుంది.

మెర్సి తల దించుకొని కనుల చివర్లనుంచి అవలపక్క మగవాళ్ల వరుసలను చూసింది. గోడ పక్కన 'విక్టర్' తల వంచుకొని నిల్చు న్నాడు. ఆ నిలుచున్న తీరు, భయభక్తులను వెల్లడి చేస్తుంది.

''విక్టర్'' అని మనస్సులో వుచ్చరించు కొని తాను కళ్లు మూసుకుంది.

కీర్తన పాడారు పాస్టరు ముందుకు వచ్చి ''ఈవారం ప్రభు సేవకుడు బ్రదర్ జాన్సన్ మీకు దేవుని వాక్యం వినిపిస్తారు!'' అని చెప్పారు.

పొట్టిగ నల్లగవున్న జాన్సన్ ఆల్టర్ దగ్గరకువచ్చి మోకాళ్లూని తనలో తాను ప్రార్థన చేసుకొని పైకి లేచాడు. తానెలా మారుమనస్సు పొంది తన పాపాలు దేవుని ఎదుట కడిగివేసుకొని దేవుని సేవకుడిగా మారింది సాక్ష్యం చెప్పాడు.

''దేవునియందు నాకెంతో అనందంగ వుందంటీ — అమ్మ ప్రశాంతంగ తృప్తిగ వుందంటీ'' అని చెప్పి బైబిల్‌లోని కొన్ని వాక్యాలు చదువసాగాడు.

జానెట్ కి తనవెవ్వరో గమనిస్తున్నా రనిపించి ఆ వైపుకు చూసింది. డేవిడ్ నవ్వుతున్నాడు కళ్ళు తమాషాగా కదిలించాడు. ఘనువఛాయలో ఉన్న డేవిడ్ ముఖం కళగా ఆకర్షణగా వుంది జానెట్ మందహాసంతో ''తప్పు కదూ !'' అన్నట్లుగా నోటిమీద వ్రేలుంచింది. తిరిగి చూపులు భర్తునిమీద నిలిపింది.

ఆయన క్రీస్తు చేసిన బోధనలను చదువు తున్నాడు.

''నరహత్య చేయవద్దు. నరహత్య చేయు వాడు విమర్శకు లోనగునని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారుకదా. క్రీస్తు చెప్పిన దేమనగా తన సహోదరునిమీద కోప పడు ప్రతివాడు విమర్శకు లోనగును. తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును. 'ద్రోహి' అని చెప్పు వాడు నరకాగ్నికి లోనగును ... ...

వ్యభిచారము చేయవద్దని చెప్పబడినమాట మీరు విన్నారుకదా! ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును...''

ఆ వాక్యము వింటూ అప్రయత్నంగా డేవిడ్‌వైపు చూసింది. కళ్లపై చెయ్యి పెట్టుకొని తలవంచుకు కూర్చున్న అతన్ని చూస్తే జాలిలాంటిది కలిగింది.

''డేవిడ్‌ని పెళ్ళిచేసుకుంటే? ... బాగానే వుంటుంది'' అని తలచింది జానెట్.

చర్చి నుంచి వస్తుంటే మెర్సి అంది. ''జానీ! మా 'డేవ్' నిన్ను ఒక్కటే కలవ రిస్తున్నాడు ప్రొద్దున పెళ్లికొడుకు విన్నావు కదూ!''

''పాటలు పాడగానే పెళ్లిళ్లు జరిగి పోతయా! ఈ కాలంలో ఎవర్ని కదిలించినా పెళ్ళంటే భయపడుతున్నారు. పెళ్లాంని ఎలా సాకాలి ? అని...''

''ఓ ... అదా! సబ్‌యినస్పెక్టరుగా ట్రైనింగుకి వెళ్తున్నాడు. ఆర్డర్స్ కూడా వచ్చాయి మరో సంవత్సరానికి భార్యని-వాడి పిల్లల్ని కూడ పోషించుకుంటాడు.''

''మరి ఆటలు-పాటలు యిక కట్టే!''

మెర్సి పక పక నవ్వి ''పోలీసు వాళ్లకి ప్లేయర్స్ కావాలి. అందుకే సెలక్టు చేసు కున్నారట.''

''బాగుంది...!'' అంటూ జానీ నవ్వింది.

ఇంట్లోకి వెళ్తూనే ''అమ్మా! మెర్సి వాళ్ల డేవ్ సబ్‌యినస్పెక్టరు ...'' అంటూ చీర మార్చుకోను గదిలోకి వెళ్లింది జానెట్. అహల్య తక్కిన మాటలు కొరకు ఎదురు చూసింది. జానీ పూర్తిగా ఏ సంగతి చెప్పదు కొంత చెప్పేసి విన్నవాళ్లని వూహించుకోమన్నట్లు వెళ్లిపోతుంది. ఏ మాట పూర్తిగా వోపిగ్గా చెప్పదు. పట్టుమని పది మాటలు చెప్పలేదు. ఎప్పుడూ పడుకొని ఆలోచించమంటే గంటలే కాదు రోజులే దొర్లించి వేస్తుంది. ''కూతుర్ని ఎం. ఎ. చేస్తానన్నారు. కాని యిది చదివే రకంగ కన పడలేదు. ఈ చదువులు దేనికి వున్నది ఒక్క ఆడపిల్ల. పెళ్ళి చేస్తేసరి...'' అని అనుకొన్న అహల్య భర్తతో తన ఆలోచనలన్నీ చెప్పే సింది.

''జానెట్ ఎంతవరకు చదవగలిగితే అంత వరకు చదివిస్తాను'' అన్నారు జోసఫ్ రెడ్డి.


''మీరు చదివిస్తూ వుంటే అది చదువు తూనే వుంటుంది'' అని తన మనస్సులో మాట బయట పెట్టింది.

''పక్కింటి డేవిడ్ మంచి పిల్లాడు. చక్కగా పాడుతాడు. సబ్‌యిన్‌స్పెక్టరు అవుతాడు...వుండండీ! నా మాట పూర్తిగ వినండి. అమ్మా, నాన్న ఇద్దరూ సంపాదిస్తు న్నారు. యాభైవేలు చేసే ఆ ఇల్లు స్థలం అబ్బాయికే. ఒక్కడే కొడుకు... మనింటి ప్రక్కనే వుంటుంది మన అమ్మాయి మంచి చెడు చూసుకోవచ్చు!'' అని ఆశతో భర్త వైపు చూసింది అహల్య.

అతను నొసలు చిట్లించి ''తెలివి వుండే మాట్లాడుతున్నావా? వాళ్లదేకులం?...... మనలా వాళ్లు కన్వర్ట్స్ కాదు.''

''మన మతం వాళ్ల మతం ఒక్కటేగా''

''కులం... ఏం కులమో! ఏమో!వాళ్లలో



పగతీర్చుకున్న ప్రళయం!

ఈస్టరన్ (తూర్పు విభాగం) టర్కీకి చెందిన లీస్ అనే వూళ్లో సెప్టెంబరు రెండో వారంలో సంభవించిన ప్రళయం చాలా భయంకరంగా జనం మీద పగ తీర్చుకుందట. ఎనిమిది వేల జనాభా వున్న ఆ వూళ్లో సుమారు మూడు వేలయిదొందల మంది యీ భూకంప ఫలితానికి ఆహుతై పోయారట. మసీదుల్లో ప్రార్థనలు చేసుకుంటున్నవారు ఇళ్లలో వున్నవారు, కొట్లల్లో వున్నవారు ఎక్కడి వారక్కడ భూస్థాపితమై పోయారట. సైనిక దళాలు సుమారు పదిహేనువందల శవాలను బయటికి లాగారట. ఇంకా దొరకాల్సినవి రెండువేలపై నున్నాయట.

సినిమా నెగటివ్‌ల దొంగతనం!

మూడు హాలీవుడ్ చిత్రాల పూర్తి నెగిటివ్ ఫిలిములు రోమ్ టెక్నికలర్ లాబరేటరీలోని రిఫ్రిజిరేటెడ్ సెల్స్‌లో దాస్తే, అవి ఎవరో ఎత్తుకు పోయారట. ఆ చిత్ర నిర్మాతలు లబో దిబో మంటున్నారట. చిత్రాన్ని మళ్లీ తియ్యాలంటే డబ్బే గాక నటుల సహకారం కూడా దుర్లభమని వారు వాపోతున్నారట. ఫెడరికో ఫెలిన్స్ "కాసినోవా"తో సహా మొత్తం 86 రీళ్లు పోయాయట. ఇంతవరకూ యీ రకం చౌర్యం లేదని యిది కొత్తతరహా "కిడ్నాపింగ్" అనీ వీరంతా అన్నారట.

పిల్లలూ తస్మాత్ జాగ్రత్త!!

న్యూయార్క్‌కు చెందిన 31 ఏళ్ల బార్బరా బోనర్ అనే ఆవిడకు 1966 లో వివాహమై ఆనక వో కూతురు పుట్టిందట. ఆ తరువాత యీ ఏడు మార్చి మూడో తేదీన వో కొడుకు పుట్టాడట. ఈ పిల్లడిని ఆమె ఆసుపత్రికి తీసుకువెళితే అక్కడి డాక్టర్లా పిల్లాడికి చేతి ఎముక విరిగిందని పసిగట్టి చికిత్స చేశారట. బార్బరాబోనర్ ఫ్యామిలీ డాక్టరుకు కుర్రాడి ఆరోగ్యంమీద అనుమానం వచ్చి తల్లినీ పిల్లాడు ఆంతోనిని మరో ఆసుపత్రికి తానే పంపాడట. అక్కడ జరిగిన ఎక్స్‌రే పరీక్షలో ఆ పసివాడి పక్క ఎముకల్లో కొన్ని ఎముకలు, కాలు ఎముకలు వగైరాలు కూడా విరిగినట్టు తేలిందట. ఇదేమని ఆ తల్లిని నిలదీస్తే ఆమె తానా పసివాణ్ణి పక్క మీద దురుసుగా పడేస్తున్నట్టు, తేవదీయాల్సి వచ్చినపుడు కాలు దొరకపుచ్చుకు లాగుతున్నట్టు ఒప్పుకుందట. పిల్లాడిని అంత అమానుషంగా బాధించి తత్ఫలితంగా ఆ పసివాని ఎముకలన్నీ విరగడానికి బాధ్యురాలైన ఆ తల్లిని కోర్టులో హాజరు పరచి విచారించారట. జడ్జిగారు ఆమెకు కారాగార శిక్ష విధిస్తే యీ నేరానికి వో పద్దెనిమిది నెలలు శిక్ష విధించడం వల్ల ఏ ప్రయోజనమూ వుండదని పసిపిల్లలనంత నిర్లక్ష్యంగా చూసే తల్లులకిది గుణపాఠమవ్వదని సీనియర్ సోషియల్ ఆఫీసరొకాయన అన్నారట— ఆనక! ! తెలిదేముంది!

ఏ రకం రక్తం వుందో" అసహ్యంగా ముఖం పెట్టాడు జోసఫ్ రెడ్డి.

అహల్య యిక మాట్లాడలేక పోయింది. ఆ యింట్లో వాళ్లందరు తనకు ఇష్టమే! మెర్సి పసిపిల్లలా నవ్వుతుంది. మెర్సి తల్లి మేరి. దయగ మాట్లాడుతుంది. చదువు - సంస్కారమేగాక సంపద వుంది. మరింకేం కావాలో! మరి కంటికి కనపడని కులం కావాలంట. ఇంత చదువు చదివి - పైగా మతం పుచ్చుకుని క్రైస్తవుడిగా జీవిస్తూ మధ్యలో కల్పించుకున్న కులం లేదంటూ రేమిటి? మనిషి మనస్సు కుక్కతోక వంటిది. అది మార్చటం ఎవ్వరితరమూ కాదు. అక్కసుగా అనుకొంది అహల్య.

*   *   *

అలాటి ఆదివారాలు గడుస్తూనేవున్నాయి.

జానెట్ బి. ఏ. ముగించింది. మెర్సి మెడిసిన్ చదువుతున్నది.

డేవిడ్ నిర్మల్‌లో పనిచేస్తున్నాడు.

ట్రైనింగ్‌కి వెళ్లినప్పటినుంచి డేవిడ్‌ని చూడనేలేదు జానెట్. బి. ఏ. కొరకు పారుగూరి హాస్టల్లో వుండింది. ఒకరికొకరు తటస్థపడనేలేదు.

ఎంతలోకి పరుగెత్తుతుంది కాలం! ఇంటిముందున్న వేపచెట్టును చూస్తూ అనుకొంది జానెట్.

ఆకులన్నీ పండబారి ఏ క్షణంలో రాలిపోతామోనన్నట్లు వున్నా సూర్యకిరణాలు పడి ఎర్రగ కోటి రూపాయలు విలువచేసే చాండిలియర్‌లా వుంది వేపచెట్టు,

ప్రకృతిని చూస్తూ దేవుని సృష్టిని ఆనందిస్తూ భగవంతుని ధ్యానించ గలిగితే, పొడుగాటి గౌను వేసుకొని ఆవేశంతో బోధించిన మత గురువు యింట్లో సిగరెట్లు తాగుతూ మద్యపానం సేవించటం చూసి మనసు చివుక్కుమంది.

రాజకీయాలు చర్చిలవరకు వచ్చి రెండుగా చీలారు. ప్రొద్దున ఒక పార్టీ చర్చిలో ప్రార్థన జరిపితే, సాయంత్రం మరోపార్టీ.

చర్చి మాది అంటె మాది అని తగవు లాడుకొని కోర్టులకెక్కారు. అందులో నుంచి మరో గ్రూపు బయలుదేరింది. అక్కడక్కడ స్వంత ప్రార్థనా మందిరాలు వెలిశాయి. ఒక్క మతంలోనే ఇన్ని చీలికలా!

రోమన్ కాథలిక్కులు — క్రీస్తునినమ్మిన వారిని చిత్రహింసలకు గురిచేశారు. ఆత్మీయారాధకుల ఎముకలు విరిగేదాకా బాదించి — ఆ ఎముకలు తిరిగి కట్టుకునేదాక చికిత్సచేసి మరలా ఆ ఎముకలను విరగ్గొట్టేవారు.

అప్పుడు దేవుడు ఏమనుకొని వుంటారు. మానవుల మహత్కార్యాలకి నవ్వుకొని వుంటారు.

జానెట్—మానవుల మూర్ఖత్వం గురించి ఆలోచిస్తూ లోనికివచ్చినవారిని చూడనేలేదు.

దగ్గరలో నాన్న గొంతు విని వులిక్కిపడింది.

"మై డాటర్ జానెట్, బి. ఏ" అని ప్రక్కనవున్న అతన్ని పరిచయం చేస్తుంటే

కుక్కతోక

పైట సర్దుకుంటూ లేచి నిలుచుంది.

"ప్రభుదాస్, యం. ఏ. ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్..." అని.

"అమ్మకు చెప్పు. మనింటికి అతిథి వచ్చారని..." జానీతో చెప్పారు.

భోజన సమయానికి స్నానం ముగించి ఎర్రచుక్కల తెల్ల ఫుల్‌వాయిల్ చీర — ఎరుపురంగు బ్లౌజు వేసుకొని ఆరి ఆరని జుట్టుకు రిబ్బన్ కట్టి వచ్చింది. మెరుగు పెట్టిన బంగారంలా వుంది జానెట్.

అతను 'ఆఫీసర్' అనే అహంభావం లేకుండా ఎంతో అణకువతో నెమ్మదిగా మాట్లాడుతూ త్రేనుపు వచ్చినా — తుమ్ము వచ్చినా - నీళ్ళు త్రాగినా — పండుతిన్నా 'ప్రెయిజ్ ద లార్డ్'' అంటున్నాడు.

ఆ చిన్న వయస్సులో అతనికి అబ్బిన దైవభక్తికి పెద్దలందరూ ముచ్చటపడ్డారు.

ముప్పయి సంవత్సరాలు దాటిపోయిన ప్రభుదాస్ బ్రహ్మచారి అని తెలుసుకొంది జానెట్.

'ఇతనికి ఇంకా పెళ్లికాలేదు ఎందుకో' అనుకొంది.

అతి నిశ్శబ్దంగ — మితంగ భోజనం చేసిన జానెట్ మంచిలక్షణాలున్న అమ్మాయిగా కనబడింది ప్రభుదాస్‌కి.

భోజనం ముగించి ప్రార్థన చేసుకొని లేచాడు. జోసఫ్ రెడ్డి యిచ్చిన సిగరెట్

కుక్కగొడుగు కాన్సర్‌కి దివ్యౌషధం !

కాన్సరు రోగం మీద శాస్త్రవేత్తలంతా విరుచుకుపడుతున్నారు. ''కవాకట్ క'' అనే వో రకం కుక్క గొడుగులు యీ వ్యాధికి దివ్యవుషధమని వీరు కనిపెట్టారట. దీనితో చేసిన మందువల్ల కడుపులోని, వూపిరితిత్తులలోని (తత్సంబంధమైన) కాన్సరు నివారణవుతుందట.

భయంకరుడు !

హెర్ట్ ఫోర్ట్ షైర్‌కు చెందిన 17 ఏళ్ల కాలిన్ బేకన్ అనే వో కుర్రాడు వో కారు దొంగతనంచేసి అంతతో ఆగక వో రెండు యిళ్లకు నిప్పెట్టి తగలపెట్టి, అంతతోనూ ఆగక రోడ్డు మీదున్న వో రెండు మోటారుసైకిళ్ళకు కూడా నిప్పంటించి అప్పటికీ కసి తీరని వాడిలా వో చర్చికి కూడా నిప్పంటించాడట. ఇతను మొట్టమొదట తగలబెట్టిన రెండిళ్లు ఆతని స్నేహితులవట. ఈతను మొత్తం 23,000 (పౌనులు) ధన,వస్తు, వాహనాలను నాశనం చేసినట్లు తేలిందట. ఇంతేగాక యీతని మీద యిలాటివి మరో పద్దెనిమిదినేరాలు కూడా వున్నాయట. వీటన్నిటికీ ''వాద్దూ యూ సే'' అని కోర్టు అంటే కాలిన్‌బేకన్ కన్నీరు విడిచాడట. జడ్జిగారు తల పంకించి, యీ కుర్రాడు భయంకరుడని, నగరంలో వుండటం శ్రేయోదాయకం కాదని తీర్పు చెప్పి ఆతన్ని జైలుకు సాగనంపాడట!

ముగ్గుర్ని బాదిన యువకుడు

లండనులో సెప్టెంబరు ఎనిమిదో తేదీ రాత్రి వో సిటీ బస్సులో ప్రయాణం చేస్తున్న జేమ్స్ బెయిలీహాగ్స్ అనే 19 ఏళ్ల యువకునికి, బస్ కండక్టరుకు ఏవో పేచీ వచ్చిందట. దాంతో జేమ్స్ విజృంభించి కండక్టరు మార్టిన్‌బ్రెట్‌ను డ్రయివరు ఫ్రెడ్‌మారిస్‌నూ చితకబాది, అంతతో ఆగక అడ్డొచ్చిన రాబర్ట్‌కాస్లింగ్‌లనే పోలీసు కాన్‌స్టబుల్ని కూడా ముఖం పచ్చడయ్యేలా బాదాడట. ఈ నేరాలకు కోర్టు జేమ్స్‌కు మూడు నెలల కారాగార శిక్ష విధించిందట. శహబాష్. అక్కడా వుందా! న్యాయ్!

రక్తంతో విషం కొని
ఆత్మహత్య చేసుకున్న నిరుద్యోగి

ట్రిచురుకు పదిహేను కిలో మీటర్ల దూరంలో ఉన్న కోడకార గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడొకతను నిరుద్యోగాన్ని భరించలేక, ఉద్యోగం రాక, చివరికి చనిపోదామనుకున్నా గుక్కెడు విషం కొనుక్కోడానికి పైసా కూడా చేతిలో లేక, ఆఖ్కే ఆలోచించి 21వ తేదీన ట్రిచూర్ బ్లడ్ బ్యాంకులో రక్తం అమ్ముకుని ఆ రక్తం అమ్మగా డబ్బుతో విషం కొనుక్కొని తాగి, ఆత్మహత్య చేసుకున్నాడట. ఇతని శవం వో సత్రాల ఆవరణలో దొరికిందట. ఈ విషయమంతా ఆతని జేబులో దొరికిన వో ఉత్తరంలో ఉందట.

కాదుగదా – అహల్య అందించిన వక్కపొడి కూడా వేసుకోలేదు. అతనికి వున్న మంచి లక్షణాలకి నోటిపెద వ్రేలు వుంచుకున్నారు.

ఏపనైనా ప్రార్థనతో మొదలుపెట్టి – ప్రార్థనతో ముగిస్తాడని – అతని మంచితనం ఆ నోట ఆ నోట విన్నారు. పైగ, తను మతస్థుడేగాక కులస్థుడని తెలుసుకొని జోసఫ్ రెడ్డిగారు సంతోషించారు. సంతోషంతోనే సరిపెట్టక బంధుత్వం కలుపుకోవాలనుకున్నారు.

జానెట్ చూపులకు బాగుంది. మంచి అలవాట్లు - భయ భక్తులతో పెంచినట్లు మంచిపిల్ల. ఏ గాలి కబుర్లు కూడ జానెట్ పైన వినపడలేదు. ఇన్ని రోజులు, ఆడవాళ్ల మీద నమ్మకంలేక పెళ్లి చేసుకోలేదు.

''ఇక యింతకంటె మంచి పిల్ల నీకు దొరకదు. ఈ పిల్ల మంచిది. నీవు చేరదీయి అని నీకు గాబ్రియేలు దూత చెప్పదు. ఎందుకంటే నీవు జోసఫ్(మేరీ మాత భర్త) వి కాదు.'' అని ఆత్మీయులు, స్నేహితులు చెప్పారు.

జానెట్ తనకంటూ ఓ అభిప్రాయం – ప్రేమ ఎవరిమీద ఏర్పరచుకోలేదు. 'వివాహ బంధాలు ముందే స్వర్గలోకంలో నిర్ణయింపబడుతాయట' అనుకొని తల్లి – తండ్రి చెప్పినట్లు ప్రభుదాస్‌తో మూడుముళ్ళు వేయించుకొంది.

ధవళ వస్త్ర మేలి ముసుగులో దేవదూతలా వుందని పెళ్లికి వచ్చిన వారు అన్నారు

* * *

'ప్రభు' అని భర్తని నోరారా పిలుస్తుంది జానెట్ మూడు నెలలు మూడు క్షణాల్లా గడవకపోయినా ఆ కాలం ఆనందంగానే గడిపింది

మాటిమాటికి 'ప్రైజ్ ది లార్డ్' అనే ప్రభుదాస్ జడపదార్థమేమో! భక్తే గాని రక్తి తెలియదేమో' మామూలు మనిషి ఆశించే ప్రేమానురాగాలు తాను పొందలేనేమో అని తలచింది. కాని అంత భక్తివున్న మనిషికి అంతటి రసిక హృదయం వుందని వూహించలేదు దేవుడి పటం చూడటానికి బిడియపడే సమయంలో 'ప్రెజ్ ది లార్డ్' అంటుంటె గిలిగింతలు పెట్టినట్లు నవ్వు కలిగేది. నవ్వుకి కారణం చెప్పలేక సతమతమైపోయేది. త్రాగుబోతు భర్తతో వేగటం కష్టం. భక్తిపిచ్చి వున్నవారితో వేగటం మరీ కష్టమైనా కష్టమనిపించదు.

క్రొత్త కాపురం సాగించే ప్రయత్నంలో సంబరంగావుంది జానెట్. ఆరోజు ఆదివారం మల్లెపువ్వులా తయారై భర్త ప్రక్కన నిలిచింది. తనకంటే అతను రెండు అంగుళాలే ఎత్తు

''జానీ మీ ఆయన తల పలుచగా వుంది. కొద్దిరోజుల్లో బట్టతల అవుతుందేమో! జాగ్రత్తపడు.'' అని స్నేహితులు అల్లరిచేశారు

పెళ్లి కాకముందు అతనిలో ఎన్నో వంకలు కనిపించాయి. అతని బహిరంగ ప్రార్థన, కొన్ని చేష్టలు కృత్రిమంగా అనిపించేవి. ఇప్పుడు 'భర్త' అన్న పదం అన్ని తప్పులు కప్పేసింది.

'దురలవాట్లు వుంటే విచారించాల్సింది. కాని భక్తి ఎక్కడ వుంటుందో అక్కడే దేవుడు వుంటాడు. దేవుడే నీకు తోడు'' అని జానెట్ నాన్న చెప్పారు.

కొత్తమనిషితో కాపురం– అతని అలవాట్లతో యిమడలేక యిబ్బందిగావున్నా హిందూ దేశపు స్త్రీ – తనను తాను భర్తకనుగుణంగ మలుచుకుంటానికి ప్రయత్నించింది.

ఏ ఆదివారం నాడైనా ఇంత పెందరాడే లేచిందా !

ప్రార్థనా మందిరంలో భర్త ప్రక్కనే కూర్చుంది జానెట్.

ప్రార్థన ముగిసింది. చివరలో మతగురువు చెప్పారు ''ప్రభు రాత్రి భోజనానికి సిద్ధపడి వచ్చినవారు వుండవచ్చు'' అని ప్రకటనచేశారు.

కొందరు లేచిపోయారు. జానెట్ కూడా నెమ్మదిగ లేచింది. ప్రభుదాస్ కూర్చోమన్నట్లుగా కళ్లతోనే చెప్పాడు. మృదువుగ నవ్వి బయటకు వచ్చి చెట్టు క్రింద నిలుచుంది.

యేసుక్రీస్తు సిలువ వేయబడతారనగా పస్కాపండుగ రాత్రి, క్రీస్తు ఒక రొట్టెను పట్టుకొని ఆశీర్వదించి విరిచి ఆయన శిష్యులకిచ్చి - ఇది నా శరీరమని చెప్పెను తరువాత ద్రాక్షారసపు గిన్నెను పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెప్పి వారికి త్రాగనిచ్చి ''ఇది అనేకుల కొరకు చిందింపబడుచున్న

నా రక్తము" అని తనను జ్ఞాపకము చేసుకోటానికి అది చేయుమని యేసు క్రీస్తు చెప్పెను.

అది ఆచారంగా దేవునిఎదుటగాని - యింటి వద్దగాని — మత గురువు వద్ద గాని తాను చేసిన పాపాలు వప్పుకొని క్షమింపబడినట్లు తన మనస్సు పవిత్రంగ వున్నదన్న నమ్మకం కలిగిన మీదట పాస్టరు ప్రార్థించి యిచ్చిన ద్రాక్ష రసాన్ని మహాప్రసాదంగ సేవిస్తారు.

బయటికి వచ్చిన ప్రభుదాస్ "ప్రభు రాత్రి భోజనం ఎందుకు తీసుకోలేదు" అన్నాడు.

"నే నెప్పుడు తీసుకోలేదు. తీసుకోవాలని పించలేదు. ఎవరి అభిప్రాయాలు వారివి. మనుష్య మాత్రులు బ్రతికినంత కాలం ఏవో తప్పులు చేస్తూనే వుంటారు. ఆయన క్షమిస్తూనే వుండాలి. "నీతిమంతులు ఎవ్వరు లేరు. నీతి గల పురుషుడు 'దేవుడు' ఒక్కరే అని క్రీస్తు చెప్పనే చెప్పారు." అని నవ్వుతూ అంది.

మౌనంగా ఇంటికి వెళ్లారు. వెళ్తూనే చాప పరచి బైబిల్ పట్టుకొని "జానెట్ — నీవు నీ పాపాలు భగవంతుని ఎదుట ఒప్పుకో నీ పాపాలు క్షమింపబడిన తర్వాతనే భోజనం చేద్దాం' అన్నాడు. తల మీద ముసుకు వేసుకొని భర్త ఎదుట కూర్చుంది. ప్రభుదాస్ మోకాళ్లని బిగ్గరగా గొంతు ఎత్తి "ప్రభువా! ప్రభువా! నేను పాపిని. నా పాపాలు క్షమించు అంటూ అతను చేసిన పాపాలు ఆవేదనగా కురిపిస్తూ విలపించాడు.

కుక్కతోక

అతను చేసిన పాపాలు ఒక్కొక్కటి వింటుంటే జానెట్ కన్నులు వాటంతట అవే తెరుచుకున్నాయి.

చిన్నప్పుడు ఇంటా బయటా చేసిన దొంగపనులు — పలికిన చెడ్డమాటలు — వయస్సొచ్చిన తర్వాత పాలు పోయటానికి వచ్చిన అమ్మాయిని నలుగురు స్టూడెంట్సుతో కలిసి ఎలా అనుభవించారో! తాగుడు, జూదం వ్యభిచారం — ఆ పాపాలన్నీ దేవుడా! నారక్షకా నీముందుంచాను క్షమించవయ్యా' అన్నాడు.

పశ్చాత్తాపంతో అతని కళ్లు వర్షించాయి! అతను కళ్ళు విప్పాడు. అతని తప్పులన్నీ క్షమించి దరి చేర్చుకునే ప్రేమస్వరూపిణిలా దయగా చూస్తున్న జానెట్‌ని చూశాడు. కన్నీళ్ళు తుడుచుకొని బైబిల్ చేతికి ఇచ్చి "నీ పాపాలు దేవుని ఎదుట కుమ్మరించు" అన్నాడు మెల్లిగా.

అతనిలా ఏమిచేసిందో జ్ఞాపకం తెచ్చుకోవాలని ప్రయత్నించింది. దొంగతనం ఎప్పుడు చేయలేదు. సరికదా — ఆ తలంపే రాలేదు. అబద్ధపు మాటలలో తల్లి — తండ్రులను మోసం చేయలేదు. ఆ అవసరం ఎప్పుడు రాలేదు. నరహత్య చేయలేదు. అబద్ధ సాక్ష్యం ఏప్పుడు చెప్పలేదు ... మరింక తానేమి చేసింది? అతనిలా పనివాళ్లతో — పాలు— పండ్లు అమ్మేవాళ్లతో వ్యభిచారం అసలే చేయలేదు. అలా చేస్తారనికూడా తెలియదు.

మౌనంగ వున్న జానెట్‌ను గద్దించాడు.

"వూ.. ఒప్పుకో!"

"ఏం చేసినట్లు జ్ఞాపకం లేదు" అంది.

నమ్మలేనట్లు చూస్తూ "ఏ...ఏమీ చేయలేదా"

"ఆ...గుర్తువచ్చింది. చందా వేయమన్న డబ్బులో సగం — చర్చిబయట వుండే బీద వాళ్ళకి వేసి సగం జీడీలు కొనుక్కున్నా...!" ఏదో ఒకటి చెప్తేగాని వదిలేలాలేడు. ఒక వైపు ఆకలి దహిస్తుంది.

"ఏమి చెడ్డపనులు చేయలేదూ!... ఎవర్ని ప్రేమించలేదు" అన్నాడు, జానెట్ ముఖంలోకి గుచ్చి చూస్తూ.

అప్పుడు గుర్తుకు వచ్చింది జానెట్‌కు, డేవిడ్ సంగతి.

"ప్రక్కింటి డేవిడ్‌ని పెళ్లి చేసుకుందామనుకున్నాను"

మిడిగుడ్లువేసి చూస్తున్న ప్రభుదాస్‌ని ఎలా అర్థం చేసుకోవాలో తెలియటం లేదు.

"ఎందుకు అనుకున్నావు?"

"... ... ..."

"ఉత్తరాలు వ్రాశావా"

"లేదు"

"ఏం?"

"అతను వ్రాయలేదు... నేను వ్రాయలేదు. వూరికే అనుకున్నాను".

ఇక ఆరోజు భోజనంలేదు. ప్రార్థన లేకుండానే గడిచిపోయింది.

* * *

పుట్టింటికి తిరిగివచ్చిన జానెట్‌ను అడిగింది అహల్య


"ఏమ్మా! జానీ! వచ్చావు!" అని.


"మొగుడు వదిలేసిన ఆడది మరెక్కడికి పోతుంది?" అని తల్లినే ప్రశ్నించి తనగదిలోకి వెళ్లింది.

ఆరోజు ఆదివారంకాదు. కాని విశ్రాంతిగా పడుకొంది జానెట్. ఇక అన్ని రోజులు ఆదివారాలే!

తనను చూస్తూ తోకాడిస్తూ వచ్చిన 'రఫ్' తోక పట్టుకొని నవ్వుతూ బిగ్గగా అంది. "అమ్మా! కుక్కతోక."

అహల్య, జానీ దేనిగురించి అన్నదో వూహిస్తూ వుండిపోయింది.





THOMAS/DCM/375/Tel

డా. పి.వి.కె. రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్




వైద్యవిద్వాన్ — వైద్యాచార్య

హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.



✻ మాస్టెల్సు బ్రాంచీలు ✻
1 తిరుపతి, 2 అనంతపూర్ 3 నెల్లూరు, 4 విజయవాడ 5 విజయవాడ-2 6 మచిలీపట్నం, 7 గుంటూరు, 8 బెంగుళూరు, 9 మద్రాసు, 10 బెంగుళూరు-4, 11 నెల్లూరు, 12 షిమోగా

మూలశంకకు

త్వరగా

నమ్మకమైన

హెడెన్సా

విరేచనముతో

చికిత్సను పొందండి

— శస్త్రచికిత్స

అవసరములేదు!

వారఫలం

5–12–1975 శుక్రవారం మొదలు 11–12–1975 గురువారం వరకు

మేషం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగు తుంది. స్త్రీలకు — విలాస వస్తువులు కొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి,

వృషభం:— రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారుల వలన జంగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ కంటే పెద్ద వారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

మిధునం:— కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగంలో శ్రమ కలుగు తుంది. ఆందోళనకు గురి కాగలరు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగు తుంది. వినోద కాలాక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలుబాగుంటాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. వారం ఆఖరులో సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. అనవసరమైన వ్యయం చేస్తారు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

సింహం :— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగు తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కన్య :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీవారితో వాదప్రతివాదలు తగవు. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

తుల:— ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ మొండితనమే మీకు ఇబ్బందికి కలిగిస్తుంది స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ముమ్ముందులాభించ గల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు —బంధు మిత్రులను కలుసుకొంటారు. విలాస వస్తువులు కొంటారు.

వృశ్చికం :— అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

ధనుస్సు :— ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. క్రొత్త విషయాలను తెలుసుకొంటారు.

కుంభం :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. వ్యతిరేకమైన వార్తలను వింటారు. మీ విలువైన వస్తువులు పోవచ్చును. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు —కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

మీనం :— సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

— మహేష్

రాలిన ముత్యాలు

……శ్రీ సోమసుందర్……

లోకమందలి వెలుగు మబ్బులా
మింగేటి
జబ్బు పెద్దల సొత్తు! బెబ్బులుల
నైజమది!
దోమనొక కప్పతిను, తినును కప్పను
పాము
గ్రద్దతిను పామునని పలుకుదురు
ధర్మాలు!

(గత సంచిక తరువాయి)

పరిష్కారం

గోగుల రవీంద్రనాథ్

వా:ర్నాడు ఎంత తల బ్రద్దలు కొట్టుకున్నా, నేను చూసిన ఆమె ఎవరో నిర్ణయించుకోలేక పోయాను. ఇక్కడికి వచ్చేముందు వా మిత్రులు చెప్పిన వాక్యాలు స్మృతి పథంలో మెదిలాయ్. వారు చెప్పినట్లు నేను చూసింది దయ్యమా? ఏమో. ఏమైనా అమాయకత ఉట్టిపడే ఆ కళ్ళు, ఆ ముఖం ఒక రక్తం కోరే రాక్షసివిగా ఊహించలేకపోతున్నాను. నేను చూసిన సంగతి ఎవ్వరికీ చెప్పలేదు. ముఖ్యంగా నా మిత్రులతోటి.

నాల్గవ రోజు రాజయ్య వచ్చాడు, నేను కబురంపకుండానే, తనకు తానుగానే వచ్చాడు. రాలేక పోయినందుకు కారణం వివరిస్తూ, క్షమాపణ చెప్పుకుంటూ. దగ్గరగా మాట్లాడుతున్నప్పుడు అతని నోటినుండి ఉండి ఉండి నాటుసారా కంపు కొడుతోంది. నాకు నచ్చనిది ముఖ్యంగా ఈ త్రాగుడు ఒక్కటే – అందులోనూ డ్యూటీలో! ఇంకొకసారి చూసి రాజయ్యకు గట్టిగా వార్నింగివ్వాలని నిర్ణయించుకున్నాను.

అంతా అయ్యాక రాజయ్య కాస్త దగ్గరగా వంగి అడిగాడు. "బాబూ! మీ కెవరైనా అమ్మాయి తారసపడిందా?" అని. నేను కొంచెం ఆలోచించి, "లేదే! ఏమిటి సంగతి?" అన్నాను. "జాగర్త బాబూ! అదిప్పటికి యిద్దర్ని పొట్టన బెట్టుకుంది. పైకి అందంగా కన్పిస్తూ తిరిగే కొరివిదెయ్యం" అన్నాడు.

ఆ రోజు దెయ్యం వస్తుందేమో అని ఎదురు చూశాను. కానీ రాలేదు. ఆ రోజే కాదు రాజయ్య నైట్ డ్యూటీలో ఉన్న నాలుగు రోజులూ ఆ దెయ్యం రానేలేదు. దీనినిబట్టి నే నొకటి నిర్ధారణ చేసుకున్నాను. నేను చూసిన ఆమె నిజంగా దెయ్యం అయిన పక్షంలో రాజయ్య భూతవైద్యుడో, ఏ మంత్రగాడో అయి ఉండాలని.

తర్వాతి వారం నైట్ డ్యూటీ నైదాది. మొదటి రోజు ఆ 'దెయ్యం' కోసం ఎదురు చూశాను. నా అంచనా తప్పలేదు. ఒంటిగంట బండి పోయాక బయట ఎవరో తచ్చాడుతున్న శబ్దం విన్పించింది. ఈసారి ధైర్యం చేసి నేనే బయటకి వెళ్ళాను టార్చిలైటుతో. కాస్త దూరంలో ఉన్న పట్టాలమీద నిలబడి ఉన్నది ఆమె. ఆ రోజు నిండు పున్నమి. వెన్నెల వెలుగులో నేను, ఆమె ఎదురెదురుగా...! నన్ను చూసిన ఆనందంలో ఆమె కళ్ళు మెరవటం నేను గమనించాను. నేను ఆమె వైపు రెండడుగులు వేశాను. ఆమె పట్టాలు దాటి అడవిలోకి దారితీసింది. ముందు ఆమె, ఆమె ననుసరించి కొద్ది దూరంలో నేను! అలా ఎంత దూరం వెళ్ళామో తెలీదు... ఆమె బాగా అలవాటున్నదానిలా వడివడిగా అడుగులు వేస్తోంది. ఆమెను నా కను చూపు పరిధి దాటిపోనీయకుండా వెన్నాడాను. ఇంతలో నా కాలిలో ముల్లు దిగింది. ముల్లును చిన్నగా తప్పించి చూసేసరికి ఆమె మాయమయింది.

ఇకపైన ఎటుసాగాలో అంతుబట్టలేదు. నిరాశతో వెనుదిరిగిన నా ముఖానికి చల్లగా, మెత్తగా ఏదో తగిలింది. నా గుండె గొంతుకలోకి వచ్చింది. నేనున్నది సరిగ్గా ఒక పెద్ద మర్రిచెట్టు క్రింద. టార్చిని పైకి ఫోకస్ చేశాను. ఆశ్చర్యం!!! నేనింత సేపూ ఎవరెనైతే వెంటాడానో ఆమె! ఆమె ముఖంలో దైన్యం తాండవిస్తోంది. ఆమె పయ్యెద కుచ స్థానాన్ని వీడి క్రిందకు వ్రేలాడుతోంది. సరిగ్గా నా ముఖానికి తగిలింది అదే. పచ్చని పసిమిమ్మపండు ఛాయ! బిగువైన శరీర వొంపులు కలిగి ఉన్న అందాలరాశి ఆమె. ఆరిపోతున్న ఆశను మానె పోసి వెలిగించినట్లయింది.

"ఏయ్! అమ్మాయ్! క్రిందకు దిగిరా!" అన్నాను.

ఆమె బెదురు చూపులు చూస్తోంది. 'రాన'న్నట్లుగా తల అడ్డంగా ఊపింది.

నేను గాలిలో వ్రేలాడుతున్న పైటను దొరకపుచ్చుకున్నాను.

"రాకపోతే చూడేం చేస్తానో!" అని ఒక్కసారిగా క్రిందకు లాగాను. కొమ్మ పైనుంచి దబ్బున క్రింద పడింది. ముందే ఊహించిన నేను ఆమెను పట్టుకున్నాను దెబ్బ తగలకుండా.

నా చేతుల్లో ఓ స్త్రీ శరీరం – మెత్తగా, వెచ్చగా. అంతవరకూ స్త్రీ స్పర్శ ఎరుగని నాకు నరాలు పొంగాయి. ఉద్వేగంతో ఆమెని చుంబించాను. ఒక నిమిషం. ఆమె ముఖాన అయిష్టత, అసహ్యం కొట్టొచ్చినట్లు కనబడ్డాయి వెన్నెల వెలుగులో. నన్ను విసురుగా విదిలించి దూరంగా వెళ్లి నిలబడింది ఇటు తిరిగి.

"ఏమిటేది?" అన్నది. ఆమె కోపాన్ని దిగమింగుతున్నట్టు పసిగట్టాను. నిజానికి ఆవేశంతో అలా ప్రవర్తించానేగానీ నేను చేసిన పని ఎంత తప్పో తెలిసివచ్చింది. దగ్గరగా వెళ్లి.

"నీ పేరు..." అన్నాను. బదులు పలుకలేదు.

"పేరు చెప్పడమే పెద్ద తప్పుగా కన్పించే నీకు... నేను చేసిన పని ఎంతో పెద్ద తప్పుగా అన్పించడంలో ఆశ్చర్యం లేదు. కోపం మాని, నీ పేరేమిటో చెప్పమ్మాయ్!" అన్నాను.

"మాయ" అంది వీణ మీటినట్లుగా..

"మాయా! ఆవేశం నన్ను వివేకహీనుడ్ని చేసింది. నన్ను క్షమించు..."

"క్షమించగల్గే అర్హత నాకు లేదు."

"చిత్రంగా మాట్లాడుతున్నావే..."

"నిజం మాట్లాడుతున్నాను. స్త్రీకి మానం ప్రాణంతో సమానం. అది పోగొట్టుకున్న నేను జీవచ్ఛవాన్ని. నా చరిత్ర వింటే మీరే నన్ను అసహ్యించుకుంటారు."

"నిజాన్ని నిర్భయంగా చెప్పగల్గుతున్న నిన్ను చూస్తే అసహ్యం స్థానే ప్రేమ జనిస్తోంది."


"వద్దు... ప్రేమ సంగతి మరి ఎత్తద్దు... ఒకసారి మోసపోయాను."

"కానీ నేను మోసగాడ్ని కాదు మాయా!"

"మీరు కాకపోవచ్చు. కానీ మగవాడ్ని నేను నమ్మి జీవించలేను."

"మరి నా కోసం ఎందుకు వచ్చావ్?"

"మీ కోసమా? నేనా..." అని నవ్వింది.



"మరి... నువ్వో దయ్యమని..." అన్నాను ఆర్థోక్తిగా.

"అని రాజయ్య చెప్పాడా..."

"రాజయ్య చెప్తే నేను నమ్మలేదనుకో... కానీ నీ ప్రవర్తన అలాగే ఉంది మరి. ఈ అర్ధరాత్రి షికార్లు..."

"ఆపండి... చూడండీ..."

"నా పేరు రాజా"

"రాజాగారూ... నేను మీ కోసం రాలేదు. దయ్యంలా నటించి మిమ్మల్ని భయపెట్టాలనీ కాదు. రేయనకా పగలనకా ఎదురు చూస్తున్న అర్థం లేని, వ్యర్థమైన నిరీక్షణ..."

"నిరీక్షణా? ఎవరికోసం...?"

"వారికోసం..." అంది.

మాయ తన కథనంతా పూస గ్రుచ్చినట్టు చెప్పింది. మాయ రాజయ్య కూతురు. మాయను అల్లారుముద్దుగా పెంచాడు రాజయ్య. అంతకు ముందు క్రొత్తగా వచ్చిన ఎ. ఎస్. ఎమ్‌కు మాయను ఎఱగా చూపించి వల్లో వేసుకోవాలనుకున్నాడు రాజయ్య. రాజయ్య ప్రోద్బలంతో ఆ మాస్టరును పిచ్చిగా నమ్మి అతనికి తన సర్వస్వం ధారపోసింది. కానీ ఆ వెళ్లినవాడు ఘటికుడు. మాయను పెళ్లి పేరుతో వాడుకుని పరారయాడు. అదీగాక అతనప్పటికే పెళ్లయినవాడు. అప్పటినుంచీ అతను తనకోసం వస్తాడనే వెఱ్ఱి భ్రమతో ఎదురు చూస్తూంది మాయ.

అంతా చెప్పిన తర్వాత మాయ తన రెండు చేతులతో ముఖాన్ని కప్పుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

రెండు చేతులూ విడదీసి మాయను అక్కున చేర్చుకుని ఓదార్చాను. ఏడుస్తూన్న మాయను చూస్తూంటే ఆమె మీద జాలి, దయ కలుగుతున్నాయి. మాయ చెప్పినట్లు ఆమె మీద అసహ్యం కలగడం మాని ప్రేమ పుట్టిందంటే ఏమనుకోవాలి? మాయ కోసం ఏదో చేయాలి. మాయ జీవితంలో వచ్చిన మచ్చను తొలగించాలి... అవును తొలగించాలి. అది తన కొక్కడికే చేతనవును. ఎంతో ఆలోచించిన మీదట ఓ నిర్ణయానికి వచ్చాను.

"మాయా! నేను నిన్ను ఆదరిస్తాను. నీ కిష్టమైతే పెళ్లి చేసుకుంటాను." మాయ తల పైకెత్తి నన్ను చూసి పిచ్చిగా నవ్వింది.

"వెఱ్ఱి కుదిరింది, రోకలి తలకు చుట్టమన్నాడట మీలాటివాడెవరో.నాకథసాంతంవినికూడా" అంది.

"నీ కథ విన్నది రెండు ఓదార్పు మాటలు చెప్పి పంపడానికి కాదు మాయా. నేను చెప్పేది నిజం — నన్ను నమ్ము."

"ఆ అదృష్టం మీరు ప్రసాదిస్తానన్నా అందుకునే అర్హత నాకు లేదు. నేను చరిత్రహీనను."


"శీలం మగవాడికి, స్త్రీకి ఒకటే. నేనేమీ నీవనుకుంటున్నట్లు "సతీవ్రత"ను కానులే" అన్నాను. ఈ విషయంలో అబద్ధం ఆడాల్సివచ్చింది. కాని తప్పదు లేకపోతే మాయ నాకు దక్కదు.

ఈ మాట విన్న మాయ కళ్ళు మిలమిల మెరిశాయి. నమ్మలేనట్లు ఏదో క్రొత్త నిజం తెలుసుకున్నట్లు ఉన్నాయి ఆమె చూపులు.

మాయ చేతిని నా చేతిలోకి తీసుకున్నాను.

యువతరం

ఎస్ ఈశ్వర్‌కి 1975 మేలో జరిగిన ఇంటర్ మీడియెట్ పరీక్షలలో విజయవాడ మొత్తంమీద ఫస్టు మార్కు వచ్చింది. 750 మార్కులకి 591 మార్కులుతెచ్చుకున్నాడు. ఇప్పుడు వరంగల్‌లో బి. టెక్ కోర్సు చదువుకుంటున్నాడు. నవలలు చదవటం హాబీ. కష్టపడి చదివి గొప్ప ఇంజనీరై తన తండ్రిగారి మనోవాంఛ నెరవేర్చాలన్నదే అతని ఉద్దేశం. సంజీవ కుమార్ అంటే ఇష్టం. ముకేష్ పాటలంటే చెవి కోసుకుంటాడు — బెంగళూరులోను, మద్రాసులోను వున్నాడు చాలా కాలం, కాని విజయవాడంత మరే వూరు తనకి నచ్చలేదన్నాడు. బుద్ధిమంతుడు. చదువుకన్నా ముఖ్యం మరొకటి లేదనుకునే యీ విద్యార్థికి మంచి భవిష్యత్ వుంటుంది.



[వీరాజీ]

మాయ చేతిలోని వణుకు స్పష్టంగా నాకు తెలుస్తోంది.

"మాయా! గత చరిత్ర మన ప్రేమకు ప్రతిబంధకా లనుకుంటే దాన్ని కలలో కూడా తలవకు. భగవంతుని సాక్షిగా ఈ రోజు నుండీ మనమిద్దరం ఒక్కటి..."

నేనన్న మాటలు ఏదో శక్తి నా నోటినుండి పలికించింది.

మొదటి రోజు పరిచయం అలా మొదలయింది.

రాజయ్య డ్యూటీలో ఉన్న రోజు మాకు అమావాస్య.

మూడు అమావాస్యలు గిఱ్ఱున తిరిగిపోయాయి.

ఈ మూడు నెలల కాలంలో కొండాపురం రోడ్ చుట్టుప్రక్కల మేము విహరించని ప్రదేశం లేదు. కొండ నానుకుని పారే సెలయేటి గలగలలలో మా ప్రేమ సంగీతం వినబడుతుంది. అడవిలో నివసించే ప్రతి కోయిలా మా ప్రేమనే పాటలుగా పాడుతుంది. ఏ చెట్టునడిగినా ఏ పుట్టనడిగినా మా ప్రేమ కలాపాలే వర్ణిస్తాయి. ఏ రోజు కూడా మాయ తనను వివాహం చేసుకొమ్మని నన్నడగలేదు. ఒక రోజు మాయ ముభావంగా అగుపించింది. మా విహారంలో విచారం ఎన్నడూ తొంగిచూడలేదు. 'కారణమేమిట'ని అడిగాను. విరక్తిగా నవ్వింది మాయ.

"మన ఎడబాటు దగ్గర పడిందనుకుంటాను."

"పిచ్చిగా మాట్లాడకు మాయా! నీకు మొదటిలోనే చెప్పాను. మనల్ని ఆ దేవుడు కూడా వేరు చేయలేడని."

"అప్పుడు మీరూ — నేనూ. ఇప్పుడు మన మధ్యకు మూడో ప్రాణి రాబోతోంది."

"అంటే..."

"పుట్టే బిడ్డను మీరు మీ బిడ్డగా అంగీకరిస్తారో లేదోగానీ నేను మాత్రం తల్లిని కాబోతున్నాను..."

పరిష్కారం

ఇంత మంచి వార్తనందించిన మాయ నెలా అభినందించాలో తెలియలేదు. దగ్గరగా తీసికొని ముద్దులతో ముఖమంతా తడిపేశాను.

"నా మాయా! ఈ మాత్రానికా యింత భయపడుతున్నావ్?" అన్నాను.

"ఒకసారి భంగపడ్డదానికి భయం వెన్నులో కాపుర ముంటుంది" అంది. ఒక నిమిషమాగి క్రిందకు జారిపోయి నా కాళ్ళను గట్టిగా వాటేసుకుని భోరుమని ఏడ్చేసింది "నన్ను అన్యాయం చేయకండి" అంటూ.

ఏం చెప్పాలో నాకు తోచలేదు. నిజానికి అంత వరకూ మాయను మోసం చేయాలనే ఆలోచనే నాకు కలుగలేదు. లాలనగా పైకి లేవనెత్తాను.

"మాయా! ఎలా చెబితే నీకు నమ్మకం కల్గుతుందో నాకు అర్థం కావటం లేదు. చట్టప్రకారం వివాహం జరుగకున్నా మనం భార్యాభర్తలం. నీకింకా అనుమానంగా ఉంటే నేను మా పెద్దల నొప్పించి నిన్ను నాదానిగా చేసుకుంటాను. ఒప్పుకోకపోతే నొప్పించైనా సరే పెళ్లి చేసుకుంటాను. అధైర్యపడకు."

మర్నాడు రాజయ్య వచ్చాడు. బాగా త్రాగి ఉన్నాడు. కళ్ళు చింతనిప్పుల్లా ఎఱ్ఱగా ఉన్నాయ్. మాసిన గడ్డంతో భయంకరంగా ఉన్నాడు.

"మాయ సంగతి..." అన్నాడు నసుగుతూ.

"ఏ మాయ...?" అన్నాను తెలీనట్లే.

గతుక్కుమన్నా డొక్కసారి. తర్వాత ఎక్కడలేని ఆవేశంతో చిందులు వేయసాగాడు.

"పిచ్చిగా అరవకు రాజయ్యా! నీమీద ఏక్షన్ తీసుకోవాల్సి వస్తుంది" అన్నాను నవ్వాపుకుంటూ.

రాజయ్య కాళ్ళ బేరానికి వచ్చాడు. అంతకు ముందు మాయ చెప్పిన కథే చెప్పి భోరుమని నా చేతులు పట్టుకున్నాడు.

"మరి ఆ అమ్మాయి కొరివి దెయ్యమని చెప్పావు...?"

"ఏం జెయ్యనుబాబూ! ఒకసారి నా అతితెలివి నా కూతురి భవిష్యత్తునే కాల్చి బూడిద జేసింది. రెండోసారికూడా మోసపోడం యిష్టంలేక..."

"తండ్రిగా నువ్వు నిర్వర్తించిన బాధ్యత, నీ కూతురి కోసం నువ్వాడిన నాటకం పెద్ద తప్పులు క్రింద రావులే రాజయ్యా! మాయను తప్పకుండా పెళ్లి చేసుకుంటాను. నువ్వు నిశ్చింతగా ఉండు..."

నేను శెలవు పెట్టి ఆ రాత్రే ఇంటికి ప్రయాణమయ్యాను. అదే మా ఆఖరి కలయిక. బేలగా వాడిపోయిన ముఖంతో, విరక్తి నిండిన చూపులు చూస్తున్న మాయ ముఖం నా కిప్పటికీ గుర్తే.

"వెళ్తున్నాను మాయా! మనకోసం వెళ్తున్నాను" అన్నాను.

"మీరు మళ్లీ వస్తారో రారోగాని ఆశలారిపోయిన ఈ కళ్ళు మాత్రం మీ ఆకారం కోసం ఎదురు చూస్తుంటాయని మరచిపోకండి" శెలవు తీసికొని వెనుతిరిగిన నన్ను మాయ కేకేసింది.

"ఏమండీ! నన్ను వివాహం చేసుకొమ్మని నేనేనాడూ మిమ్మల్ని ప్రాధేయ పడలేదు. మీరు ఈ వివాహాన్ని తప్పించుకునే ప్రయత్నంలో నాకు దూరం కాకండి." అంతవరకూ ఆపుకున్న దుఃఖం కట్టలు

తెంచుకుని ప్రవహించింది. ఓదార్చడానికి దగ్గర తీసుకున్న నా హృదయంలో గువ్వపెట్టలా ఒరిగిపోయింది.

మాయ నన్నెందుకు నమ్మలేకపోయిందో నా కర్థం కాదిప్పటికీ.

* * *

ఇంట్లో అడుగుపెట్టిన నాకు తల తిరిగిపోయింది. చెల్లెలు తక్కువకులంవాడిని ప్రేమించి పెళ్లిచేసుకుని వెళ్లిపోయింది. అది తెలిసిన అమ్మ నూతిలో దూకింది. భార్యావియోగం భరించలేని నాన్నగారు పక్షవాతం వచ్చి మంచంలో పడ్డారు. పార్వతీపరమేశ్వరుల వంటి తల్లిదండ్రులతో కళకళలాడుతున్న ఇల్లు చిన్నబోయింది.

చిన్నగీత ప్రక్కన పెద్దగీత. నాకు సంభవించిన కష్టాలముందు మాయకు ఏర్పడబోయే కష్టాలను గురించి ఆలోచించే అవకాశమే రాలేదు నాకు. ఇంట్లో ఏర్పడ్డ కష్టాన్ని ప్రక్కకునెట్టి నా సుఖాన్ని గురించి మాటల్లోకూడా వెలిబుచ్చలేకపోయాను. కానీ నాకు తెలుసు. మాయ నాకోసం ఎదురుచూస్తూంటుందని. మూడు నెలల లాంగ్ లీవు తర్వాత నంద్యాల బయల్దేరాను. "కొండాపురం రోడ్" నా ప్లేస్‌లో వేరేవారి నేశారని తెల్సింది. వీలుచూసుకుని ఒకరోజు "కొండాపురం రోడ్" బయల్దేరాను, మాయను కలుసుకోవాలనే కొండంత ఆశతో. మాయ ఒళ్ళో తలదూర్చుకుని నా కష్టాలు కన్నీళ్లరూపంలో దించుకోవాలనే ఉత్సాహంతో. ఆకులు రాలిపోయిన చెట్లు, ఎండ వేడిమికి మాడిపోయిన పంటపొలాలు, సెగలుగ్రక్కే పర్వతాలు నాకో అనుమానాన్ని కలుగజేశాయి. అలా జరక్కూడదనుకుంటూనే వెళ్ళాను. చివరికి నా అనుమానమే నిజమయింది. రాజయ్యను వాల్తేరు ప్రక్క స్టేషనుకు ట్రాన్సఫర్ చేశారని తెలిసింది. దువ్వాడ ప్రయాణమయేంతలో నాన్నగారు పోయారని టెలిగ్రాం!

ప్రపంచంలో నా అంత దురదృష్టవంతుడు ఉండడనుకున్నాను. కష్టసుఖాలు వెలుగునీడలంటారు. కానీ ఇది జరిగిన తర్వాత నా విషయంలో వెలుగు చొరడానికి వీలులేకుండా చేసింది విధి. విధితో పోరాడి గెలువలేకపోయాను. ఇందులో నా అశక్తతేగానీ మాయను మోసంచేయాలనే ఆలోచనే లేదు. అమ్మా నాన్నల వియోగం ఒక ప్రక్క, మాయను మోసంచేశాననే బాధ ఒక ప్రక్క! సంవత్సరంపాటు నాలో నేను పడ్డ మనోవేదన ఆ భగవంతుడికే తెలియాలి.

ఇది జరిగిన సంవత్సరానికి మామయ్య కూతురు లలితతో వివాహం జరిగింది. అమ్మా నాన్న పోయాక మామయ్య నాకు చేసిన ఉపకారానికి నేను చేయగల్గిన సహాయం అదొక్కటే. తర్వాత డిపార్టుమెంటల్ ఎక్సామ్స్ వ్రాసి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్నయాను. నంద్యాల నుండి విజయవాడ, విజయవాడ నుండి వరంగల్, వరంగల్ నుండి నెల్లూరు. క్రమంగా నాకు యిద్దరు పిల్లలు కలిగారు. పూర్తిగా కాకున్నా మాయను కొంతవరకు మర్చిపోగల్గాను. అంతే! అప్పటినుండి యిప్పటివరకూ రాజయ్యగానీ, రాజయ్య ఆచూకీగానీ నాకు తెలియలేదు. తెలుసుకోడానికి ప్రయత్నించలేదుకూడా. ఇందులో కొంత నా స్వార్థం ఉందన్నా ఆశ్చర్యంలేదు.

పాప, బాబు దెబ్బలాడుకుంటుంటే ఇహలోకంలోకి వచ్చిపడ్డాను. వాళ్లను సముదాయించి పంపేశాను. రేపు నేను రాజయ్యకు ఏం జవాబు చెప్పాలి? రాజయ్య ఈ వూళ్ళో వున్నాడు. మాయకూడా అతనితో వుండేవుంటుంది. మాయ ... ఏమైనా యింక మాయను మోసంచేయడం నావల్లకాదు. ఎంతో ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాను. నా నిర్ణయం సముచితమేనన్పించింది. కానీ దాని మూలంగా నిశ్చలంగా వున్న యింటిలో తుఫాను రేగవచ్చు.

మర్నాడు ఛార్జి తీసుకున్నాను. అరగంట తర్వాత క్లార్క్ జాకబ్‌చేత రాజయ్యను పిలిపించాను. నా గుండెల్లో దడ మాత్రం యింకా అలాగే వుంది.

చేతులు కట్టుకుని ఎదురుగా నిలబడ్డాడు రాజయ్య. ఎలా ప్రారంభించాలో తెలీలేదు.

"నేనెవరో గుర్తున్నానా రాజయ్యా?"

గుర్తున్నట్లుగా తల వూపాడు.

"మాయ ఎలావుంది రాజయ్యా?" అన్నాను స్వరం తగ్గించి.

"మీకింకా మాయ గుర్తుందా బాబుగారూ?" అన్నాడు రాజయ్య.

వీపున కొరడాతో చరిచినట్టయింది. అంటే మాయను నేను కావాలని మోసంచేసినట్లు మాట్లాడుతున్నాడు. కన్నకూతురికి జరిగిన అన్యాయం ఆ తండ్రిచేత అలా అన్పించడంలో ఆశ్చర్యంలేదు.

బాతాఖానితో పక్కవారిపని పాడు చేయకండి! అదే క్రమశిక్షణ

"రాజయ్యా! నువ్వెలా అనుకున్నా మాయ నా ప్రాణం!" అన్నాను.

"ఈ కల్లబొల్లి కబుర్లకేంలే" అన్నట్లు నవ్వాడు విరక్తిగా.

"నిజంగా మాయ మీకు గుర్తుంటే మా యింటికోసారి దయచేయండి."

"తప్పకుండా! ఇక మాయను విడిచి నేను బ్రతకలేను రాజయ్యా! రేపే వస్తాను" అన్నాను.

కన్నీరింకిపోయిన రాజయ్య కళ్ళల్లో ఆనందం చిప్పిల్లింది. "రేపు నేనే వచ్చి తీసుకెళ్తాను బాబూ!" అన్నాడు.

ఆ రాత్రి నాకు నిద్రలేదు. ఏమిటి పరిష్కారం? ఈసారి మాత్రం మాయను అన్యాయం చేయదల్చుకోలేదు. అలాగని మాయను యింటికి తీసుకువస్తే ... మరి లలిత? లలిత వూరుకుంటుందా? లలిత నా భార్య. నాభార్య నామాట వింటుంది. కానీ లలిత తన భర్తను యింకొకరికి భాగం పంచగలదా? ఏమైనా లలిత ఆడది. అసూయ ముందు, ఆడది తర్వాత పుట్టిందంటారు. తన భర్త పరాయి స్త్రీ వంక కన్నెత్తి చూస్తేనే సహించలేని ఆడది తన భర్త వేరే స్త్రీని సవతిగా తీసుకువస్తానంటే ఊరుకుంటుందా? లలిత సంగతలా ఉంచితే మరి లోకం...?

* * *

మర్నాడు రాజయ్య, నేను కలిసి బయల్దేరాం. దారిలో మేమిద్దరమూ మాట్లాడుకోలేదు. రైల్వే క్వార్టర్సులోని చివరి యిల్లు రాజయ్యది. నన్ను బయట నిలబెట్టి "మాయా!" అని కేకేశాడు.

నేను ఊపిరి బిగబట్టాను. పదేళ్ల తర్వాత చూడబోతున్నాను మాయను. దూషణ తిరస్కారాల వంటివి ఎదురౌతాయేమోనని చూస్తున్నాను.

ఇంతలో పదేళ్ళమ్మాయి చెంగున వచ్చింది ఇంట్లోంచి. బహుశా వంటచేస్తూ వుండివుండాలి. వంటినిండా మసి పూసుకుని వుంది. వస్తూనే రాజయ్య చేతుల్లో వాలిపోయింది. "మాయా! ఎవరొచ్చారో చూడు" అన్నాడు రాజయ్య.

ఆశ్చర్యం! ఆ పిల్ల కళ్ళు, ముక్కు అంతా మాయే. మాయ నోట్లోంచి ఊడిపడ్డట్టుంది. పైగా పేరుగూడా! "రాజయ్యా! యీ అమ్మాయి.."

"పాపా! అమ్మను చూపించమ్మా!" అన్నాడు రాజయ్య.

ఆ పిల్ల నాచేయి అందుకుని మౌనంగా లోపలికి దారితీసింది. లోపలికి వెళ్ళిన నేను దిగ్భ్రాంతుణ్నయ్యాను. మెడనిండా పూలదండతో మోమున చిందే చిరునవ్వుతో ఎదురుగోడకు వ్రేలాడుతున్న ఫొటోలో మాయ!

"నో..నో...ఇట్సింపాసిబుల్" గట్టిగాఅరిచాను.

నా ఎదురుగా గుడ్డ నోట్లో కుక్కుకుంటూ రాజయ్య. నవ్వులు నోటితో చిందిస్తూ మాయ. ఆ తండ్రీ కూతుళ్ళకు నేను చేసిన అన్యాయంతీరనిది.

"ఎలా జరిగింది రాజయ్యా?"

"నెలలు నిండాక విశాఖపట్నం ఆసుపత్రిలో చేర్చాను. కాన్పు కష్టమయి..." యిక వినలేకపోయాను.

నా సుఖంకోసం ఈ లోకంలో కళ్ళుతెరిచిన మాయ నా పాపపుమూట నా కందించడంకోసం కళ్ళుమూసింది. నా సమస్యకు పరిష్కారం దొరకక బుర్ర బద్దలుకొట్టుకున్నాను. "కానీ మాయా! నేను కోరుకున్న పరిష్కారం నీ అంతంకాదు మాయా!" నాలో నేను కుమిలి కుమిలి ఏడ్చాను.

చనిపోయిన మాయ నా మొదటి భార్య. ఎదురుగా వున్న మాయ నా మొదటి సంతానం. రెండు చేతులూ చాపి ఆ పిల్లను దగ్గరికి పిలిచాను. భయపడుతూ మూలకు ఒదిగి నిల్చుంది మాయ. అవే కళ్ళు! అవే బెదురుచూపులు! భగవాన్! తప్పుచేసిన వాళ్ళకు శిక్ష వేరే లోకంలో విధిస్తారంటారు. నాకి జన్మలోనే విధించావా!

"మాయా! దగ్గరికి రామ్మా నేను మీ నాన్నను..." అన్నాను.

ఎంత పిల్చినా మాయ రాలేదు.

"రాజయ్యా! మాయ నా కూతురు. నా అంతస్తుకు తగ్గట్టే పెరగాలి. చదివించు. ఎంత ఖర్చయినాసరే నేను భరిస్తాను. ఈ సహాయం ఊరికే చేస్తున్నాననుకోకు. అది నా ధర్మం. మాయ నాపై అజ్ఞాతంగా పెట్టిన బాధ్యత" అని బయటికి నడిచాను.

బ్రతికివుండగా మాయకు ఏ సహాయమూ చేయలేకపోయాను. చనిపోయిన మాయ ఆత్మ శాంతికి నేను చేయగల్గిన సహాయం యిదొక్కటేననిపించింది. నా నిర్ణయం సముచితమేనా? ఏమో! మీరే చెప్పాలి. (అయిపోయింది)

సీరియల్

శ్రావణ సంధ్య

తాళ్ళూరు నాగేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

"సిటీమీద లక్ష రూపాయల అప్పులున్నాయి. వాటిని వసూలు చేసుకోవడానికి బోలెడంత డబ్బు ఖర్చూ, టైం వేస్టూ అవుతున్నాయి." అన్నాడు సన్నపాటి వ్యక్తి.

గడియ ఓ గండంగా రాంమ్మోహన్ గుండె కొట్టుకుంటోంది

వాళ్ల సంభాషణను వంట గదిలో వుండే వింటోంది శాంతి స్పష్టంగా.

"మోహన్‌బాబూ! మీ భరోసామీద వెంకటరత్నానికి అప్పు యిచ్చాం. రెండేళ్లు అయింది. పైసా వసూలుకాలేదు. మీరు గ్యారంటీగా ఉన్నారు. ఇస్తామని మీరు ఒప్పదల అయ్యారు. ఇంతవరకూ పైసా జమపడలేదు." అన్నాడు లావుపాటి వ్యక్తి.

నిలువుకళ్లతో వాళ్లకేసి చూడడం మినహా రాంమ్మోహన్‌కు నోట మాట రావడంలేదు. వాళ్లు చెప్పేదంతా నిజమే. తాను వెంకటరత్నానికి పదిహేనువందల రూపాయల వస్తువులకు అడ్డం వున్నాడు. ఆ బాకీని ఎగవేసి వాడు ట్రాన్సఫరై ఎక్కడికో వెళ్లిపోయాడు. వెళ్లింతర్వాత ఒకటి రెండు ఉత్తరాలు వ్రాశాడు — డబ్బు పంపిస్తానని. కాని పంపించలేదు. సంవత్సరంగా వాడిదగ్గర నుంచి ఉత్తరాలుగానీ, పత్రాలుగానీ లేవు. ఇప్పుడీ బెడదొచ్చి పడింది. తప్పు చేసినవాడు తప్పించుకు పోగా, తొంగిచూసినవాడు పట్టుబడ్డట్టు - అప్పు చేసినవాడు అదృశ్యం కాగా, అందుకు అడ్డంవున్న తన తలకు చుట్టుకుంది. ఇంత డబ్బుకు తాను అడ్డంగా వున్న విషయం శాంతికి తెలీదు. తాను ఎప్పుడూ చెప్పలేదు. ఏమనుకొంటుందో, ఏమిటో! అసలు ఆ మొత్తాన్ని ఈ పరిస్థితుల్లో తాను యివ్వుకోగలడా ?

"ఆ వెంకటరత్నం సంగతి మాకు బొత్తిగా తెలీదు. మీ గ్యారంటీమీదే వస్తువులిచ్చాం. 'అతను యివ్వకపోతే నేనిస్తాను' అని మీరు ఒప్పదలయ్యారు. మా డబ్బు ఇచ్చేయండి ఇంక మేము మొహాలు చూసీ, మాటలు విని ఆగేదిలేదు" అన్నాడు సన్నపాటి వ్యక్తి.

శాంతికి కథంతా అర్థమైంది. అసలే ఆర్థిక సంక్షోభంతో సతమవుతూవుంటే — పుండుకు పుల్ల గుచ్చుకున్నట్టు ఈ ఉపద్రవం ఒకటి. నొసటి వ్రాతవల్ల కొన్ని, నోటి తొందరవల్ల మరికొన్ని. అడ్డమైనవాళ్లకు అడ్డాలు వుండడం దేనికి ? మెడకు చుట్టుకున్నదని అఘోరించడం దేనికి ?

"ఏమంటారు ?" లావుపాటి వ్యక్తి రెట్టించాడు.

"పెద్దమనుషులనీ, పరువుప్రతిష్ఠల్ని బజారుపాలు చేయడం ఎందుకనీ ఇప్పటిదాకా వూరుకున్నాం. ఉపేక్ష చేశాం. ఇకముందు క్షణం వూరుకొనేది లేదు." అన్నాడు సన్నపాటి వ్యక్తి.

"నా పరిస్థితి చూశారుగా! ఆ యాక్సిడెంట్‌తో నా బ్రతుకంతా తల్లకిందులైంది. ఉద్యోగం పోయింది. ఇల్లు గడవటమే భారంగా వుంది. ఈ పరిస్థితుల్లో నేను జవాబు ఏం చెప్పేది ?" అన్నాడు రాంమ్మోహన్ జీరబోయిన గొంతుతో.

"బాకీ వున్న ప్రతివాడూ బీద అరుపులు అరుస్తూనే వుంటాడు. వాటిని విని విని మా చెవులు చిల్లులు పడిపోయినాయి; గుండెలు బండబారిపోయినాయ్. కచ్చితంగా చెప్పండి ఎప్పుడిస్తారో!" అన్నాడు లావుపాటి వ్యక్తి.

రాంమ్మోహన్ పిచ్చి చూపులు చూడటం మినహా నోరు విప్పలేకపోయాడు. తన కర్మ ఫలాలు ఇంత కఠినంగా వుంటాయని వూహించలేకపోతున్నాడు.

"మోహన్‌బాబూ! మేం కసాయివాళ్లమని మీరు అనుకున్నా ఇబ్బందేమీ లేదు. బాకీలను వసూలు చేసుకోవడానికి మేం అనేక మార్గాలు తొక్కుతాం. అనేక సాధనాల్ని ఉపయోగిస్తాం. ముందు మర్యాదగా చెబుతాం. ఆ మర్యాదను బాకీదార్లు నిల్పుకోలేకపోతే అసలు రంగంలోకి దిగుతాం. కోర్టుల కెక్కుతాం. డిక్రీలు పొందుతాం. డిక్రీలను నిర్దయగా అమలు జరుపుతాం. ఇంట్లోని వస్తువుల్ని జప్తు చేస్తాం. బాకీకి సరిపడిన సొమ్ము సమకూడకపోతే మనుషుల్ని కూడా అరెస్టు చేయించి, జైల్లో పెట్టిస్తాం" అన్నాడు సన్నపాటి వ్యక్తి.

జరిగిన కథ 7 : ప్రేమించి పెళ్లి చేసుకున్న శాంతి, రాంమ్మోహన్‌ల అనురాగ ఫలం నీలిమ. వారు ఎంతో వైభవంగా తమ ఏడవ వెడ్డింగ్ యానివర్సరీ జరుపుకుంటారు. శాంతి బావ రాజారావ్ వచ్చి వెళుతుంటాడు. స్కూటర్ ప్రమాదంలో కాలు, చేయి పోగొట్టుకుంటాడు రాంమ్మోహన్. ఆర్థిక యిబ్బందుల్లో కూడా పూర్వంలాగా జరగాలనే రాంమ్మోహన్ మనస్తత్వం శాంతిని బాధిస్తుంది రాంమ్మోహన్‌కు తిరిగి త్రాగుడు అలవాటు చేస్తున్న రాజారావ్‌ని అవమానించి పంపుతుంది శాంతి. రాంమ్మోహన్ పనిచేసిన కంపెనీలోనే ఉద్యోగం సంపాదిస్తుంది శాంతి. ఉద్యోగం కంటిన్యూ కావాలంటే తన శీలాన్ని అర్పించమన్న మానేజింగ్ డైరెక్టర్ రఘునాథ్ అంటే అసహ్యించుకుంటుంది శాంతి. దారిద్ర్యంతో బాధపడటమో లేక దాన్నుంచి తప్పించుకోటానికి నైతికంగా దిగజారిపోవటమో తేల్చుకోలేకపోతోంది శాంతి.

అంతా వింటూ కూర్చున్నాడు రాంమ్మోహన్ మాటా పలుకూ లేకుండా. వాళ్లకు అరికాళ్ల నుంచీ శిరస్సుల వరకూ మండిపోతోంది. ఏవేవో వాగుతున్నారు; భయపెడుతున్నారు; పరువు ప్రతిష్ఠల్ని బజారు కెక్కిస్తామంటున్నారు; చేతులకు బేడీలు వేయించి వీధుల్లోంచి తీసుకెళతామంటున్నారు; చీమూ, నెత్తురు గల మనిషికి జీవితంలో అంతకంటె పెద్ద అవమానమేముంది ? అంటున్నారు.

ఆ మాట లన్నింటినీ వంట గదిలో వున్న శాంతి విన్నది. అవమానంతో, వ్యథతో, క్రోధంతో వుడికిపోసాగింది. అంతంత మాటలు భర్తను అంటూంటే, ఆవిధంగా బెదిరిస్తూంటే, హింసిస్తూంటే — ఎట్లా వూరుకోగలదు ? సహించగలదు ? రావ్‌కు అవమానం జరిగితే తనకూ జరిగినట్లే; రావ్ మనస్సు క్షోభతో కుంగిపోతూంటే తన మనస్సూ కుంగిపోతున్నట్లే; చెల్లించలేని ఋణగ్రస్తునిగా రావ్ జైలుకు వెళ్లితే, ఆ అప్రదిష్ఠ తనకుకాదూ! పొయ్యిమీద వున్న పాలు నిప్పుసెగకు పొంగినట్లే, ఆమెలో కూడా వాళ్ల మాటల సెగకు ఆవేశం పొంగింది. ఆ పొంగు తీవ్రతలో రాత్రి నిర్ణయం తీసుకోకుండా వొదిలివేసిన సమస్యపై సత్వరమే నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయంతో ఆమెలో ఓ పిచ్చి ఆవేశం ఝుంఝుమారుతంగా పడదోసుకొచ్చి, వాళ్ల ముందుకు రివ్వున వచ్చింది.

"మీకెంత డబ్బు రావాలి ?"

"వడ్డీలతోసహా మొత్తం రెండువేల రెండొందల ఇరవైరూపాయలు రావాలి. మీరు తీరుస్తారా ఆ బాకీని ?" అన్నాడు లావుపాటి వ్యక్తి.

"ఏం తీర్చకూడదా ?" అంది శాంతి కనుబొమలు ఎగరవేసి.

"లక్షణంగా తీర్చవచ్చు" అన్నాడు సన్నపాటి వ్యక్తి.

"ఎప్పుడిస్తారు ?" అన్నాడు లావుపాటి వ్యక్తి.

అప్పటికిగానీ శాంతిలో ఆవేశపుపొంగుచల్లారి, ఆలోచనకు తావు ఏర్పడలేదు. అంత పెద్ద మొత్తాన్ని తాను ఒక్కసారి ఎట్లా తీర్చగలదు ?

"మా పరిస్థితిని కళ్లారా చూశారుగా. మీరూ కాస్త దయ చూపి, ఓర్పు వహించాలి. నేను ఒక కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. వాయిదాల మీద మీ కివ్వాల్సిన సొమ్మును జమ కడతాను."

"ఎన్ని వాయిదాల్లో?" అన్నాడు లావుపాటి వ్యక్తి.

"నెలకు రెండు వందల చొప్పున తీరుస్తాను. ఈ లోపల ఏదైనా డబ్బు వస్తే మొత్తం ఇచ్చేస్తాను."

"ఆల్ రైట్. అలాగే. మా షాపు బషీర్‌బాగ్‌లో వుంది. ప్రతి నెలా అయిదో తారీఖు లోపల వచ్చి రెండొందలు ఇవ్వండి" అన్నాడు సన్నపాటి వ్యక్తి.

"అలాగే" అంది శాంతి ఆ బాధ్యతను స్వీకరిస్తూ.

వాళ్లు వెళ్లిపోయారు.

జడివాన కురిసి వెలిసినట్లయింది.

భార్యకేసి చూడలేకపోయాడు రాంమ్మోహన్.

తన అవివేకంవల్ల ఏర్పడిన ఉపద్రవాన్ని ఆమె ఆదుకొంది. తనవల్ల ఆమెకు రోజు రోజూ కష్టాలూ, ఇబ్బందులూ ఎక్కువ అవుతున్నాయి. లోకంలో ఇంతకంటె నష్టజాతకుడూ, దురదృష్టవంతుడూ మరొకడు వుండడేమో!

కాఫీ తయారుచేసి, కప్పులో తెచ్చి రాంమ్మోహన్‌కు ఇచ్చింది శాంతి. ఆ కాఫీ కప్పును అందుకోవటానికి రాంమ్మోహన్ భయపడ్డాడు. గోడపక్కకు మొహం తిప్పుకున్నాడు.

"కాఫీ తీసుకోండి. లేటయింది. త్వరగా వంట చేసి, ఆఫీసు కెళతాను."

కాఫీ కప్పు అందుకున్నాడు రాంమ్మోహన్ ఆమె మొహంలోకి ధైర్యంగా చూడలేకపోయాడు. ఆమె వంట గదిలోకి వెళ్ళబోతూంటే, పిల్చాడు. ఆమె వెనక్కు తిరిగి వచ్చింది.

"శాంతీ! నా అవివేకానికి మన్నించు. ఆ వెంకటరత్నంగాడు ఇంత మోసం చేస్తాడని అనుకోలేదు నా తెలివి తక్కువతనం కొద్దీ ఈ గుదిబండను మెడకు తగిలించుకున్నాను" అన్నాడు రాంమ్మోహన్ బావిలోంచి మాట్లాడినట్టు.

"ఏదో జరిగిపోయింది. కాని కాలమొస్తే పతులే పై పంచను ఎత్తుకుపోతాయట. మన పరిస్థితి అలా వుంది. కష్టాలన్నీ కట్టగట్టుకొని, కుట్ర పన్నినట్టు, కక్ష దీర్చుకొంటూన్నట్టు ఒక్కుమ్మడిగా వచ్చిపడుతున్నాయి. కసికొద్దీ వీటిని ఎదుర్కోవాలి. మీరు నిశ్చింతగా వుండండి. నేను ఎదుర్కొంటాను— విశ్వాసంతో, ధైర్యంతో, కసితో. భయపడేవాళ్లను జీవితం మరీ భయపెట్టేస్తుంది. సమాజం కూడా అంతే. నేటినుంచి జీవితానికీ, సమాజానికీ భయపడదల్చుకోలేదు. జీర్ణవస్త్రంవలె జీవితాన్ని ఎప్పుడుపడితే అప్పుడు విసర్జించవచ్చు. మన భద్రతకు హామీ ఇవ్వని సమాజాన్ని, మన శ్రేయస్సుకు దారి చూపని సమాజాన్ని, మన కష్టాలకు సానుభూతినీ, సహాయాన్ని అందించని సమాజాన్ని మనమెందుకు లక్ష్యపెట్టాలి? ఆ సమాజపు విలువలకోసం మనం ఎందుకు ప్రాకులాడాలి? జీవితంపట్ల, సమాజంపట్ల నిర్భయాన్ని ఏర్పర్చుకొంటే — ఈ బ్రతుకును ముందుకు నెట్టడం సులువు అవుతుంది. ఎవరి జీవనరేఖలు వాళ్ల చేతుల్లోనే వుంటాయి. ఆ రేఖల గతుల్ని మార్చే శక్తీ, సామర్థ్యాలు వారి వారి ఆత్మలకు వుంటాయి." అంది శాంతి తెగింపుతో మిళితమైన ఆవేశంతో.

స్తబ్ధుడై వింటూ కూర్చుండిపోయాడు రాంమ్మోహన్.

తొమ్మిది గంటలలోపలే వంట చేసి, భర్తకూ, సీలూకి పెట్టి, తాను యింత తిని బస్సులో ఆఫీసుకు వెళ్లింది శాంతి.

19

మనసును సమాధాన పర్చుకోవడం, పరిస్థితుల కనుగుణంగా సర్దుబాటు చేసుకోవడం, చేసుకొన్న నిర్ణయాలను సమర్థించుకోవడం అనేది మానవుడు సృష్ట్యాదినుంచీ అవలంబిస్తూన్న ప్రక్రియలు. సంపాదనే జీవితంలో ప్రధానాశయంగా పెట్టుకొని జీవించేవాళ్లూ; స్త్రీ సుఖం కోసం బ్రతుకును వెచ్చించేవాళ్లూ; దొంగతనం, దోపిడీ, దగా, మోసాలను వృత్తిగా పెట్టుకొన్నవాళ్లూ; రాజకీయాల ద్వారా కీర్తినీ, ధనాన్నీ ఆర్జించ దల్చుకున్నవాళ్లూ; ఆర్థిక బలహీనతల కారణంగా అవినీతికి పాల్పడేవాళ్లూ; సంఘాన్నీ, నీతినీ, లోకం పోకడనూ, న్యాయాన్నీ, ధర్మాన్నీ, మానవత్వాన్నీ లక్ష్యపెట్టని వాళ్లూ — తమ తమ చేష్టలను చక్కగా సమర్థించుకో జూస్తారు. తాము ఆయా పనులకు దిగటానికి మానసిక ప్రేరణనే ప్రధాన కారణంగా పేర్కొంటారు. మనస్సు నుంచి ఆమోద ముద్ర లభించిన తరవాతనే కార్యసిద్ధికి పూనుకొంటారు. అట్లాంటి వ్యక్తుల మానసిక పరిణామం ఒకే రకంగా వుండదు. కొంతమంది మనసులు పాషాణంగా మారతాయి; మరికొంతమంది మనసులు ప్రతీకార జ్వాలలతో భగభగ మండుతూవుంటాయి; ఇంకొంతమంది మనసులు మరలుగా తయారవుతాయి.

కంపెనీలో ఉద్యోగం చేయడానికి నిర్ణయించుకొన్న శాంతి మనసు మరగా మారింది. తాను ఒక యంత్రంగా మారిపోయి, కుటుంబం గడపడానికి ఒక సాధనంగా తయారై బ్రతుకు శకటాన్ని దొర్లిద్దామనుకొంది. మానసికంగా చచిపోయి, యాంత్రికంగా బ్రతకటానికి నిశ్చయించుకొంది. ప్రేమించినవాడికి ఆత్మను అర్పించి, కామించినవాడికి శరీరాన్ని అర్పిద్దామనుకొంది.

పది గంటలకు ఆఫీసుకు చేరుకొంది శాంతి. తన టేబుల్ ముందు కూర్చుంది — గంభీరంగా. తన నిర్ణయం సమంజసమైందా, కాదా అనే విషయాన్ని గురించి ఆమె ఆలోచించడంలేదు.

పదిన్నరకు మేనేజింగ్ డైరక్టరు రఘునాథ్ వచ్చాడు ఆఫీసుకు. వచ్చీ రావడంతోనే 'బజ్' నొక్కాడు. శాంతి చివుక్కున లేచి అతని గదిలోకి వెళ్లింది.

"గుడ్‌మార్నింగ్ సర్!"

రఘునాథ్ కనుబొమలు వెడల్పు అయినాయి ఆశ్చర్యాతిరేకంతో.

"వెరీగుడ్! క్విక్‌గా డిసిషన్ తీసుకున్నావన్నమాట."

కృత్రిమంగా చిరునవ్వు నవ్వింది శాంతి.

(28వ పేజీ చూడండి)





"మనుషులంతా ఒక్కటే"లో

నటరత్న చిత్రాలు

ఆంధ్రుల ప్రియతమ నాయకుడు, గ్యారంటీ నటుడు అగు "నటరత్న" నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ విజయాన్ని సాధించగల యోగ్యతను బడసి వున్నాయి రాబోయే రామారావుగారి చిత్రాలలో వెరైటీని చూడొచ్చు

ఆరాధన

ఉత్తమ చిత్రాలను అందించే పుండరీకాక్షయ్యగారు "ఆరాధన" వర్ణ చిత్రాన్ని జనరంజకంగా నిర్మించారు ఈ చిత్రంలో ఎన్టీఆర్‌గారి పాత్ర పోషణ అపూర్వం ఆయనకు వాణిశ్రీ పోటీగా నిలబడింది సంగీత ప్రియులకు "ఆరాధన" చిత్రం ఆమందానందాన్ని కలిగిస్తుంది. మహమ్మద్ రఫీగారి అద్వితీయ గానకౌశలం "ఆరాధన"కు యస్సెట్

"గీత్"కన్న మిన్నగా రూపొందించబడిన "ఆరాధన"కు బి వి ప్రసాద్ దర్శకుడు అవ్వ పూర్ణకు ఆనందాన్ని కలిగిస్తుంది

ఎదురులేని మనిషి

వై జయంతీ మూవీస్ నిర్మించిన మాస్‌అప్పీల్ చిత్రం "ఎదురులేని మనిషి." ఈ చిత్రంలో నందమూరిగారి ప్రతి కదలికను ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో మెచ్చుకొంటారు ఇందులో కూడా అగ్ర నటి 'నటరత్న'కు సాటిగా నటించింది మహదేవన్ సంగీతం, వెంకటరత్నం ఛాయాగ్రహణం ప్రత్యేక ప్రశంసలను పొందగలదు వినోదం, ఆనందం మిళితమయిన మనోహర (వర్ణ) చిత్రంగా తయారైన "ఎదురులేని మనిషి"ని అశ్వినీదత్ నిర్మించ, కె బాపయ్య దర్శకత్వం నిర్వహించారు

లక్ష్మి ఫిలింస్‌కు కటాక్షం యివ్వగల సత్తమత "ఎదురులేని మనిషి"కి వుంది

మనుషులంతా ఒక్కటే

గడుసరి దర్శకత్వంలో, దాసరి సంభాషణ చాతుర్యంలో "నటరత్న" అనమానంగా నటించిన "మనుషులంతా ఒక్కటే" చిత్రం అన్ని తరగతుల వారిని ఆకర్షించే కథను గొనియున్నది "నటరత్న" ద్విపాత్రాభినయం "సుపర్బ్" ఆయనకు జమున, మంజుల మంచి సపోర్ట్ నిచ్చారు "క్యారెక్టర్" నటుడు సత్యనారాయణ మరోసారి వుత్తమ నటన్ను ప్రదర్శించడం జరిగింది ఈ చిత్రానికి రాజేశ్వరరావు సుమధుర సంగీతాన్ని సమకూర్చారు

ఆర్ట్ డైరెక్టర్ రాజేంద్రకుమార్‌యొక్క స్థాయిని పెంచి, నిర్మాతలు మహేష్, దుడ్డు వెంకటేశ్వరరావుకు లాభాలను ఆర్జించిపెట్టగల అర్హత "మనుషులంతా ఒక్కటే" చిత్రానికి వుంది

వేములవాడ భీమకవి

"నటరత్న" కళింగ భూపతిగా అద్వితీయంగా నటించిన "వేములవాడ భీమకవి" చిత్రంలో వారి అబ్బాయి బాలకృష్ణ భీమకవి పాత్రను అపూర్వంగా నటించిన నిజాన్ని ప్రేక్షకులు ఆశీర్వదించగలరు ఈ చిత్రానికి డి యోగానంద్ దర్శకత్వం, రాజేశ్వరరావు సంగీతం యస్సెట్‌గా వుండగలవు

అంగీకరించిన కొత్త చిత్రాలు

"రవిచిత్ర ఫిలింస్‌వారి "నేరం నాదికాదు ఆకలిది", రాజ్యం కంబైన్స్‌వారి "దీవార్", గోపాలకృష్ణ కంబైన్స్‌వారి మా యిద్దరి కథ, త్రివేణి పేరాజుగారి బంగారు మనిషి, నటుడు ప్రభాకరరెడ్డిగారి కొత్త చిత్రం" ఇవన్నీగాక, మరెందరో నందమూరిగారి తేదీలకోసం వుబలాటపడుతున్నారు

తరగని ప్రేమాభిమానం

ఇప్పటికీ రోజూ వందలాది ప్రేక్షకులు రామారావుగారి దివ్యమంగళ దర్శనంకోసం వచ్చి, వారి ప్రేమాభిమానాలను వ్యక్తపరుస్తున్నారంటె, ప్రజా హృదయంలో "నటరత్న"కు వున్న అనితర సాధ్యమైన స్థానం అర్థమవుతోంది

తను కావాలి అని వచ్చిన నిర్మాత లెందరినో ఆదరించి, వారికి చిత్రాలంగీకరించి ధన లాభాలను ఆర్జించి పెట్టిన "నందమూరి"ని అజాత శత్రువు అనడం సమంజసం

మైసూర్‌లో మళ్లీ, ఎప్పుడో ఎక్కడో

ఆధునిక మూవీస్ పతాకంక్రింద కొమ్మూరి సాంబశివరావు నిర్మిస్తున్న చిత్రం "మళ్లీ, ఎప్పుడో, ఎక్కడో" యిప్పటికే ఆరురీళ్లు పూర్తయింది మైసూర్ ప్రీమియర్ స్టుడియోలో

జయంతి నాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో రశిక – మద్రాస్ ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో పట్టభద్రుడైన నూతన నటుడ్ని హీరోగా పరిచయం చేస్తున్నారు ఒకనాటి ప్రఖ్యాత హాస్య నటుడు అడ్డాల నారాయణరావు ఈ చిత్రం ద్వారా పునః ప్రవేశం చేసారు

కొమ్మూరి సాంబశివరావు కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూర్చిన ఈ చిత్రానికి ఎస్ ఎస్ లాల్ కెమెరా, పెండ్యాల సంగీతం, చలం కళ, హరినారాయణ కూర్పు శాఖలకు ఆధిపత్యం వహిస్తున్నారు



"పాడిపంటలు"లో చంద్రమోహన్, లత

డిశంబర్ 5న నిజం నిద్దరపోదు

టి గోవిందరాజు తీగెల బాపారావు సన్స్ సమర్పణలో శ్రీ విజయలక్ష్మి నరసింహా ప్రొడక్షన్స్ పతాకం క్రింద నిర్మిస్తున్న "నిజం నిద్దరపోదు" చిత్రం పూర్తయింది ఈ చిత్రం డిశంబర్ 5వ తేదీ ఆంధ్రా అంతటా విడుదలౌతుంది

ఎవరి కంటా బడకుండా ఎవరెన్ని అకృత్యాలు చేసినా, "నిజం" అనే అదృశ్య అథారిటీ నుంచీ తప్పించుకోవడం అంత సులభం కాదు ఏనాటికైనా "నిజం" అలాంటివారిని న్యాయస్థానంలో నిలబెడుతుంది, చేసిన నేరాలను ఒప్పిస్తుంది ఈ నిరక్షర సత్యంపై నిర్మింపబడిన చిత్రమే "నిజం నిద్దరపోదు"

తెలిసో, తెలియకో దొంగగా మారిన ఒక వ్యక్తి, హఠాత్తుగా ఓ సంఘటన మూలంగా మంచి మనిషిగా మారడం, ఆనాటి నుంచీ అసత్యవాదుల గుండెల్లో గునపమై వారి అక్రమ చర్యలకు అడ్డు తగలడం జరుగుతుందీ చిత్రంలో ఆ పాత్రను హీరో రామకృష్ణ బహు చక్కగా పోషించాడు "ఆడదాని అదృష్టం" చిత్రం తర్వాత మమత మళ్లీ రామకృష్ణకు జోడుగా నటిస్తోందీ చిత్రంలో

కథ, మాటలు, పాటలు, చిత్రానువాదం, దర్శకత్వం అనే అయిదు బాధ్యతలను రాజశ్రీ నిర్వహించిన ఈ చిత్రంలో మురళీమోహన్, సుమిత్ర, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, త్యాగరాజు, గిరిజ, కృష్ణకుమారి, జయమాలిని ప్రధాన తారాగణం

"తొలకరి మనసులో, చిలికెను మధువులో వలపులే రేగెను, వాగులై సాగెను" అనే రాజశ్రీ పాటకు సత్యం కూర్చిన బాణీ స్వీట్‌గా వుంది చిత్రంలో ఈ పాటను రామకృష్ణ, మమతలమీద, సుమిత్ర, మురళీమోహన్‌ల మీద చిత్రీకరించారు ఇటీవలే దర్శకుడు రాజశ్రీ మధుసూదన్ ఛాయ, బాలు కూర్పు, సోమనాథ్ కళ, సమకూర్చిన ఈ చిత్రం త్వర్లో విడుదల

కాంచనకు మంచివేషం

వర్చస్సు వున్న కాంచనకు తెలుగు చిత్రాలలో సరయిన పాత్రలను మన దర్శకులు ఎందుకివ్వడం లేదో అర్థం కావడంలేదు

కృషిని నమ్మినవాళ్లకు, వృత్తిని దైవంగా పూజించేవాళ్లకు మంచిరోజు రాకమానదు

అన్ని అర్హతలువున్న కాంచనకు అన్నిరసాలు మిళితమైన పాత్రను శ్రీ వనజా ఎంటర్‌ప్రైజస్ అధినేత వి హరికృష్ణ యిచ్చారు



"శభాష్ డాడీ"లో జయసుధ



"పిచ్చిమారాజు"లో శోభన్‌బాబు, జయమాలిని

చక్రి సారధ్యం

మధుసూదనరావుగారి దర్శకత్వంలో తయారయ్యే ఈ చిత్రంలో జయచిత్ర, శ్రీధర్, రాజబాబు, నిర్మల తదితర ముఖ్యపాత్రలను పోషించగలరని తెలిసింది

కథానాయకుడి పాత్రను రామకృష్ణ పోషించగలరు ఈచిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, అంకిరెడ్డి కూర్పును, బొల్లిముంత రచన్ను నిర్వహిస్తున్నారు

నవంబరు 12న మొదటి పాట రికార్డింగ్ జరిగింది

దేవి ఎంటర్‌ప్రైజస్

ఈ సంస్థను "ఆడంబరాలు — అనుబంధాలు" చిత్ర నిర్మాత ఎ కె. వి ప్రసాద్ స్థాపించారు

హిందీ చిత్రం "జంగిల్ మే మంగల్"ను తెలుగులో వర్ణ చిత్రంగా తలపెట్టారు చిత్ర దర్శకత్వం పి ఎస్ రావ్‌ను వరించింది

ముఖ్య కథా పాత్రను సత్యనారాయణ పోషించ, సహాయ భూమికలను అల్లు రామలింగయ్య, ప్రభాకర రెడ్డి ధరిస్తారు సంగీతానికి చక్రవర్తి, ఛాయకు జి కె రాము, కళకు కృష్ణారావు అధినేతలు

బంగారు చిలక (కాంచన) ముఖ్య పాత్రను పోషించే యీ వర్ణ చిత్రంలో నూతనంగా వెండి తెరను ప్రవేశించిన నటీనటులు పాల్గొనగలరని, దేవీ ఎంటర్ ప్రైజస్ అధినేత ఎ కె వి. ప్రసాద్ చెప్పారు

నటసామ్రాట్‌ను, మహానటిని మెప్పించిన నటి

"చిట్టెమ్మ"గా బలే బాగా నటించిన నిజాన్ని ప్రేక్షకులు చెప్పిన తరువాత, ఆ పాత్రధారిణిని పాఠకులకు పరిచయం చెయ్యడం సమంజసమని పించి, యీ చిన్ని వ్యాసానికి ఉపక్రమించాను.

విశాలమైన కళ్లు ఈమెకు యస్సెట్ విశేష నాటకానుభవం వుండడం మరొక యస్సెట్ భరత నాట్యం తెలిసివుండడం మరొక క్రెడిట్



"రేపటి మనిషి" నాటక నాయికగా ప్రేక్షకులను మెప్పించిన ఈమె "నటసామ్రాట్" నాగేశ్వర రావుగారి చేతిమీదుగా ప్రథమ బహుమతి నందుకున్న సంఘటన్ను జీవితాంతం మరిచిపోలేను అంటూంది.

"శిరోమణి" నాటకంలో ఉత్తమంగా నటించినందుకు, మహానటి భానుమతిగారు బహుమతి ప్రదానం చేసిన ఘట్టాన్ని గుండెల్లో దాచుకున్నాను, అంటూంది

నాటకానుభవం

ఈమె అనేక నాటకాల్లో విభిన్న మనస్తత్వాలకు ప్రతిరూపంగా సాక్షాత్కరించింది "రేపటి మనిషి, శిరోమణి, సమిధ, సాంస్కృతి, నటనాలయం, దేవాలయం, గాలివాన, పునర్జన్మ, నాటకం" మున్నగు నాటక ప్రదర్శనలు చేసి, వేసిన ప్రతి పాత్రలో సెహభాష్ అనిపించుకున్నందుకు వలసినన్ని కప్పులు, పతకాలు ఈమె యింట కనిపించాయి

మద్రాసుకు వచ్చి, భూషణ్‌గారి వద్ద స్టిల్స్ తీయించి, నందినీ ఫిలింస్ వారికి పంపడం, ఆ చిత్ర దర్శకుడు పి చంద్రశేఖరరెడ్డి ఈమెకు విధవ వేషం ఇవ్వడంతో సినిమా జీవితం ప్రారంభమైంది

"ఇల్లు – ఇల్లాలు" పూర్తయిన తరువాత పూర్ణచంద్రరావుగారు "జగమే మాయ" చిత్రంలో యీమెకు హీరోయిన్ వేషం యిచ్చి, భవిష్యత్తుకు బాట వేశారు

ఆ తరువాత "కన్నెవయసు, భూమికోసం, దీక్ష, అమ్మమనసు, ఆడంబరాలు – అనుబంధాలు, భాగస్తులు, వైకుంఠపాళి, ఇల్లు – వాకిలి" చిత్రాలు విడుదలై యీమె ఏ పాత్రకయినా న్యాయం చెయ్యగల సమర్థురాలు అని పేరు తెచ్చుకుంది

విభిన్న పాత్రలు !

ప్రస్తుతం యీమె "పుల్లయ్యగారి అందరూ బాగుండాలి, సుబ్బరాజుగారి రక్తపాశం, గిరిబాబుగారి పుణ్యంకొద్దీ పురుషుడు, వెంగళరెడ్డిగారి జరుగుతున్న కథ" చిత్రాలలో వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నది

"మహాకవి క్షేత్రయ్య" వర్ణ చిత్రంలో ఒక



మదరాసులోని అమెరికన్ సంస్కృతీ కేంద్రంలో అమెరికా ద్విశత వార్షికోత్సవ చలన చిత్రోత్సవానికి నవంబరు 4వ తేదీన రెండుసార్లు 'ఊర్వశి' బిరుదాన్నందుకున్న నటి శారద ప్రారంభోత్సవం చేశారు

అమెరికా సమాచారశాఖ డెప్యూటీ డైరెక్టరు డాక్టర్ సి డబ్ల్యు లా సెల్లి (కుడివైపు) పఠికులకు స్వాగతం పలికారు దక్షిణభారత చలనచిత్ర దర్శకుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ విన్సెంట్ వందన సమర్పణ చేశారు

సినిమా

చిన్న పాత్రను, "నేరం నాదికాదు ఆకలిది" వర్ణ చిత్రంలో ఒక బుల్లి పాత్రను పోషించింది

తెలుగులోనేగాక, తమిళ, మలయాళ చిత్రాలలో కూడా యీమె ముఖ్య పాత్రలను పోషిస్తున్నది తమిళం, మలయాళం యీమె ఒక ట్యూటర్ వద్ద అభ్యసించింది

ఒక మంచి నటిగా వర్ధిల్లే అర్హత యీమెకు వున్నది నిజం గాబట్టి, దర్శకులు ప్రాధాన్యతగల పాత్రలను యివ్వడానికి సంశయించ పనిలేదు

ఈ పరిచయ వాక్యాల నందుకున్న యీమె పేరు విజయ ఊరు తెనాలి.


రోజాకు పంచరత్నాలు

ఆనాటి ప్రహ్లాదుడు, నిన్నటి భారతంలో ఒక అమ్మాయి ప్రస్తుతం రతనాల్లాంటి అయిదు పాత్రలను పోషిస్తున్నది అవేమిటన. "విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారి వర్ణచిత్రం. శ్రీనివాసా ఏజెన్సీస్ వారి "ప్రేమాయణం" శివాజీ ఆర్ట్స్ వారి "పూర్ణమ్మ కథ" మహేష్‌గారి "ముగ్గురు మూర్ఖులు" ఆర్ కె. ఆర్ట్స్ వారి "నల్లరేగడ."

మొదటి చిత్రంలో శోభన్‌కు చెల్లెలుగా, రెండవ చిత్రంలో రాజబాబుకు జంటగా, మూడవ చిత్రంలో నాగేష్‌కు భార్యగా, నాలుగవ చిత్రంలో చంద్రమోహన్‌కు ప్రియురాలుగా, అయిదవ చిత్రంలో కృష్ణ సరసన వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నట్టు, రోజా చెప్పింది

తెలుగులో అయిదింట నటిస్తున్న రోజారమణి, మలయాళంలో నాల్గింట కథానాయికగా నటిస్తున్నది

ప్రస్తుత మార్కెట్‌వున్న తారల్లో రోజారమణి ఒకర్తె మన తెలుగు చిత్రరంగంలో వున్న మంచి నటీమణుల్లో రోజా ఒకర్తె



"యవ్వనం కాటేసింది"లో ఒక దృశ్యం

''దొంగల్లో మొనగాడు''లో దృశ్యం



దేవానంద్ చిత్రంలో సుజాత

హిందీ చిత్రాల శృంగార నాయకుడు దేవానంద్ నిర్మించబోయే తదుపరి చిత్రంలో హీరోయిన్‌గా నటించే అవకాశం ''సుజాత''కు వచ్చేట్టుంది

గత మాసం కిశోర్‌కుమార్ నిర్మిస్తున్న ''సెభాష్ డాడీ'' చిత్రంలో పాల్గొనడానికి సుజాత వెళ్లింది అప్పుడు, దేవానంద్ 'సుజాత'ను అడిగినట్టు వార్త

అలాగే విఖ్యాత విదూషకుడు మెహమూద్ నిర్మించనున్న నవ్వుల చిత్రంలో నాయికగా నటించడానికి సుజాత అంగీకరించవచ్చు

తెలుగులో ఆరేడు చిత్రాల నాయికగా, తమిళంలో నాల్గయిదు చిత్రాల హీరోయిన్‌గా, మలయాళంలో మూడుచిత్రాలప్రధాన పాత్రధారిణిగా నటిస్తున్న 'సుజాత'కు శుక్ర దశ ప్రారంభమైనట్టే ''జయసుధనే సుజాత అంటారు సుజాతే యీనాడు జయసుధ అయ్యింది ''

ప్రజల మాట !

ఒక నెల రోజులు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటన జరిపిన సమయాన, ప్రజలు ఏమనుకొంటున్నారో తెలుసుకోగలిగాను.

''మహాకవి క్షేత్రయ్య'' చిత్రం కోసం లక్షలాది ప్రేక్షకులు వువ్విళ్లూరుతున్నట్టు,కనీసం వందమంది చెప్పారు ''నటసామ్రాట్'' నటించిన చిత్రం చూడడానికి ప్రేక్షకులు పడుతున్న ఆసక్తి వర్ణనాతీతం

అంజలీ పిక్చర్ కంబైన్స్‌వారు ఎంతేని అదృష్టవంతులు ధనవర్షం తథ్యము

పిచ్చి మారాజు

జగపతి రాజేంద్రప్రసాద్‌గారి ''పిచ్చిమారాజు'' చిత్రం పట్ల ప్రజలు పెంచుకున్న ఆశలు వృథాపోని విధంగా, ఆ చిత్రం నవరసభరితంగా వుండగలదు అన్న మాట పలువురినోట విన్నాను

నమ్ముకున్నవారి సంక్షేమం కోసం జగపతి అధినేత పొనరించిన యీ మహత్కార్యానికి ప్రజానుకూలత తథ్యము

మనుషులంతా ఒక్కటే !

''నటరత్న'' ద్విపాత్రాభినయం, దాసరి దర్శకత్వం ఒకే చిత్రంలో సంభవించిన ఘటన పట్ల ప్రేక్షకులు ఆనందాన్ని పొందుతున్న నిజాన్ని చెవులారా విన్నాను ''మనుషులంతా ఒక్కటే''చిత్రం సర్వజన ఆమోదం కాగలదన్న భావం ప్రజల్లో వుంది

సోగ్గాడు !

సురేష్ రామానాయుడుగారి ''సోగ్గాడు'' చిత్రం జన సామాన్యుడి ఆనందాన్ని దోచుకునే శక్తిని బడసి వుండగలదన్నది ప్రజాభిప్రాయం

''హీ-మాన్'' పాత్ర పోషణలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించగలదనేడి ప్రేక్షకాభిప్రాయం నిజమేనని ''సోగ్గాడు'' నిరూపించగలదు

స్త్రీలలో ''సోగ్గాడు'' చిత్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ వున్నదని తెలుసుకొన్నాను

పాడి పంటలు !

కృష్ణగారి ''పాడిపంటలు'' చిత్రం సర్వజన రంజకంగా వుండగలదనేడి అభిప్రాయాన్ని అనేకులు వ్యక్తపరిచారు

దేశ సౌభాగ్యాన్ని, నేల సారవంతాన్ని కాంక్షించే కథాంశం గొన్న ''పాడి పంటలు'' చిత్రం అందరినీ ఆకర్షించగలదనేడి నమ్మకం వమ్ము కాదు



''...త్రయుల్లు - సంతగోల''లో ప్రభ, శరత్‌బాబు



''కోటలో పాగా''లో జయమాలిని

కోటలో పాగా !

విఠలాచార్యగారి జానపదం వచ్చి చాలా సంవత్సరాలు గడిచాయి గనక, ఆయన నిర్మించిన ''కోటలో పాగా'' చిత్రం బాగా వుండగలదనేడి ఆశ, నమ్మకం ప్రేక్షకులకు వుండడంలో ఆశ్చర్యం లేదు

జానపద చిత్ర నాయకుడుగా రామకృష్ణ రాణించి వుంటాడు అని ప్రజలు విశ్వసించడంలో తప్పు లేదు

ఏ నోట విన్నా 'మామ' పేరేనా

నా పర్యటనలో నే కనుగొన్న విచిత్ర అంశం ఒకటుంది అదేమిటంటే, సంగీతం అంటే మహదేవన్ పేరే అందరూ చెప్పేవారు

కేరళ జన్మడై, తమిళ చిత్రాల ద్వారా పరిచితుడై, యీనాడు తెలుగు చిత్ర రంగానికి మకుటంలేని మహారాజా అయిన విచిత్ర వ్యక్తి మహదేవన్

ప్రజల్లో పాపులారిటీ వుంది గాబట్టే, పరిశ్రమలో పలువురు మహదేవన్ కావాలంటున్నారు ప్రస్తుతం ''మామ'' అంగీకరించిన చిత్రాలు

''జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజస్ వారి పిచ్చి మారాజు, సురేష్ వారి సోగ్గాడు, అనిల్ ప్రొడక్షన్స్ వారి మంచిమారాజు, హేరంబ చిత్ర మందిర్ వారి మాంగల్యానికి మరో ముడి, గీతాకృష్ణ కంబైన్స్, డి వి ఎస్ ప్రొడక్షన్స్, పద్మాలయా వారి పాడి పంటలు, పద్మజా మూవీస్, రామానాయుడుగారి సెక్రటరి, రాజేంద్రప్రసాద్‌గారి బంగారుబొమ్మలు, పింజల సుబ్బారావుగారి సీతాకళ్యాణం, సత్యచిత్ర ''

— శ్రీనివాస్

"నాకు తెలుసు — ఇవాళ కాకపోతే, రేపైనా ఆఫీసుకు వస్తావని. తెలివిగల స్త్రీలు అవసరాల ముందు ఆదర్శాలను చూడరు. సిట్‌డౌన్" అన్నాడు రఘునాథ్ సిగిరెట్టు వెలిగిస్తూ.

యాంత్రికంగా కూర్చుంది శాంతి.

తన అభీష్టాన్ని మన్నించి ఆమె తిరిగి ఆఫీసుకు వచ్చినందుకు రఘునాథ్ మనస్సు సంతోషసాగర మైంది.

"ఆల్‌రైట్! నా షరతులకు నువ్వు ఒప్పుకొన్నావు కాబట్టి, మన వ్యవహారాల్లో ముందు ముందు అపోహలకూ, అపార్థాలకూ తావులేకుండా వోరల్ అగ్రిమెంట్ కొస్తే బావుంటుంది. నాదసలే బిజినెస్ మైండ్. ఏం చేసినా పర్‌ఫెక్టుగా ఉండాలి— ముందు ముందు చిక్కులు రాకుండా! ఏమంటావు?'

అవునన్నట్టు తల ఆడించింది శాంతి.

"నీకెంత కావాలి జీతం?"

"మీరే నిర్ణయించండి."

"నెలకు ఓ వెయ్యిరూపాయలిస్తాను. కొంత వైట్, కొంత బ్లాక్."

"అంటే!"

"వైట్ అంటే మామూలుగా ఆఫీసులో నెలనెలా జీతంగా తీసుకొనేది. అది అయిదొందలు. బ్లాక్ అంటే — ప్రయివేటుగా నేనిచ్చేది. అసలు దానికి ఒక లిమిట్ అంటూ లేదనుకో! నీ ఆర్థిక అవసరాల్నిబట్టీ, నా అవకాశాన్నిబట్టీ అందిస్తూనే వుంటాను. నాదీ ఒకరకంగా నిర్ణీత సరిహద్దుల్లో అడ్డగీతలుగా మారినటువంటి జీవితమే! బ్లాక్‌మనీ లాగానే బతకాలి. నా నెత్తిన ఓ రాక్షసి వుంది. మా ఆవిడ. ఆవిడకు ఏమాత్రం తెలియకుండానే మనం అతిరహస్యంగా వ్యవహారాలు గడుపుకోవాలి. ఆవిడ పసిగట్టిందంటే మన బతుకులు పబ్లిక్ రోడ్డున పడతాయి. ఆపైన పశ్చాత్తాపపడి ప్రయోజనంలేదు. ఒకవిధంగా ఈ పరిమితులు కూడా మన శ్రేయస్సుకు శ్రీరామరక్షే! ఒక సోషల్ స్టేటస్‌లో వుండి, కొన్ని బాధ్యతలకు బానిసలమై, కొన్ని మర్యాదలను పాటిస్తూ విచ్చలవిడిగా తిరగలేం. అపకీర్తిని కొనితెచ్చుకోలేం. సరే. వెళ్లు. నే చెప్పినవన్నీ గుర్తుంచుకో!" అన్నాడు రఘునాథ్ ఏదో ఫోన్ రాగా.

"దేవుడులాంటి మనిషి"లో కృష్ణ, మంజుల



శ్రావణ సంధ్య

(23వ పేజీ తరువాయి)

శాంతి లేచి, తన గదిలోకి వచ్చింది. టేబుల్ మీద టైప్ చేసేవచ్చిన కాగితాలు వుంటే వాటిని చూడడంలో నిమగ్నురాలైంది.

ఆమె మనస్సంతా ముసురుబట్టినట్టుగా వుంది. ఆలోచిస్తున్నకొద్దీ తాను తీసుకొన్న నిర్ణయంపట్ల తనకే అసహ్యమేసుకొస్తోంది. ఆర్థిక బలహీనతలకు లొంగిపోయి, వ్యక్తిత్వాన్ని కోల్పోయింది. నీతి నియమాలకు, నిజాయితీకి తిలోదకాలు యిచ్చింది. కట్టుకొన్న భర్తకు ద్రోహం చేయడానికి తలపడుతున్నది. పవిత్రమైన వివాహ బంధానికి అపవిత్రతను తలపెట్టి, ఒక సాధారణ స్త్రీ వలె మాలిన్యంలోకి దిగజారిపోయింది. భర్త కోసం, నీలూకోసం, ఆర్థిక పరిస్థితులకు బెదిరిపోయి, రానున్న దారిద్ర్యానికి భయపడి... శారీరక సౌందర్యాన్ని, లావణ్యాన్ని అమ్ముకోవడానికి సిద్ధపడింది. ఎంత నీచం? ఎంత అక్రమం? ఎంత అన్యాయం?

ఏం చేయగలదు? తాను యిప్పుడు పూర్వపు శాంతి కాదు. రామ్మోహన్‌ను ప్రేమించిన, జీవితాంతమూ అతనికి హృదయాన్ని అర్పించిన, పెళ్లినాడు పవిత్రంగా ప్రమాణాలు చేసిన శాంతి కాదు. తాను మరగా మారిపోయింది. మనిషి మరగా మారినప్పుడు, ఆ మనిషికి ప్రేమలూ, అనురాగాలూ, మమతలూ, ద్వేషాలూ, చీమూ—నెత్తురూ, నీతీ, న్యాయమూ, నియమాలూ, అభిమానాలూ, అభిప్రాయాలూ, అనుబంధాలూ— ఇవేమీ ఉండవు. రామ్మోహన్ భార్యగా తాను ఆ నిర్ణయం తీసుకున్న క్షణంలోనే చనిపోయింది. ఇప్పుడు మరో జన్మ ఎత్తింది. జన్మలో జన్మ. [ఈ నవజన్మలో తన శరీరంపై, సౌందర్యంపై, లావణ్యంపై రఘునాథ్‌కు అధికారముంది. అతనికి సుఖాన్ని అందించే సాధనమే తమ...]

నర్సన్న వచ్చాడు. "అయ్యగారు టైప్ చేసిన కాగితాలు పట్టుకురమ్మన్నారు."

ఆ కాగితాలు పట్టుకొని మేనేజింగ్ డైరక్టరు రూమ్‌లోకి వెళ్లింది శాంతి.

20

రోజులు గడుస్తున్నాయి. నెల జీతాన్ని అందుకోగానే రామ్మోహన్‌కూ, నీలూకూ కొత్త బట్టలు తెచ్చింది శాంతి. ఇంట్లోకి సరుకులు పుష్కలంగా పట్టుకొచ్చింది - నెల చివరివరకూ ఏ లోటూ రాకుండా. రామ్మోహన్‌కు సిగిరెట్లుకూడా అవసరమైనన్ని తీసుకొచ్చింది. బాకీ తాలూకు మొదటి వాయిదా చెల్లించింది.

"నాకు బట్టలు దేనికి శాంతీ! నేనేమైనా బజారు కెళతానా? తిరుగుతానా? ఏ బట్టలేసుకున్నా కాలం వెళ్లమారిపోతుంది" అన్నాడు రామ్మోహన్.

"ఇంట్లో వుంటే మాత్రం మంచి బట్టలు వేసుకోకూడదనేముంది? మీరు చినిగిపోయిన షర్టు వేసుకొంటే నా మనస్సు చివుక్కుమనదూ!" అంది శాంతి.

"ముందు ఆ షావుకాడి బాకీ తీరితే నామనస్సు కుదుటపడుతుంది. ఆ తర్వాత వెంకటరత్నంగాడు జీవితంలో ఎప్పుడైనా తటస్థపడితే చెవులుపిండి లాక్కోవచ్చు."

"ఈ నెల వాయిదా మొత్తం చెల్లించాను లెండి. ఆ బాకీని గురించి మీరేమీ బెంగపెట్టుకోకండి. రెండు మూడు నెల్లు గడిచాక అడ్వాన్సు తీసుకొని మొత్తం ఒకేసారి చెల్లిద్దాం — వడ్డీలు పెరక్కుండా. కంపెనీలో ఏటా మూడు నెలల బోనస్ యిస్తారట. దాంతో సర్దుబాటు చేసుకోవచ్చు."

"ఏం చేస్తావో, ఏమిటో! ఈ సంసార శకటానికి నువ్వే సారథివి. నేను విరిగిన చక్రాన్ని. నువ్వే నెట్టుకురావాలి — దారిలో ఎన్ని గుంటలూ, గతుకులూ వున్నా!"

"నాకు ఆ ధైర్యమూ, విశ్వాసమూ, పట్టుదలా వున్నాయిలెండి. రోజులెప్పుడూ చీకటిగానే వుంటాయని మనమెందుకు అనుకోవాలి? చీకటి తర్వాత వెన్నెల రావడం ప్రకృతి సహజమేగదా! ఓడలు బళ్లు అయినప్పుడు, మళ్లీ బళ్లు ఓడలు కావచ్చుగదా!"

అవునన్నట్టు రామ్మోహన్ తల ఆడించాడు.

ఈమధ్య రామ్మోహన్ మనఃస్థితిలో కొంత మార్పు వచ్చింది. తాను తెలివితక్కువగా, ముందు ఆలోచన లేకుండా అడ్డంపున్న అప్పును తాను చెల్లిస్తానని శాంతి బాధ్యత స్వీకరించి తన పరువు ప్రతిష్ఠలు మంటగలవకుండా కాపాడింది. పైపెచ్చు తనని ఏమీ నిందించలేదు. దానితో రామ్మోహన్ పరిస్థితుల్ని యథాతథంగా అర్థంచేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. భార్య నిర్వహిస్తున్న కష్టమైన పాత్రపట్ల సానుభూతి పెరిగింది. అందువల్ల ఈమధ్య చీటికీ, మాటికీ కోపాన్ని తెచ్చుకోవడం లేదు. ఒక్కొక్కప్పుడు భార్య భర్త బతుకుబాటలోని గతుకుల్ని సరిదిద్దే సాధనమవుతుంది; సంసార బాధ్యతను తానే స్వీకరించి, సంసారాన్ని నిలబెట్టాల్సి వస్తుంది. అట్లాంటప్పుడు భర్త విశేషమైన సహనాన్నీ, ఓర్పునూ అలవర్చుకోవాలి అనికూడా అనుకోకపోలేదు రామ్మోహన్.

* * *

ఒకరోజు సాయంత్రం అయిదు గంటలకు శాంతి ఆఫీసునుంచి ఇంటికివెళ్లే ప్రయత్నంలో వుండగా రఘునాథ్ నుంచి కబురొచ్చింది. వెంటనే వెళ్లింది. ఆమె మొహంలో ఇంటికివెళ్లే హడావుడీ, బస్సు తప్పిపోతుందేమోనన్న ఆదుర్దా ద్యోతకమవుతున్నాయి. క్లాత్ ఎంపోరియమ్ ముందు వుండే గాజు పేటికలోని బొమ్మలా నిలబడింది శాంతి.

ఆమెకేసి విశ్రాంతిగా చూశాడు రఘునాథ్ సిగిరెట్ పొగను వొదులుతూ. ఆ ఎయిర్ కండిషన్డ్ రూమ్‌లో ఆ పొగ రింగు రింగులుగా తిరుగుతూ ఆమె మొహాన్ని ముట్టడివేసింది.


"కూర్చో."

ఆమె కూర్చుంది గుండుమాదుల మీద కూర్చున్నట్టు.

"నా గదిలోకి వచ్చిన ప్రతిసారీ కూర్చోమని నేను మర్యాదలు చేయవక్కర్లేదు శాంతీ! ఆ

ఆస్టర్‌మిల్క్

తల్లిప్రేమలాగే ప్రియమైనది



ఆస్టర్ మిల్క్—గ్లాక్సో (యు.కె.) వారి పరిశోధనా ఫలితమైన ఉత్పాదన—ప్రపంచమంతటా, తల్లులందరూ విశ్వసించే, పరిపూర్ణమైన పిల్లల ఆహారం.

ఆస్టర్ మిల్క్, పిప్పి పళ్ళు, బాలగ్రహం అనే పిల్లల జబ్బు రాకుండా విటమిన్ 'డి' (ఆస్టెలిన్)తో సమృద్ధి చేయబడి, పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ఆహారం ఆస్టర్ మిల్క్ బలమైన, పటిష్టమైన ఎముకలు, గట్టి పళ్ళు, మంచి కండనూ పెంపొందిస్తుంది.

అందుకే తెలివైన తల్లులు పిల్లల ఆహారం విషయంలో ఏమాత్రం పొరపాటు పడరు వాళ్ళు ఎప్పుడూ నమ్మేది—ఆస్టర్ మిల్క్

ఆస్టర్‌మిల్క్—ప్రపంచంలోని తల్లులంతా విశ్వసిస్తారు.

Interpub GL/1/75 Tel

స్వేచ్ఛా, చనువూ నీకున్నాయి — గదిలో మరెవ్వరూ లేనప్పుడు. ఇంటికి వెళుతున్నావా ?"

"ఊఁ!" అని మూలిగింది శాంతి.

"అర్జంటుగా వెళ్లాలా ?"

"ఉహూఁ!"

"పర్సనల్ అసిస్టెంటుగా వున్నప్పుడు ఆఫీసు వేళల ప్రకారం రాకపోకలు సాగించడం కుదరదు అవునా ?"

అవునన్నట్టు తల ఆడించింది శాంతి.

"వేళకు ఇంటికి పోకపోతే మీ ఆయన ఏమైనా అనుకుంటాడా ? — అనుమానిస్తాడా ?"

లేదన్నట్టు తల వూపింది.

"మా ఆవిడమటుకు వూరుకోదు. సవాలక్ష ప్రశ్నలు వేసి చీల్చి చండాడుతుంది. అంచేత ఏదైనా ప్రోగ్రాం పెట్టుకున్నప్పుడు ప్రీ ప్లాన్డ్‌గా అబద్ధాలు ఆడుతూవుంటాను. ఇవాళ బొంబాయి నుంచి ఓ బిజినెస్ మాన్ వచ్చాడు. బ్లూ మూన్‌లో ఉన్నాడు. వ్యాపార విషయాలు మాట్లాడాలి. అంచేత ఆఫీసు తర్వాత అక్కడకు వెళుతున్నాను. లేట్‌గా వస్తాను అని ఇంతకుముందే ఫోన్ చేశాను. సరే నన్నది. కాబట్టి నువ్వుకూడా ఇకముందు నుంచీ మీ ఆయనతో అలాగే అబద్ధం ఆడి, వేళకు ఇంటికి రానని చెప్పు. అనుమానాలకు ఆస్కారముండదు. ఏమంటావ్ ?"

"ఊఁ!" అంది శాంతి.

"బేగంపేట తెల్సుగా."

"ఆఁ!"

"పబ్లిక్ స్కూలుకు ఎదురుగ్గా ఉన్న రోడ్డులో మన కంపెనీ గెస్టుహౌస్ ఉంది. కచ్చితంగా ఏడు గంటలకు అక్కడకు రా. నే నుంటాను. గేటులో మన నర్సన్న వుంటాడు. వాడు నమ్మకస్తుడు. గొంతుకు వురి పడ్డా గుట్టు బయటికి పొక్కనివ్వడు. ఏమంటావ్ ? వస్తావా ?"

రానని 'ఎలా అంటుంది ? మీట నొక్కితే యంత్రం పని చేయడం ప్రారంభించినట్టు, ఆజ్ఞ జారీ చేస్తే అగ్రిమెంట్ ప్రకారం శిరసావహించ వల్సిందే! భయోత్పాతంతో శరీరమంతా ఆదోరకంగా అయినా, "వస్తాను" అన్నట్టు తల ఆడించింది శాంతి.

"నేరుగా వచ్చినా సరే, ఇంటి కెళ్లివచ్చినా సరే. నువ్వు మాత్రం తప్పకుండా రావాలి — ఏ పరిస్థితుల్లోనైనా. వెయిట్ చేస్తూ వుంటాను." అన్నాడు రఘునాథ్ అధికారికంగా.

ఆ రూమ్‌లోంచి బరువుగా బయటపడింది శాంతి.

21

ఆటోలోనుంచి శాంతి దిగేసరికి ఆరూయాభై అయింది. గేటు దగ్గర నర్సన్న ఆజీలుగా ఉన్నాడు. ఆమెను చూసి పరుగెత్తుకొంటూ వచ్చాడు.

వాతావరణం నిశ్శబ్దంగా ఉంది. సిటీ అలజడీ, రణగొణ ధ్వనులూ ఏమీ లేవు. చుట్టూ విశాలమైన ఖాళీ ప్రదేశం. అక్కడక్కడా పెద్ద పెద్ద చెట్లు. ఆ చెట్ల మధ్య మాత్రం చీకటి తన ఉనికిని తెలియజేస్తోంది. గెస్ట్‌హౌస్ ముందు చిన్న గార్డెన్. మధ్యగా ఫౌంటెన్. మెర్క్యురీ లైట్ కాంతికి

ఆ గార్డెన్‌లోని పువ్వులు బ్లూ లైట్ కాంతిలో వింత శోభను కలిగిస్తున్నాయి. జనసంచారం జాడలు ఎక్కడా లేవు. నైట్‌వాచరు స్వయంపాకంలో నిమగ్నుడై వున్నాడు దూరంగా వున్న తన గదిలో. గెస్ట్‌హౌస్ బిల్డింగ్ చిన్నదైనా, అత్యాధునిక పద్ధతిలో కట్టబడి ఉంది.

ఆమెను లోపలకు తీసుకెళ్లాడు నర్సన్న.

పెద్ద డ్రాయింగ్ హాలు. అంతటా ఎర్రటి కార్పెట్ పరిచివుంది. మధ్యలో రౌండ్ టేబుల్ మీద పూలకుండీ వుంది. రెండువక్కలగా ఖరీదైన, ఫ్యూమ్‌ఫోమ్ సోఫాసెట్లు ఉన్నాయి. ఆ సోఫాసెట్లకు ఎదురుగ్గా రెండు రూమ్లు వున్నాయి. అవి ఎయిర్‌కండిషన్ చేసినవి. హాల్లో రెండుచోట్ల పూర్వపు నవాబుల కాలంనాటి గాజులైట్లు, చాల పెద్దవి వ్రేలాడుతూవున్నాయి. గోడలకు వివిధ రకాల ప్రకృతి దృశ్యాలను చిత్రిస్తున్న తైలవర్ణ చిత్రాలు వున్నాయి.

శ్రీమతీయం!

ఆఫీసులో
పై అధికారి అరుపులు
ఇంట్లో పిల్లల రాగాలాపనలు
రాత్రిపూట
దోమసర్దారుల సంగీతాలు
వీధిలో క్షణం తీరికలేని
యల్లారీశ్వరి గీతాలు
కారుమోతలు
ఏడుస్తూ పుట్టి
ఏడుస్తూ చస్తున్న మనుషుల గోలలు.
సభలలో కవిరాజుల
నినాదాల ఘోషలు
ఉరుములు మెరుపులు.
ఈ అరుపులతో
శ్రుతి కలుపుతున్న
బొంగురుపోయిన
మీ రేడియో కేకలు
మా ఆవిడ ముందు ఏపాటి?
అని నేన్నాని
మా శ్రీమతితో చెబితే
ఇక నా పని సరేసరి!

— పాయసం సుబ్రహ్మణ్యం

సోఫాలో కూర్చుంది శాంతి.

నర్సన్న బయటికెళ్లాడు.

"హల్లో! మై డియర్ డార్లింగ్" అంటూ లోపల గదిలోంచి రఘునాథ్ వచ్చాడు.

లేచి నిలబడింది శాంతి.

"కూర్చో! ఇది మన ప్రయివేట్ హౌస్! యిక్కడకూడా ఆఫీసు మర్యాదలేమిటి? పంక్చ్యువల్‌గా వచ్చావు." అన్నాడు రఘునాథ్ ఆమె పక్కన కూర్చుంటూ.

శోభనంనాటి పెళ్లికొడుకులా తయారైనాడు రఘునాథ్. గ్లాస్కో లాల్చీ వేసుకొని, గ్లాస్కో ధోవతిని లుంగీగా ధరించాడు. 'ఏంజిలియా' లావండర్ 'స్ప్రే' తాలూకు సువాసన కమ్మగా వుంది — పరిసరాల్ని మత్తులో ముంచెత్తుతూ.

"మీ ఆయనతో ఏం అబద్ధంచెప్పి వచ్చావు?"

ఏం అబద్ధం చెబితే ఈయనకు దేనికో! రమ్మన్నప్రకారం వచ్చిందిగదా! అనుకుంది శాంతి.

"సినిమాకు వెళుతున్నానని చెప్పావా? స్నేహితురాలి ఇంటికెళుతున్నానని చెప్పావా ?"

మాట్లాడకుండా బలవంతాన చిరునవ్వు దొర్లించింది శాంతి.

"ఎలావుంది ?"

'ఏమిటి ?' అన్నట్టు బెరుగ్గా చూసింది శాంతి.

"అదే! — ఈ గెస్టుహౌసూ, ఏకాంత ప్రదేశమూ, పరిసరాలూ, నిశ్శబ్దతా—మన కోర్కెలకు కళ్లేలు బిగించి, సడలించేవిగా లేవూ!"

ఆమెకేదో వొంటిమీద పురుగులు ప్రాకుతూన్నట్టుగా వుంది. కాని అంతలోనే యంత్రంలో భాగంలా సర్దుబాటుకావటానికి ప్రయత్నిస్తోంది.

"మల్లెమొగ్గలా ముడుచుకు కూర్చున్నావేం శాంతీ! భయమా ? బిడియమా ?"

రెండూకాదు. బ్రతుకుమీద జుగుప్స. ఈ నీచానికి దిగినందుకు, వ్యక్తిత్వాన్ని ఆర్థికావసరాలకు పోకడ పెట్టినందుకు - తనమీద తనకే అసహ్యం; అనుకుంది శాంతి.

"సుఖంకోసం అన్వేషణ సాగిస్తూ పాకులాడుతూ పోయేకంటే, అది మనల్ని వెదుక్కుంటూ వచ్చినప్పుడు అనుభవించడంలోనే ఎక్కువ ఆనందం వుంటుంది. ఏమంటావ్ ?"

ఏమనేందుకు ఏముంది! డబ్బుతో బజార్లో వస్తువును కొనుక్కున్నట్టు సుఖాన్ని కొనుక్కొనే దానికి అలవాటుపడినవాళ్లు - తమ అనుభవాలకు ఏవేవో రంగులూ, వాసన్లూ పులుముతూవుంటారు అనుకుంది శాంతి.

"శాంతీ!"

"ఊఁ!" అప్పటివరకూ ఎదురుగ్గా గోడమీద పాకుతూన్న ఒక పురుగును కబళించటానికి గజం దూరంలో పొంచివున్న బల్లికేసి చూస్తున్న శాంతి, అతనికేసి తిరిగింది.

"నువ్వు చాల బ్యూటిఫుల్‌గా వున్నావు. నిన్ను అనుభవించే అవకాశం ఈనాటికి నాకు లభించిందంటే, నిజంగా నేను పూర్వజన్మలో చేసుకున్న సుకృతమే!"

మగవాడి పొగడ్తలకు స్త్రీ పొంగిపోయి, వ్యక్తిత్వపు విలువలనే కోల్పోతుందంటారు. ఆ విలువల్ని కోల్పోయే తాను ఇక్కడకు వచ్చింది. అతని పొగడ్తలు తనమీద ఏం పనిచేస్తాయి? అసలు తనని పొగిడే ఆవశ్యకతేముంది? పప్పు రుచిగా వుంటే తెడ్డుకు సన్మానంచేసే తత్వం కాకపోతే, తనని ఆర్థిక ప్రలోభాలకు గురిచేసి, తన అందాన్ని అనుభవాలకు ఆలంబనంగా చేసుకొందామన్న తలంపుతో ఈ నైచ్యానికి ఒడిగడుతూ — యింకా ఈ కృత్రిమనైజం దేనికి ? అనుకుంది శాంతి.

(47 వ పేజీ చూడండి)

ఊహాతీతమైన రంగులు
ఉత్కృష్టమైన డిజైన్లు


50 బ్రౌన్ రంగు ఛాయలు
ఇన్ని వుంటాయని
మీరు ఊహించనే లేరు కదూ.
ఆకర్షణీయమైన
2000 ఛాయలు మరియు
డిజైన్ల శ్రేణి-నేటివరకూ,
ఎవరూ, ఎప్పుడూ, ఎక్కడా
సమకూర్చని విస్తృత శ్రేణిలో
ఇది కేవలం ఒక భాగం మాత్రమే.



123-TEC

డిస్ట్రిబ్యూటర్లు : మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ—520001. మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్, (ప్రైవేట్) లిమిటెడ్, మద్రాసు—600001. మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, 7—3—710 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు—500003.

రిటైల్ షో రూమ్సు : చెట్టినాడ్ బిల్డింగ్స్, 40, మౌంట్ రోడ్డు, మద్రాసు—600006. మధుర ఫాబ్రిక్స్ రిటైల్ షాప్, 7—6—624 రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాద్—500003.



సాయంత్రం అయిదయింది. పూర్తిగా ఎనిమిది గంటలు డ్యూటీ చేసి ఇంటికి దిగ్గా రావడం వలన చాలా బద్ధకంగా, చిరాకుగా ఉంది. అప్పుడే వచ్చిన శ్రీమతి ఉత్తరం నా చిరాకుని పరికాస్త పెంచింది. రిజర్వేషను ఇప్పట్లో దొరికేటట్లు లేదనీ, అదీగాక "కాస్త చల్లబడేవరకు" ప్రయాణం పెట్టుకోవద్దని వాళ్ల వాళ్లు అంటున్నారనీ, ఇలాగయినందుకు క్షమించమనీ సారాంశం. ఈ ఆడాళ్లు ఎప్పుడూ ఇంతే. ఓసారి పుట్టింటికెళ్లిన ఆడది వస్తానన్న రోజుకి తిరిగి రావడం అనేది నేనింతవరకూ కనలేదు. వినలేదు.

నేను ఈ కంపెనీలో చేరి నెలకావస్తోంది. ఇది పేరుకి మైసూరు రాష్ట్రంలో ఉన్నా సరిహద్దు కాబట్టి తెలుగు, అరవం కూడా బాగా వినిపిస్తాయి. గత పదేళ్లుగా "నార్త్ ఇండియా" లో పనిచేసి అనుకోకుండా ఇక్కడికి బదిలీ కావడంతో నెల రోజులు పెళ్లాం పిల్లలకి ఆటవిడుపు ఇచ్చేసి ఒక్కడినీ వచ్చి చేరాను ఇక్కడ. కొత్తగా చేరిన వాళ్ళకి క్వార్టర్సు దొరకడం చాలా కష్టం కాబట్టి దగ్గరున్న ఈ ఊరినుంచి వెళ్లివస్తున్నాను. ఇది పల్లెటూరు అనుకోడానికి వీలు లేదు, పట్నం అనుకోడానికీ లేదు. మా కంపెనీ ధర్మమా అని నాగరికపు హంగులు కొద్ది కొద్దిగా సంతరించుకొంటోందీఊరు. అప్పుడప్పుడు వచ్చే తెలుగు సినిమాలు, అప్పుడప్పుడు తెరిచే అణాలైబ్రరీ కాలక్షేపానికి సరిపోకపోవడంతో ఇబ్బందిగా ఉంటోంది ఉగాది ఉత్సవాలు, శ్రీరామనవమి 'ప్రోగ్రాములు' కూడా అయిపోయాయి మొన్నటితో ఇప్పుడు మా నాయుడుగారి ఎలక్ట్రికల్ షాపులోనే టైము గడుపుకోవలసి వస్తోంది. ఈయనకి మైకు సర్వీసుకూడా ఉంది. ఈ చుట్టుపక్కల జరిగే చాలా ప్రోగ్రాములకి నాయుడిదే కాంట్రాక్టు. సుబ్బులక్ష్మి పాటలు, హిందీ పాపులర్ సాంగ్స్, ఎల్లారీశ్వరి శృంగార గీతాలు – ఇలాంటి రకరకాల రికార్డులు ఉన్నాయి.

మొహం కడుక్కొని బట్టలు మార్చుకుని షాపులోకి వచ్చి కూర్చున్నాను. నాలుగు రికార్డులు విన్నానో లేదో హడావుడిగా నాయుడు వచ్చాడు. వస్తూనే "అయ్యవార్లూ

ఉంగరాలు

కస్తూరి సత్యరామప్రసాద్



అర్జెంటుగా సింగరపల్లె పోవాలి. మా బొమ్మరిది అర్జెంటుపని తగిలిందని లైటింగు పని నాకు అప్పగించి పోయినాడు. మీరు కూడా రాండి. రేపు సెలవేకదా!'' అన్నాడు.

''ఆ ఊరంతా నాకు కొత్త, నాకు తోచే దెట్లాగ?'' అన్నాను.

నాయుడు నవ్వాడు. ''దండిగ కాలక్షేపం అవుతుంది. అక్కడ రథం ఊరేగింపుకి లైటింగు అరణ్యామెంటు అంతా మాదే. మా టెక్నిక్కు చూడగా?'' అన్నాడు.

''రథంఊరేగింపు ఒక్కటే అయితేఎందుకూ దండగ''అంటూ నసిగాను నా అభిప్రాయాన్ని కనిపెట్టేసేడు నాయుడు. ''ఇంకా చాలా ఉన్నాయి' ముఖ్యంగా బాల మురగన్ పార్టీ వాళ్ళ రికార్డింగు డాన్సు హుషారుగా ఉంటుంది. మర్చిపోయినాను, ఆ నీలం పెట్టెలో ఉన్న రికార్డులన్నీ ఇలాగియ్యండి ఈ ప్రోగ్రాముకని పెడిగా అప్పలించులో పెట్టినాను.'' అని రికార్డులు తీసుకున్నాడు.

చాలా కాలంగా రికార్డింగు డాన్సుల గురించి వినడమేగాని ఇప్పటివరకూ చూడడం సాగలేదు మొన్నటి ప్రోగ్రాములలో కూడా కొంచెంలో తప్పిపోయింది. సరదాకి ఈ సంగతి నాయుడితో ఓమారు అన్నాను. బాగానే గుర్తు పెట్టుకున్నాడన్నమాట. మనసులోని ఆసక్తిని బయట పడనీయకుండా నాయుడితోపాటు ప్రయాణానికి సిద్ధమయ్యాను.

బస్సు వచ్చేలోగా ఆ ఊళ్ళోని మిగతా ప్రోగ్రాముల వివరాలు కూడా ఏకరువు పెట్టాడు నాయుడు. స్వామివారి కల్యాణం సందర్భంగా ఆ రోజు అక్కడి టెంటు సినిమాహాల్లో మర్నాడు పొద్దున్నవరకు నాలుగు వేరు వేరు సినిమాలు చూపిస్తారుట. ప్రఖ్యాత సినీనటుడు సుందరకుమార్ కూడా వస్తున్నాడుట. ఇదికాక విల్లుపురం దండపాణి అండ్ పార్టీ వాళ్ళ నాగస్వర కచేరీ, కేరళా వాళ్ల వీధి డాన్సొకటీ కూడా ఉన్నాయట.

వేం ఎక్కిన సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సు లేదంటే పది ఊళ్లలో పదేసి నిమిషాలకి తక్కువ కాకుండా ఆగి రాత్రి ఎనిమిదిన్నరకి సింగార పల్లెలో పడేసింది.

నాయుడికి పలుకుబడి బాగా ఉన్నట్లుంది. ఆ ఊరి చైర్మనుగారు స్వయంగా మాకు ఆతిథ్యం ఇచ్చాడు. ఎంతయినా చోటా రాజకీయ నేత గనుక సందర్భోచితంగా పట్టు వస్త్రాలు ధరించి నామం కూడా దిద్దుకున్నాడు. సింగార పల్లెలోగల పొలిటిక్సు, ఈ సంవత్సరపు పంటల పరిస్థితి (పెదవి విరుపుతో) ఈ రోజు రాబోతున్న సినిమా నటుడి గొప్పతనం, అతగాడిని తీసుకురావడానికి తను పడిన శ్రమ (కళ్లలో మెరుపుతో) సగం కన్నడంలోను, సగం తెలుగులోను వర్ణించాడు. సినిమా యాకరు గురించి మాటాడే సమయంలో అతనికి ఎదురు సన్మానం వెళ్ళాలని గుర్తుకొచ్చి ఉంటుంది, మమ్మల్ని వాళ్ళ అసిస్టెంటువాడికి వప్పజెప్పి ఆయన హడావుడిగా బయటకి వెళ్ళిపోయాడు.

నాయుడు తన లైటింగు ఏర్పాట్లలో పడబోతున్నాడు ''నాయుడుగారూ, నన్నేం చేయమంటారు?'' అన్నాను ముందే చెప్పినానుకదా! ప్రోగ్రాములు దండిగా ఉండాయి. మీకు కావలసిన రికార్డింగు డాన్సు మొదలెటే సరికి శానా లేటవుద్ది. ఇట్లా చేయండి. చైర్మను పేరు చెపితే ఫ్రీగా రిజర్వుడులో చూడచ్చు. మీకు నచ్చిన సినిమా మీకు ఇష్టమైనంత వరకు చూడండి. ఏదో ఒక టైములో మా లైటింగు మాత్రం చూడండి. పదకొండున్నరకు సిన్మాయాక్టరు వస్తాడు.'' పని చేసుకుంటూనే చెప్పుకుపోతున్నాడు నాయుడు. రికార్డింగు డాన్సు విషయంలో అంత బయట పడిపోవడం నాకిష్టంలేక, ''ఆ, రికార్డింగు డాన్సుదేం ఉంది లెండి కొంచెంసేపే చూస్తాను. ఇంక సుందర్‌కుమార్ అంటారా, అతను వస్తాడని నాకు నమ్మకంలేదు. అయినా అతని సినిమాలు చూస్తూనే ఉన్నాం కదా! పైగా మనం అనుకున్నంత అందంగా బయటి ప్రపంచంలో అతడు కనిపించకపోతే అతనిమీద మనకి గ్లామరుపోయే ప్రమాదం ఉందికదా!'' అంటూ పందిళ్ళవైపుకి నడిచాను.

నాదస్వర కచేరి జరుగుతోంది ఒకమూల. "రామభక్తి సామ్రాజ్యం" అనే కృతిని వాయిస్తున్నారు. వాళ్ళ మెడల్లోని మెడల్సు వాళ్ళ గత వైభవానికి చిహ్నంగా మెరుస్తున్నాయి. పాట శ్రావ్యంగానే ఉంది గాని వాళ్ళలో ఎక్కువగా హుషారు కనిపించడం లేదు. అక్కడ పట్టుమని పదిమందైనా లేకపోతే కళాకారులకి ఉత్సాహం ఎల్లా గుంటుంది? ఉన్న కొద్ది మంది మాత్రం తన్మయత్వంతో తలలు ఊపుతున్నారు. ఈ రకం 'పాత చింతకాయ పచ్చడి' సంగీతాన్ని ఆదరించే ఇలాంటి వాళ్ళు ఇకముందు ముందు అసలే ఉండకపోవచ్చు.

మొదటి ఆట వదిలి పెట్టేశాడు లాగుంది, సినిమాహాలు వైపునుంచి 'నమో వెంకటేశా' పాట వినిపిస్తోంది. ఇప్పుడు చూపబోయే



సంబరాలు

సినిమా 'భామావిజయం' నేను ఇదివరకు చూసిందే. తరవాతది ఏదో డబ్బింగు చిత్రం. తెల్లవారు జామున మూడింటికి దేవదాసు సినిమా ఉంది. తెల్లవారేలోగా అన్ని సినిమాలనీ చూపించేయాలనే ఆదుర్దాతో ఇంటర్వెల్ కూడా లేకుండా చేస్తున్నాడుట. హాలుకి ప్రక్కన ఉన్న తడికలకొట్లో అరకప్పు టీ తాగి లోపలికి వెళ్లాను అప్పటికే సినిమా మొదలయిపోయిందిట. చైర్మనుగారి పేరు చెప్పి 'రిజర్వుడు'లో కూర్చున్నాను. రిజర్వుడు అంటే ఏంలేదు. ఈ టూ రింగు టాకీసులోని పెర్మనెంటు చప్టా అది. చూడడానికి బాగుండకపోయినా ఒకరకంగా ఇదే నయం అనిపించింది. ఎందుకంటే దీనివలన నల్లుల బాధ ఉండడానికి ఆస్కారం లేదు. స్థిమితంగా సర్దుకుని సినిమా చూడడంలో నిమగ్నుడనయాను. ఒక పావుగంట ఆట అయిందో లేదో 'భూపతి జంపితిన్' అనే పద్యం దగ్గరకి వచ్చేసింది సినిమా. ఇదేమిటి, సినిమా ఇప్పుడిప్పుడే గదా మొదలయింది, అప్పుడే అయిపోతోందేమో అనుకొంటూంటే క్రింది తరగతి ప్రేక్షకులలో గగ్గోలు మొదలయింది. (రీలు తల్లక్రిందులు అయిన కారణంగా) ఈలలు; కేకలు, తిట్లు ఎక్కువ కాసాగాయి. కొందరు బెంచీల మీద నిలబడి బొమ్మలు కనిపించకుండా చేతులు అడ్డం పెట్టసాగారు. దాంతో ఆపరేటరు మరీ గాభరా పడి పోయాడేమో, శుభం కూడా చూపించేసి, సినిమాని మళ్లీ మొదటికి తీసుకొచ్చాడు. ఈ విధంగా సినిమాని అరగంట చూసేసరికి "కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్" అనేపాట గుర్తుకొచ్చింది. తెల్లవారు జామున మూడు గంటలకి చూపించే దేవదాసు సినిమాలో ఈ పాటని వినడమే కాకుండా, అదే చిత్రాన్ని కామెడీగా చూసే సదవకాశం కూడా లేకపోలేదనిపించింది. వాచీ చూసుకున్నాను పదకొండున్నరయింది. ఈ పాటికి రికార్డింగు డాన్సు మొదలు పెట్టి ఉంటారు. ఈ సినిమా చూసినంత మేరకి చాలా వినోదంగానే ఉందనుకొంటూ బయటకి వచ్చాను.

ఏ ప్రోగ్రాముకీ లేని జనం ఉన్నారు రికార్డింగు డాన్సు దగ్గర. అప్పుడే మొదలు పెట్టారుట. జోరుగా నడుస్తోంది. మా వూళ్లోని ముఖాలు చాలా కనిపించాయి అక్కడ. పలకరించడానికి సమయం, సందర్భం కాదు కాబట్టి, ఏమీ ఎరగనట్లుగా దృష్టి డాన్సులమీదనే సారించాను.

"బాబీ" లోని "నామాంగూఁ సోనా చాందీ" రికార్డు మొదలయింది. దానికి అనుగుణంగా ఒక జంట 'నృత్యం' మొదలెట్టింది. ఆ పాట సినిమాలో ఒక బృందగానం. దానికి ఈ శృంగారపు నృత్యానికీ ఏం సంబంధమో అర్థం కాలేదు నాకు. నడుం ఆధారంగా ముందు వెనకలకీ, కుడి ఎడమలకీ ఒకళ్లనొకళ్లు అంటుకోవడం తప్పించి వాళ్లు వేరే చేస్తున్నది ఏమీలేదు. పాట అయిపోయినా వాళ్లు బల్లలు దిగలేదు ఒక ఫోటోగ్రాఫరు వచ్చి వాళ్ల భంగిమని 'క్లిక్' మనిపించాక బల్ల దిగారు. నేను ఒక ప్రక్కనుండి చూస్తున్నాను గనుక, నా ప్రక్కనుండే వాళ్లు లోపలికి వెళ్లారు. ఇద్దరి ముఖాలమీద అరంగుళం దళసరి వెల్లకోటింగులు కనిపించాయి. ఈ మేకప్పు లేకపోతేనే వాళ్ళు చూడ్డానికి కొంచెం బాగుండేవారేమో అనిపించింది.

ఈలోగా మరో జంట వచ్చింది. ఇందాకటి వాళ్లకంటే కొంత నీట్లేనయం అన్నట్లున్నారు వీళ్ళు. "హీరోయిను" పరికిణీ, జాకెట్టు మాత్రం వేసుకుంది. వేస్తున్న పాట "వెంగావి రంగుచీర కట్టుకున్నచిన్నది" తరువాత రెండుమూడు తమిళ యుగళ గీతాలు వినిపించారు, "పురజనుల కోరిక పై" నాలుగు ఎల్లారీశ్వరి పాటలు కూడా ఈ ప్రోగ్రాముకి హైలెట్‌గా చోటుచేసుకున్నాయి.

చూసి చూసి నాకు విసుగొచ్చింది. పోనీ సినిమా హీరో సుందర కుమార్‌ని చూసి ఆ తరువాత సినిమాకి రావచ్చు అని పందిరి వైపునడుస్తోంటే ఎవర్నో కొందరు ఆడవాళ్ళు రికార్డింగు డాన్సువాళ్ళనీ, వాళ్లని రప్పించిన ఆర్గనైజర్లని తిట్టుకోవడం వినిపించింది.

పన్నెండయినా సుందర్‌కుమార్ రాకపోవడంతో ప్రజల్లో నిరాశ, నిస్పృహ పెరిగిపోసాగాయి. చైర్మనుగారి అసిస్టెంటుని సంగతేమిటని అడిగాను. సుందర్‌కుమార్ ఈ రోజు అసలు రావడంలేదనీ, రెండువందల మైళ్ల అవతల (మితిమీరి తాగిన కారణంగా) స్పృహలేకుండా పడి ఉన్నాడనీ చెపుతూ, ఈ సంగతి వేరే కార్యక్రమాన్ని ఏర్పాటుచేసే

డాక్టర్లు చెబుతున్నారు, 3 నెలలు దాటినప్పటినుంచి పాలు మాత్రమే చాలవు. ఆరోగ్యకరమైన రక్తానికి తగినంత ఐరన్ కలిగిన ఘన ఆహారం మీ బిడ్డకు అవసరం.




మీ పెరిగే బిడ్డకు ఫారెక్స్ ఏమి సమకూర్చుతుందో చూడండి :

- ఆరోగ్యకరమైన రక్తము మరియు సత్తువకు తగినంత ఐరన్.
- బలమైన పళ్ళు మరియు ఎముకలకు కాల్షియమ్ మరియు విటమిన్ డి₂.
- త్వరితమైన పెరుగుదలకు తోడ్పడే తేలికగా జీర్ణము కాగలిగిన ప్రొటీన్.
- అతని వయస్సు మరియు మారుతూ ఉండే అవసరాలకు అనుగుణ్యంగా తగినంత శక్తి.

మీ బిడ్డ పెరుగుదలకు అనుగుణ్యంగా ఫారెక్స్ అవసరం

మీ బిడ్డ వయస్సు	ఫారెక్స్ ఎంత కావాలి
3—6 మాసాలు	1—2 టీ చెంచాలు రోజుకు రెండు సార్లు
6—9 మాసాలు	3—4 టీ చెంచాలు రోజుకు మూడు సార్లు
9 మాసాలు— 3 సంవత్సరాలు	4—6 టీ చెంచాలు రోజుకు నాలుగు సార్లు



ఫారెక్స్

3 నెలలు దాటినప్పటినుంచి సంపూర్ణమైన పెరుగుదలకు మీ బిడ్డయొక్క మొట్టమొదటి ఘన ఆహారం.

గ్లాక్సో

CMGF 47-234-76

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు-17.

1975-76 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేని పుష్ప పేరు లేదా అక్షరంపేరు వ్రాసి జాతకం తెల్పండి 12 నెలలకు మీ జీవిత ఫలితాలు రు 5/— లకే (Rs. 5/- only)

"DESTROYER"

డిస్ట్రాయర్ అనవసరమైన వెంట్రుకలను తెలివిషంతో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది. వెల బుడ్డి 1కి రు. 3 లు పోస్టేజిఅదనం. పూర్తి కోర్సు 3 బుడ్లు రు. 8—00

"Correspondent in English"
UNITED COMMERCIAL CO,
(A. M. W. 12/75)
Beat No. 32, Flat Door 3884x
Ambala Cantt 133001 (N. I.)

మీకు సంతానం లేదా ?



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతానవంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ, పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, శివాలయం వీధి,
తెనాలి - 2.

సంబరాలు

వరకు ఎవరితోనూ గట్టిగా అనవద్దని నాతో నెమ్మదిగా అన్నాడు.

అయినా ఈ సంగతి చూచాయగా కొందరికి తెలిసినట్లుంది. చైర్మనుగారంటే గిట్టని కొందరు "ఈ చైర్మను పని అయింది, సినిమా యాక్టరుని తీసుకొచ్చి వెలిగిపోదామనుకున్నాడు" అనుకుంటున్నారు. ఈలోగా పదిమంది జనంతో ఒక నల్లకారు వచ్చింది. ఎవడో గడుగ్గాయ అది సుందర్‌కుమార్ కారే అన్నాడు. దాంతో చాలమంది జనం విరగబడి కారు దగ్గరికి పరుగెత్తుతున్నారు. నాకు ఇంకా ఆశ్చర్యం అనిపించిందేమిటంటే ఇందాక రికార్డింగు డాన్సు వాళ్ళని తిట్టిన ఇద్దరు ముగ్గురు సంసార స్త్రీలు కూడా ఆ పరుగులెత్తుతున్న వాళ్ళలో ఉండడం. అయినా, ఇలా పదిమందితోపాటు కారులో ఇరుక్కుని రావలసిన అగత్యం సినిమా యాక్టర్లకి పట్టదనే చిన్నవిషయం ఈ హడావుడి పడుతున్న వాళ్ళలో ఒకళ్ళకీ తట్టినట్లు తోచలేదు. నలుగురు వాలంటీర్లు వచ్చి సుందర్‌కుమార్ ప్రోగ్రాం కేన్సిలయినట్లు చెప్పడంతో తిట్టుకుంటూ చెల్లాచెదరయిపోయారు జనం.

రథం గుడి నుంచి రచ్చబండ వరకూ లైటింగుతో వెళ్ళి, తిరిగి గుడి వద్దకు వచ్చేసరికి తెల్లారిపోతుందట. ఎందుకంటే వీధి లైట్లు నుంచి కనెక్షన్ రథానికి ఇచ్చుకోవాలి జాగ్రత్తగా. అంత స్థిమితంగా రథంతోపాటు వెళ్ళే ఓపిక లేకపోవడంతో రాత్రంతా సినిమా హాల్లోనే కునికిపాట్లు పడవచ్చులే అనుకుని సినిమా హాల్లోకి మళ్ళీ దూరాను.

* * *

ఆఖరి సినిమా అయిపోయి, నేను ఇవతలికి వచ్చేసరికి అరున్నరయిపోయింది. నాయుడుగారుకూడా అన్నీ సర్దుకుని తిరుగు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నాడు. రాత్రంతా సరిగా నిద్ర లేకపోవడంతో చాలా అలసటగా ఉంది. అలాగే కాఫీ తాగేసి ఏడు గంటలకి బస్సులో కూర్చున్నాము.

బస్సు బయలుదేరుతోందనగా ఒక కుటుంబం చాలా పెద్ద సామానుతో ఎక్కింది. వాళ్ళని ఎక్కడో మునుపు చూసినట్లుగా అనిపించి కాళ్ళవేపు తేరిపార చూస్తోంటే

త్వరలో ప్రారంభం

మనుగడలో మలుపులు

కొత్త సీరియల్

నాయుడు రహస్యంగా "అయ్యవార్లూ రాత్రి రికార్డింగు డాన్సు చేసిన అమ్మాయి అంత బాగుందా?" అన్నాడు వేళాకోళంగా. బిత్తరపోయాను. మళ్ళీ జాగ్రత్తగా చూశాను. రాత్రి వేసుకున్న బాపతు పౌడరు కొద్దిగా మొహానికి అంటుకుని ఉండకపోతే ఆమెను గుర్తుపట్టడం చాలా కష్టం అయి ఉండేది. రాత్రి వంటిమీద తిన్నగా బట్టలులేని మనిషే ఇప్పుడు మెడలో నల్లపూసలు, పసుపుతాడు వేసుకుని (చీర కూడా చుట్టుకుని) ఒడిలో పిల్లాడిని కూర్చోబెట్టుకున్న మనిషని ఎల్లా గనుకోగలను ?

నా ఆలోచనలు నాయుడు గ్రహించినట్లున్నాడు బాగా. "మీకు నమ్మకం కలగడం శానా కష్టం. వాళ్ళు నాకు బాగా తెలుసు. ఎందుకంటే వాళ్ళు ప్రోగ్రాములిచ్చే శానా చోట్ల లైటింగు మేమే ఎస్తాము" అంటూ, "ఆ ప్రోగ్రాం వాళ్ళంతా ఒకే కుటుంబం వాళ్ళు. ఆమె పక్కన కూర్చున్నాయన ఆమె భర్త. చివార్న కూర్చున్న ముసలాయన ఈ ప్రోగ్రాములని ఆర్గనైజ్ చేస్తాడు. ఒకప్పుడు ఆయన సన్నాయి బాగా వాయించేవాడు. ఇప్పుడు సన్నాయి ప్రోగ్రాముకి నూరు రూపాయల కంటే ఎక్కువ ఇచ్చేటట్లేదు. రికార్డింగు డాన్సు కయితే మున్నూరు (మూడువందలు) ఇస్తారు. రోజులు మారుతుండాయి. మారుతుండే రోజుల్తో ఈ విధంగా వాళ్ళు రాజీ పడుతుండారు" అంటూ చెప్పుకొచ్చాడు.

* * *

రాత్రి జరిగిన సంఘటనలన్నీ ఒక్కొక్కటిగా గుర్తుకొచ్చాయి. పైకి తిటినా ఇటువంటి ప్రోగ్రాముల మీద మనసు పడుతూ పరోక్షంగా ఇటువంటి కుప్పిగంతుల్ని ప్రోత్సహించే మన కుసంస్కారం ముందు పొట్ట పోసుకోవడానికి వీళ్ళు చేస్తున్న జుగుప్సాకరమైన ఈ డాన్సుల్లోని ఏహ్యత ఏపాటిది?

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0

మీరు పండించే ప్రతి పైరుకు వేయదగిన మంచి రసాయనిక ఎరువు. ఎందుచేత?

అన్ని పైరులకు అవసరమైన ముఖ్య పోషక పదార్థాలు నత్రజని, భాస్వరామ్లములు సమ పాళ్లలో అత్యధికంగా వున్నందు మూలాన!



గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0లో నత్రజని, భాస్వరామ్లము ఎక్కువగా వున్నాయి. అంతే 100 కిలోల ఎరువులో మొత్తం 56 కిలోల పోషక పదార్థాలున్నాయి. అందుచేత ఎకరా భూమిలో వేయవలసిన గ్రోమోర్ ఎరువుల మోతాదు మామూలు ఎరువులకంటే తక్కువ.

గ్రోమోర్ 28-28-0 వరి, గోధుమ, చెఱకు, నూనె గింజలు, చిరు ధాన్యాలు, మిరప, కూరగాయలు మరియు అన్ని పైరులకు వేయుటకు అనువైన, పోషక పదార్థాలు ఎక్కువ నిష్పత్తిలో లభించేయు కాంప్లెక్సు ఎరువు. ఇంతెందుకు — గ్రోమోర్ 28-28-0 వేసి ప్రతి పైరు నుంచి ఎక్కువ పంట దిగుబడి పొందవచ్చు.

దీనిలోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి పైరుకు కావలసిన నత్రజని వృథాపోకుండా పైరు తీసుకుంటుంది. భాస్వరామ్లం నీటిలో కరుగుట వలన తొందరగా, తేలికగా మొక్కలు గ్రహించ గలవు. ఈ విధంగా ముఖ్యమైన రెండు పోషక పదార్థాలు వృథాకాకుండా సకాలంలో లభించడంతో మీ పైరు ధృడమైన వ్రేళ్లతో ఏపుగా పెరుగుతుంది.

గ్రోమోర్ యూరియా అమోనియం ఫాస్ఫేట్ 28-28-0 చిన్న చిన్న గుళ్లగా వుంటుంది. అందుచేత పొలం అంతటా సమానంగా చల్లి మంచి ఫలితం పొందవచ్చు.





చేనుకు
చేవ,
రైతుకు
రొక్కం —
గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు ఈ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-500 003

AIYARS-CF. 427 TL

దేవి పిల్స్ REGD.
(వాడండి ముఖ్యంగా అలస్యమైన,
క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన,
లేక ఆగిపోయినబహిష్టకు
ప్రసూతిలోను ఆరోగ్యమును పట్టపహిని కలిగించును
SEALED PACKING: 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

వెలువడినవి నవలలు

కోరిక	అచ్యుతవల్లి	7-50
కళ్యాణఘడియ	పింజమూరిలక్ష్మి	7-50
మాకేలోకం	కె. మురళీకృష్ణ	6-50
వెలుతురు-చీకటి	..	7-50

ఇంకా
మాలతీచందూర్
వంటలు-పిండివంటలు 16-00
ఎం. జయలక్ష్మి
వంటలు-వార్పులు 6-00
పైపుస్తకాలలో ఏరెంటికి M.O. పంపినా పోస్టేజి ఉచితం.
క్వాలిటీ పబ్లిషర్స్
విజయవాడ-520002.

70 సం॥గా దేశ ఖ్యాతిగాంచిన
నారసింహ లేహ్యము
సాలామిశ్రీ, సఫేదామిశ్రీ, రజితము, కుంకుమపువ్వు, మొ. అనేక వస్తు సముదాయము అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, విక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది.
1 డబ్బా ఖరీదు రు. 6.75 పోస్టేజి అదనము.
పి. శి. ఏ. అండ్ కో.,
పెరిదేపి, ప్రకాశం జిల్లా.
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము.
ఏజన్సీలు ఇవ్వబడును.

హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

గవర్నర్ మంచి సలహా

గవర్నర్ శ్రీ ఓబుల్‌రెడ్డి నవంబర్ 8 వతేదీన క్షయ, రొమ్ము వ్యాధులకు సంబంధించిన 30వ జాతీయ మహాసభను ప్రారంభిస్తూ, మందులలో కల్తీ చేసేవారు మరణ శిక్షకు అర్హులనడం ప్రశంసనీయంగా వుంది. కల్తీమందుల విషయంలో జాగ్రత్త వుండాలని వైద్యులను, ప్రజలను హెచ్చరించారు ఆయన. కల్తీమందులు అమ్మడం ఎంత పాపం! కొన్నేళ్ళక్రితం ఆస్పత్రులలో బోరిక్ పౌడరుకు మారుగా సున్నం రాసుకొన్న రోగులు ఎంత బాధపడినదీ కళ్ళారా చూచిన వారలు హైదరాబాద్‌లో ఇంకా వున్నారనుకుంటాను. నిజానికి ఇలాటి ఘోరపాపాలు చేసిన వారికి—అసలు ఇలాటి మందులను సరఫరా చేసి, చేసేవారికి—ఏమి శిక్ష విధించినా తక్కువే.

ఆంధ్రధాతు కథాసాగరం

స్వామి వివేకానంద విద్యాసమితి తెలుగు కళాశాలవారు నిజంగా గొప్పపనితలపెట్టారు. నవంబరు 6వ తేదీ సాయంకాలం 5—00 గంటల శుభ ముహూర్తాన ఆ పనిని ప్రారంభించారు కూడా... న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి అధ్యక్షతన, సాహిత్యంలో చేయివాసిన్నప్ప డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ప్రారంభోత్సవము జరిపారు. ఇది "ఆంధ్ర ధాతు కథాసాగరము" అనే నూతన భాషా పరిశోధన ప్రణాళిక. (1) ధాతుకథలు, శబ్దపల్లవములు, ధాతు నిఘంటువులు, ఈ ప్రణాళికపరిధిలోకి వస్తాయి. ధాతు కుటుంబమంతా దీనిప్రమేయమే. (2) ధాతువులు అన్నప్పుడు తత్సమ, తద్భవ దేశ, అన్యదేశ్యధాతువులుగా గ్రహించబడుతాయి. అనేక రూపాలతో వచ్చిన సంస్కృత ధాతువులు— అంటే ఉపకృతి, సంస్కృతి, పరిణతి భేదాలతో ఏర్పడడం వివరించడం అని తెలుగుభాషలో వ్యవహృతమయ్యేటప్పుడు సంభవించే అర్థభేదాలు చెప్పడం (ఉదా— నివారించు— ఆలోచించు, దుఃఖించు, సంస్కృత ధాతువులు ఇతర ఆర్య భాషలలో వ్యవహృతమైనప్పుడు కలిగిన మార్పుల వివరణ, ఈ ప్రయత్నంలో తెలుగుకు ఇతర భాషలతో గల పోలికలను వివరించి భారతజాతి, సమైక్యానికి తోడ్పడడం (3) తెలుగు ధాతువుల ఉర్పులో కన్నడ తమిళ మళయాళాది సజాతీయభాషల రూపాలను, అర్థాలను తెలపడం (4) శైవ వైష్ణవాది మతాల ప్రాబల్యంతో తెలుగులో ప్రవేశించిన ధాతురూపార్థాలు వివరించడం, (5) రాజకీయ సంబంధంతో తెలుగులో ప్రవేశించిన పర్షియన్, ఉర్దూ, ఆంగ్ల, ఫ్రెంచ్ మొదలైన భాషల ధాతురూపార్థాదులను వ్యాఖ్యానించడం (6) ప్రాచీన శాసనాల ధాతు రూపాలను వివరించడం, (7) ఆధునిక వ్యవహార భాషలోను, జానపద భాషలోను ధాతువులను, శబ్దపల్లవాలను యథాసంభవంగా గ్రహించడం, ఈ ప్రణాళిక ముఖ్యోద్దేశ్యాలు. (8) ధాత్వర్థపరిణామం, కృదంతరూపతదర్థ పరిణామం, శబ్దపల్లవార్థ పరిణామ విభేదాలు వివరించబడు తుంది. దీనికి వీరు ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ వర్బల్‌రూట్స్" అనే నామకరణం చేశారు. ఈ ప్రారంభోత్సవంలో శ్రీ అల్లాడి కుప్పుస్వామి తొలిసారిగా తెలుగులో మాట్లాడుతూ, భారతీయులు ప్రతి విషయంలోను మూలంచూడాలని కోరే స్వభావం గలవారు గనుక తెన్గుధాతువులవల్ల మూలానికి వెళ్ళడం సముచితమన్నారు. "గణితంలాగే వ్యాకరణమంటే కూడా కొందరికి భయం, కొందరికి నవ్వులాట. ఉక్కిరిబిక్కిరి చేయువారు గలవారు గనుక ఈ సాగరం దాటగలరు" అన్నారు డాక్టర్ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతూ "ప్రతిదానికీ క్రియ ముఖ్యమయినట్టే భాషకూ క్రియ ముఖ్యం. కనుక దాని కథ మనకు తెలియాలి. నేడు వివిధ భాషల సంపర్కంతో కొత్త కొన్ని క్రియారూపాలు—ప్రిసైడ్— అధ్యక్షించెను, ఓట్లు—జీపించెను—వంటివి కూడా పరిశీలనార్హాలు ఉన్నారు. పండితులు ప్రయోగాన్ని అనుసరించి పోవలసినదేకాని, కట్టునేస్తే భాష ఆగదని ఆయన హెచ్చరించారు. శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ప్రసంగిస్తూ, భాషప్రవాహిని గనుక ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల వ్యవహారము తీసుకోవాలన్నారు. ఆచార్య లక్ష్మీరంజనం ప్రణాళిక ఉద్దేశాలు వివరించారు. ప్రణాళిక చేర్మెన్ వె. నారాయణ కృష్ణశర్మ నివేదిక చదివారు. శ్రీ ఎస్. ఎల్. నరసింహం గ్రహించనున్న ఆకరాలు—గ్రంథాలు—వివరించారు. ప్రారంభంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం స్వాగతం చెప్పారు.

శ్రీమతి శతపది హెచ్చరిక

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీశతపథి నవంబర్ 8వ తేదీన సరోజినీనగర్‌లో విద్యార్థినుల మహాసభను ప్రారంభిస్తూ, మహిళలలో విద్యావ్యాప్తి జరుగకపోతే దేశభవిష్యత్తు కుంటుపడగలదని హెచ్చరించారు. మహిళా విద్యావ్యాప్తికి శ్రద్ధాపూర్వకమైన కార్యక్రమం లేకపోతే సంఘంలో మహిళల ప్రతిపత్తి గురించి, వారి పాత్రను గురించి చెప్పేకబుర్లన్నీ నిరర్థకమని ఆమె నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా మూడు గోష్ఠులు జరిగాయి. ఉదయం జిల్లా జడ్జి శ్రీమతి మంగళాంబ విద్యావ్యాప్తి సరోజినీనాయుడు వనితా మహావిద్యాలయం ప్రిన్సిపాలు శ్రీమతి నెరోగీ, సాయంకాలం సమావేశ గోష్ఠికి శ్రీమతి వనజా అయ్యంగార్ అధ్యక్షత వహించారు. మహిళలకు సంబంధించిన వివిధ విషయాలపై అన్ని రంగాలకు సంబంధించిన విదుషీమణులు వ్యాసాలు చదివారు.

ఉపశ్రుతి :—

"లంచగొండి తనమన్నది ఒక మహావృక్షం. దాని కొమ్మలు, రెమ్మలు, విస్తరించనిచోటంటూ లేదు అని బ్యూరోనా అనే తత్త్వవేత్త అన్నారండి!" అన్నారు నాతో ఒక ప్రజానాయకుడు. "అయ్యా! ఇది విచిత్రమైన వృక్షం కృష్ణ భగవానుడు అన్నట్టు ఊర్ధ్వమూలం అధశ్శాఖం" అన్నాను పరధ్యానంగా.


డిపీస్ ఆనందానికి అతిముఖ్యం
అమ్మయ్య, ఎట్లాగైతేనేం, యింటికి విందు భోజనానికి రావడానికి బాస్ ఒప్పుకున్నారనుకోండి...అయితే వచ్చిన చిక్కల్లా యిప్పుడేం చెయ్యాలా అన్న సందిగ్ధావస్థలో పడ్డారు మీరు. అవునా!
నానారకాల వంటకాలు విందుకు సమకూర్చారనుకోండి. అది మరీ పిచ్చల విడిగా ఖర్చు పెట్టినట్లు కనిపించవచ్చు. అలా కాకుండా కాస్త సంసార పక్షంగా విందు అమర్చారనుకోండి—అది పిసినిగొట్టుతనం అనిపించవచ్చు. మరి మీరు చిక్కులోనే పడ్డారు.
ఫరవా లేదు లెండి. బాస్‌లో ఉషారు పుట్టించేందుకు డిపీస్ లైమ్ జ్యూస్ కార్డియల్ యివ్వండి. వారి శ్రీమతి కోసం అంటారా? రుచి గలిగిన డిపీస్ పళ్ళ రసాలు రకరకాలు ఉండనే ఉన్నాయి—టొమాటో, అనాస, ఆరెంజ్, మామిడి.
విందును, అప్పటికప్పుడు వడ్డించేందుకు వీలైన డిపీస్ టొమాటో సూప్ లేదా డిపీస్ స్వీట్ కార్న్‌తో తయారైన సూప్ వడ్డనతో మొదలు పెట్టండి. చిటికెలో తయారు చేయవచ్చు వాటిని.
మీరు వండేటప్పుడు డిపీస్ వర్సెస్టర్‌షైర్‌సాస్ గనక కొంచెం తగిలిస్తే వంటకాలు మరింత రుచిగా తయారవుతాయి. వానిని టొమాటో కేచప్ లేక 8 టు 8 సాస్ కలిపి వడ్డిస్తే మరింత రుచి.
డిపీస్ ఫ్రూట్స్ మరియు జెల్లీస్‌తో రుచిలో మంచి తేడాగల ఆహారపదార్థాలను తయారు చేయవచ్చు. లోపలి భాగాలను అలాగే వుంచి ఆరెంజ్ పెచ్చులు తీసి వేయండి. ఆ ముక్కలను డిపీస్ ఆరెంజ్ జెల్లీతో కలపండి వానిపై క్రీమ్ వేయండి. అప్పైన వడ్డించండి. ఎంతో సరదాగా, పసందైన విందుకు అది ఉత్తేజకరమైన ముగింపే మరి!
Dipy's
TOMATO SOUP
SWEET CORN
TOMATO KETCHUP
LIME JUICE CORDIAL
WORCESTERSHIRE SAUCE
ORANGE JELLY CRYSTALS
HERBERTSONS LIMITED
డిపీస్ సమకూర్చే రకరకాల ఆహారపదార్థాలను వాడండి—వాని రుచిని మర్చిపోలేరింక
Dipy's
LIVE HAPPY FOODS
Interpub/HL/8/75 Tel

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

యు. విజయవాడ

నా వయసు 17 సం.లు స్తనములు పెరుగుట లేదు. టి. బి. గ్లేడ్స్ ఉన్నాయి. మందులు వాడుతున్నాను. మీరు చెప్పే మందులు, ఈ మందులు కలిపి వాడవచ్చా ?

క్షయ వలన వ్యాధిగ్రస్తులయినవారు శారీరక క్షీణతతో బాధ పడతారని అందరికీ తెలిసిన విషయమే కదా ! క్షయరోగంవల్ల "గ్లాండ్స్" వాచినా క్షయ రోగ లక్షణాలన్నీ ఈ రోగులలో ఉండవచ్చు.

తత్ఫలితంగా మీకు శరీరావయవాలు పెరగటానికి అవకాశం చాలా తక్కువ.

రోగ చికిత్సకై, వారానికి రెండుసార్లు "స్ట్రెప్టోమైసిన్" ఇంజక్షన్లు, ప్రతిరోజూ 400 మిల్లీగ్రాముల ఐసోనెక్స్ మాత్రలు (1 మాత్ర—100 మి.గ్రా. 4 మాత్రలు కలిపి ఒకేసారి. రోజుకి ఒక పూట మాత్రమే) వాడితే తప్పక గుణం కనబడుతుంది ఎవరు చెప్పినా రోగం, లక్షణాలు ఒకటేగనుక, వాడకంలో తప్పులుగాని, అవాంతరాలుగాని రావు.

బి. ఎం. ఎస్. ఆర్. హైదరాబాద్

నా వయసు 30 సం.లు 4 సం.ల క్రితం చెవిలో చీము వచ్చినది. శుభ్రము చేసి మందు వేసినారు. 2 సం.ల క్రితం "పోర్కు"లతో టెస్టుచేసి "కండక్టివ్ హియరింగ్‌లాస్ట్" అని తేల్చారు. క్రొత్తగా రింగింగ్‌సౌండ్ ప్రారంభమైంది.

ఆపరేషన్ లేకుండా చెవి బాగుపడే అవకాశముందా?

"కండక్టివ్ హియరింగ్ డిఫెక్ట్" (అంటె శబ్ద తరంగాలు—పయనించే మార్గంలో ఏదో అవరోధం ఉండటం అని అర్థం) ఉన్నప్పుడు శస్త్ర చికిత్స ద్వారా కొద్దిగానైనా బాగుపడే అవకాశం ఉన్నది. ఈ రోగం మందుల వాడకంవల్ల తగ్గే అవకాశంలేదు.

'రింగింగ్' శబ్దం వినబడటం ఈ రోగంవల్లనేర్పడిన మరొక లక్షణం మాత్రమే !


వి. గిద్దలూరు

మాబాబు వయసు ఒకటిన్నర సం.లు. గతసంవత్సరంగా మలబద్ధకం ఉంటున్నది. మలవిసర్జన సమయంలో ముక్కుతూ ఏడుస్తాడు. ముఖం యెర్రబడుతుంది.

ఒకటిన్నర సం.ల వయసుగల మీ బాబుకి ఇరేచనంసరిగా అవకపోవటం, ఆహారంలో కొన్నిలోపాలను తెలియ జేస్తుంది. ఆహారంలోని నీరు, గరుకుతనం గల పదార్థాలు మొదలయినవి లోపించినప్పుడు, శరీరంలోని పెద్దప్రేవులలో కొన్ని మార్పులు, రోగాలు ఉన్నప్పుడు ఇలా చిన్న పిల్లలలో మలబద్ధకం రావటం కారణమని తెలియ జేస్తుంది.

మీబాబుకివయసు ఇంకా ఒకటిన్నర సం.లేకాబట్టే


విటమిన్లు మరియు ఖనిజములు
మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము



వారికి తగినన్ని లభిస్తున్నాయా?

అవి లభించకపోతే, వారికి ప్రతి రోజూ విమ్‌గ్రాన్ బిళ్ళ యివ్వండి. రోజంతా మీ కుటుంబంలోని వారందరినీ ఉత్సాహంగా, శక్తివంతంగా ఉంచేందుకు విటమిన్లు, ఖనిజ పదార్థాలుగల విమ్‌గ్రాన్ వాడండి.

విమ్‌గ్రాన్®
వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు



SQUIBB®
SARABHAI CHEMICALS LTD.

® ఇ.ఆర్. స్క్విబ్ అండ్ సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుడు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi-SC-2A/75

పాలు, కొద్దిగా అన్నంమాత్రమే ఆహారంగా ఇవ్వటం జరుగుతున్నదని నాలంచనా ఆహారంలో ఆకుకూరలు గాని, పండ్లుగాని ఎక్కువగా వాడండి. విరేచనాలకి తరుచునా మందులు వాడటం అంత మంచిదికాదు.

ఎ వి. – విడుబోలు

గుండె జబ్బు లక్షణాలేమిటి ? ఇ. సి. జి.పరీక్ష చేయించుకోకుండానే గుండె జబ్బు నిర్ణయించ వచ్చునా ?

ఏమైనా మనస్సుకి అశాంతి కలిగించే విషయాలు, మనిషిని పీడిస్తున్న సమయాలు, పరాకాష్ఠనందుకుంటే, ఛాతీ నెప్పి, ఆయాసం, మైకం కమ్మటం, ఒళ్లంతా చెమటలు పోయటం, చేతులు పీక్కుపోతున్నట్లుండటం "హార్ట్ ఎటాక్" అనే రోగం అంటే మీరు ఉదహరించిన వ్యవహారిక పదం—"గుండెజబ్బు" లక్షణాలు.

అన్నిచోట్లా, ఈ విలువైన "ఇ. సి. జి." యంత్రం ఉండటం, ప్రస్తుతం జరుగని పని కాబట్టి, వైద్యులు, కేవలం రోగిని పరీక్షించి మాత్రమే, దీని సహాయం లేకుండానే ఈ రోగాలను కనుగొనటం, చికిత్స చేయటం, మన దేశంలో నూటికి 80 శాతం జరుగుతున్నదే!

ఎం. చిర్రికూరపాడు

నా వయసు 22 సం.లు. 5, 6 నెలలుగాగొంతు నసగా వుంటోంది. ఎప్పుడూ జలుబు చేసినట్లుంటుంది. "ఆంబిస్ట్రిన్" యింజక్షన్లు 30 వాడాను. ప్రయోజనంలేదు.

గొంతులో "నస"గా ఉండటం— 5, 6 నెలలుగా ఉంటే— దానికి అంటే గొంతు— దానికి సంబంధించిన భాగాలలో ఏదో మార్పుని తెలియ చేస్తుందని, చాలా సులభంగానే అందరికీ తెలిసే విషయమే కదా! ఇ. ఎన్. టి శాఖకు చెందిన వైద్యుల సలహా పొంది తర్వాత వైద్యం మొదలుపెట్టితే త్వరగా నయమయ్యే అవకాశం ఉన్నది. అలాగాకుండా, "ఆంబిస్ట్రిన్" ఇంజక్షన్లు రోగనిర్ధారణ గాకుండానే వాడటం, రోగికి చాలా మటుకు చెడుపు చేకూర్చగలదని, 30 యింజక్షన్లు వాడినా ఫలితం లేదంటే ఆ ఇంజక్షన్‌లు పనిచేయుటంలేదని తెలుస్తున్నదికదా!

జె. యస్. ఆర్. – జోహాన్‌పురం

నా కాలులో తెల్లని పురుగు ఒకటి కొంచము బయటికి వచ్చి కాలు వాచింది. చాలా నొప్పిగా వున్నది. దీనికి ఏమందు వాడవలెను.

ఈ పురుగుని "గినీవర్మ్" అంటారు. నీళ్లలో ఈ పురుగు యొక్క గ్రుడ్లను మింగిన నత్తలు మొదలయిన చిన్న జంతువులను, నీటిని బాగా శుభ్రం చేయకుండా (కనీసం వడికట్టకుండా) వాడితే ఈ గ్రుడ్లు మనశరీరంలోని కండరాలలో అమరి చాలా పొడుగు పెరుగుతాయి. ఈరోగం ఉన్నవారు, క్రమంగా ఈ పురుగుని పుల్లతో చుట్టుకొంటూ రావాలి. ఈ సమయంలో కాలు నీళ్లలో ఉండాలి. బలవంతాన మొత్తం ఒకేసారి లాగెద్దామని అని ప్రయత్నిస్తే కాలంతా వాచి ఉంటుంది ఇతర లక్షణాలకు యాంటీబయాటిక్‌లు వాడాలి.

ప్రాప్తం



మల్లాది వెంకట కృష్ణమూర్తి

నెలాఖరులో నాగమణికి రెండు రూపాయలు అవసరం అయాయి. నాగమణి ప్రక్కభాగంలో అద్దెకున్నావిడ ఓ మంచి తెలుగు సినిమాకు వెళ్తూ 'మీరూ వస్తారా?' అని పిల్చింది నాగమణిని.

"ఆయన డబ్బు యిచ్చి వెళ్లలేదు ఎల్లుండయితే వస్తాను. రేపు జీతాలందుతాయి" చెప్పింది నాగమణి.

మనసులో నాగమణికికూడా ఎలాగయినా ఆ సినిమా చూడాలని వుంది. కాని రెండు రూపాయలే లేవు. నాగమణి కొంచెంసేపాగి అన్నది మళ్లా ఆవిడతో.

"పోనీ మీరో రెండు సర్దారంటే, రేపు సాయంత్రం జీతం రాగానే ఇచ్చేస్తాను."

నాగమణిని సినిమాకి పిల్చినావిడ అన్నది

"నాదగ్గర సరిగ్గా నాలుగు[illegible] నిజం చెప్పద్దూ. నాకు నిన్ను తీసువెళ్లాలనే వుంది. వారు నన్ను రెండు [illegible] కొనమని పైన రెండూ ఇచ్చి వెళ్లారు సాయంత్రం యింటికి వచ్చాక [illegible]లేదంటే పెద్ద రాద్ధాంతం చేస్తారు [illegible] ముంది ఆయన [illegible]"

నా[illegible]మణికి [illegible] [illegible] [illegible]లుసు


కాబట్టి మారు మాట్లాడలేదు.

"సరిగ్గా ఒకటిన్నరకి బయలుదేరుతాను. రాగలిగితే ఎక్కడైనా సంపాదించి రామ్మా. ప్లీడర్‌గారి భార్య నడిగితే ఇస్తుందేమో చూడు" సలహాచెప్పి వెళ్ళిపోయిందావిడ.

నాగమణికి ప్లీడర్‌గారి భార్య నడగడం ఏమాత్రం ఇష్టంలేదు. ఓ ఆలోచన తళుక్కు మంది మనసులో. అవును. అలాచేస్తే ఏం? తనుకుంది. తన ఆలోచనను వెంటనేఆవిడతో చెప్పి ఆవిడ అంగీకారం కూడా పొందింది.

*   *

లాటరీ ఫలితాలు ముద్రించిన కాగితం కొనుక్కొచ్చాడు నాగమణి భర్త 14వతారీఖు



CMTB-17-203 TL

పుదయం. తనుకొన్న రెండు లాటరీటిక్కెట్లు టేబిల్ డ్రాయర్‌లోంచి తీసి చూశాడు. ఈసారి కూడా రెండు సిరీస్‌లలో ఒక్క దాంట్లో నయినా కనీసం యాభై రూపాయల ప్రయిజ్ అయినా రాలేదు.

ప్రక్కింటాయన నాగమణి మొగుడు దగ్గిర ఆ కాగితం అడిగి తీసుకుని తనభార్య కొన్న రెండు లాటరీ టిక్కెట్లు తీసి చూశాడు.

"వచ్చింది. వచ్చింది" అని అరిచాడు సంతోషంగా. గట్టిగా.

"ఎంత?" అడిగాడు నాగమణి మొగుడు ఆదుర్దాగా.

"రెండవ బహుమతి. ఇరవై వేలు. ఇదిగో నంబరు. 53/192. అబ్బ. ఎన్నాళ్ళకి భాగ్యలక్ష్మికి నా మీద దయకలిగింది."

"కంగ్రాచ్యులేషన్స్ గురూగారు." అన్నాడు నాగమణి భర్త కొద్దిగా ఆనందంగా, బాగా ఈర్ష్యగా.

నాగమణి భర్త ఇంట్లోకి వెళ్ళి, వంట చేసుకుంటున్న నాగమణితో అన్నాడు.

"ఆ ప్రక్కింటాయన ఎంత అదృష్టవంతుడో. లాటరీలో సెకండ్ ప్రయిజ్ కొట్టేశాడు. మనమూ వున్నాం ఎందుకూ?"

'ఎంత?' అడిగింది నాగమణివిస్మయంగా.

"ఇరవై వేలు."

పది, పదిహేను క్షణాల తర్వాత అరిచింది నాగమణి గట్టిగా, అప్పుడే గుర్తొచ్చినదానిలా.

"అయ్యో! అవి మన టిక్కెట్లేనండీ"

నాగమణి భర్త అయోమయంగా చూసాడు భార్య మొహంలోకి.

"అవును. క్రిందటి నెలాఖరున సినిమా కెళ్దాం అంది ఆవిడ. నా దగ్గర రెండు రూపాయలు లేక, మీరు కొన్న రెండు టిక్కెట్లూ ఆవిడకి అమ్మి, ఆ డబ్బుతో ఆవిడతో సినిమా కెళ్ళాను."

"మరి మనింట్లో డ్రాయర్‌లోని టిక్కెట్లెక్కడివి?" అడిగాడు నాగమణి భర్త. అప్పటికే కళ్ళెర్ర చేసాడాయన.

"మరీ జీతం ఇవ్వగానే రెండు లాటరీ టిక్కెట్లు మళ్ళీ కొని వాటిని డ్రాయర్‌లో పెట్టాను. మీకు చెప్దామనుకుంటూనే మర్చిపోయాను. ఓరి దేముడోయ్. నాచేత ఎందుకిలా చేయించావ్‌రా"

నాగమణి కళ్ళవెంబడి బొటబొట కన్నీళ్ళు కారుతున్నాయ్.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి. ఎన్. ఎమ్. కొట్టాలపల్లి

.... మీ ముఖం మీరాకే అంత ఘోరంగా కన్పిస్తుంటే మరి మీ శ్రీవారు ఈ భీభత్సాన్ని ఎలా వోర్చుకొంటున్నారో?

ఆయన గరళం మింగకల్గిన కాలకంఠులు. గంగని నెత్తిమీద కూరిపించుకోగల—శక్తిసంపన్నులు పైగా లావలదినది రంభ అని తన కళ్లతో చూడ కల్గిన సహృదయులు' అంచేత వోర్చుకుంటున్నారు.

ఎం. ఎస్. ఆర్. తిరుపతి

మహిళా సంవత్సరం యొక్క ఆశయాలు....

చాలా ఉన్నాయి. కాని మనవాళ్లు ప్రతి ప్రత్యేక సంవత్సరాలలాగా దీన్నీ తిరునాళ్లలా వాడేసి అసలు సమస్యలు దాటేస్తున్నారు. ఉపన్యాసాలు, సెమినార్లు, ప్రమాణాలు, వోదార్పులు, మొసలి కన్నీళ్లు కాపు కావలసినవి. ఈ సంఘంలో అన్ని రంగాలలో. స్త్రీపురుష సమానత్వం ప్రాతిపదికగా ఉండాలన్న మహదాశయం ఆచరణలోకి తేవాలనే పాపం దీన్ని మహిళా సంవత్సరంగా ప్రకటించారు గాని, 'మీరింత దిగజారి ఉన్నారని పదే పదే జ్ఞాపకం చేసి కాలక్షేపం చేయడానికే తమ తమ ఆశ్రితులకు అవకాశాలు కల్పించి ప్రభుత్వపు ఖర్చుమీద అటూ యిటూ తిరగడానికీ కాదు. అదీ సంఘ సేవికలు, సంఘ సంస్కర్తలమని చాటుకొనే పెద్దమనుషులు—గుర్తిస్తే ఎంతో బాగుండును. అంతేకాదు. చట్టం చేస్తే చాలదు— పని కూడా ప్రారంభించాలని కూడా తలపెట్టాలి.

ఎమ్. ఆర్. ఎస్. విజయవాడ

అవకాశాలు ఎప్పుడు ఎలా వస్తాయో ఎలా తెలుసుకోవడం?

అవకాశం చాలా బలవత్తరమయినది అందుకే గాలం వేసి ఉంచాలి. ఎదురు చూడని చోటనే చేపలు పడతాయి!

పి. వి. ఆర్. ఎమ్. కొల్లాపూరు

పెళ్లాం పిల్లలని వాళ్ల దారిన వాళ్లని వదలి వేసి తమ జల్సాలలో మునిగితేలే మగవాళ్లను ఏమనాలి?

వాళ్లనేం అనకూడదు. వాళ్లు శుద్ధ వేదాంతులని గ్రహించాలి మనం. 'పెళ్లాం గడప దాకా నా, కొడుకు చితిదాకానా' తప్ప ఎవరూ కూడా రారని గ్రహించిన మహానుభావులు. కూడా రాని సిరి కోసం ఎందుకీ అర్థం లేని శ్రమ అని హాయిగా తమ జీవితాలు గడిపేస్తున్నారు.

ఎమ్. ఎమ్. ఆర్. బరంపురం

మగవాడు నైతికంగా పతనం అయితే తప్పు పట్టని ఈ సంఘం ఆడదాని పతనం పట్ల ఎందుకంత పాపభీతి! అని మీరు మీవాళ్లని సమర్థిస్తున్నారు కదా? 'ఒకరు గడ్డి తింటున్నారని మీరూ తింటారా?"

తినం— కాని మీరు దాన్ని గడ్డి తినడం అనడంలేదు. మా హక్కు. మా ఇష్టం. అంటున్నారే. అక్కడే వస్తుంది తంటా.

గణేశ్ కాశీబుగ్గ

12—15—22—5—9—19—2—12—9—14—4

25—15—21 20—8—9—19—13—1—4?

అబబ్బ! నాకిలాంటి లెక్కలంటే మహా విసుగు అయినా మీ సరదా నెందుకు కాదనాలి?

25—5—19, 1—14—4, 14—15

సరేనా?!

టి. వి. ఎస్. ఎమ్. బుచ్చిరెడ్డిపాలెం

ఉత్తమ స్త్రీకి ఉండవలసిన లక్షణాలేమిటి?

సుభద్రలాంటి ముగ్ధత్వం, రుక్మిణిలాంటి సాధ్వీత్వం, సత్యభామలాంటి తలపొగరు.

ఎమ్. వి. ఆర్. కొత్తగూడెం

కష్టాలు సుఖాలు అనే యీ రెండు పదాలలో ఏది ముందు?

ఏది ముందు? ఏది వెనుక అనే ప్రసక్తి లేదు. ఒకదాని వెంబడి ఒకటి చీకటి వెంట వెలుగులాగా వస్తూనే ఉంటాయి' అంచేత కష్టాలని ఊహించుకుని బాధపడకండి. ఎందుకో తెలుసా? ... రెండు సార్లు బాధపడాల్సి ఉంటుంది— ఒకటి. కష్టాలు ఊహించుకున్నప్పుడు. రెండు : కష్టాలు అనుభవించవలసి వచ్చినప్పుడు!

ఎల్. వి. ఆర్. ఖమ్మం


పాపం భగ్నప్రేమికుల మీద అలా విరుచుకు పడతారెందుకు? అసలు వోదార్చే శక్తి మీకు లేదంటాను ఒప్పుకుంటారా?

ప్రేమ భగ్నం కావడానికి కారణాలు వెంతకాలి. దమ్ముంటే ఎదుర్కోవాలి. ఏదో ఒకటి చెయ్యాలి. అంతేకాని దేవదాసు పోజు పెట్టి ప్రాణాలు తీస్తే ఎలా? ఇలాంటి వారిని వోదార్చిస్తే— ఇంకా పిచ్చి చంపుతారు. కాస్త కసిరితేనైనా వోక్షణం ఆగి తమ పరిస్థితి గురించి— ఆలోచిస్తారని— కసురుతానంతే!

సి. ఎ. ఆర్, మారుట్ల

మీ జవాబుల్లో నిజం ఉండొచ్చుగాని చెప్పే విధానంలో పదిమందినీ ఆకట్టుకొనే రమ్యత లేదు. గయ్యాళితనం ఉంది.

నిజం నిప్పులా కాలుస్తుందేగాని దూదిలా, వెన్నపూసలా మృదువుగా ఉండదు... నాకు భజన కూటం అక్కరలేదు. అంచేత [illegible] పదిమందినీ ఆకట్టుకొందుకని నిప్పుమీద నీళ్ళు చల్లను.





సామాన్యుని సణుగుడు

మన దేశంలో క్రికెట్ పిచ్చి యింతాఅంతా కాదు. టెస్ట్ మ్యాచ్ జరిగిందీ అంటే బొంబాయి మద్రాసులాంటి నగరాల్లో ఆఫీసులకీ బళ్లకీ కూడా ఆటవిడుపే. తమాషా ఏమిటీ అంటే మన కుర్రాళ్లలో చాలామందికి దీన్ని చూడ్డం, రేడియోలో వినడం తప్ప ఆడ్డం సర్దాలేదు– పైగా సినిమాతారలంటే మోజు పడ్డట్టు కొందరాడపిల్లలు క్రికెట్ క్రీడాకారులంటే మోజు పడుతున్నారు. టెన్నిస్ ఆటగాళ్ల ఫొటోలు చూస్తున్నారు తప్ప, అబ్బాయిలు ఎన్డైనా చేస్తున్నారా? అంటే అనుమానమే... జాతీయ క్రీడ అంటే ఏవిటి? బాబూ అని కొంతమంది కళాశాల బాలుర నడిగితే అటువంటి పదార్థం తెలీదన్నవాళ్ల సంఖ్యయే ఎక్కువ కాపోతే కొందరు టక్కున "క్రికెట్" అన్నవాళ్లున్నారు అంటే ... "హాకీ" గతి అలా వుంది మరి– కొంత నయమేగా! క్రికెట్నైనా కుర్రవాళ్లు తెల్సుకున్నారూ... అది అలా వుంచండి. ఇప్పుడు మన క్రికెట్ టీము ఆమధ్య యింగ్లాండ్ వరల్డ్ కప్‌లో గట్టి దెబ్బ తినేసిన తర్వాత న్యూజిలాండ్‌కీ వెస్ట్ ఇండీస్‌కీ వెళ్లాలంటేనే హడలిచస్తున్నారు. ఉద్యోగాల్లోలాగే ఆటల్లో కూడా పాతసరకూ, పాతవాళ్లూ అలాగే వుండిపోవాలనే థియరీ మనవాళ్లది. ఎన్నాళ్లైనా కొత్త కుర్రాళ్లని ట్రెయినింగ్ అయితే ఛాన్సు యిస్తాం అనరు– అందుకే కాస్త మీసాలు మెలిత్రిప్పేటందుకు వీలుగా శ్రీలంక క్రికెట్‌టీముతో యిప్పుడు అనధికార టెస్టు పోటీలు మొదట మన హైదాబాదులోనే ప్రారంభించారు ఆడారు. గెలిచారు కూడా. యీ సణుగుడు ప్రారంభమయ్యేసరికి. కాని సమస్య ఏమిటి? అంటే, మనకి వోప్నింగ్ బ్యాట్స్‌మన్ ఎవరూ? గవాస్కర్‌తో యింజనీర్ వెళ్తాడా? పార్కర్ వెళ్తాడా? లేదా మాజి కెప్టెన్ పటౌడీ చెప్పినట్లు 'శర్మ' బెటరా? ఏదైతేనేం వోప్నింగ్ పెయిర్, బ్యాటింగ్‌కి లాటరీ వేసి పేర్లు తీయాలేగాని... వూహూం గోడల్లాగ నిలబడి ఆడి బౌలర్ల పని తీసే వోపెనింగ్ పెయిర్ లేదు.

ఇక మన బౌలింగ్ వోప్నింగ్ పెయిర్–



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



కొత్త కప్తాను

బిషెన్ సింగ్ బేడీ

అది లాంఛనంగా ఆ అయిదారు ఓవర్లే తప్పు పట్టుకుని పది ఓవర్లు వేసే బౌలర్ లేనేలేడు... ఎంత సేపు క్రీకుల మీద అవతలివాడ్ని లాగాల్సిందే తప్ప-ఐతే బంతి చితికిలేగాని క్రేకు తిరగదే... ... ఫాస్ట్ బౌలర్ దాని పప్పుపిండిచేతే తప్ప-స్పిన్నర్ల ఆట సాగదూ- సో ... యిదీ సమస్యే- అసలు ఫాస్ట్ బౌలింగ్ ప్రాక్టీసు చేసే కుర్రాళ్లకి స్పెషల్ ట్రయినింగ్ కోచెస్‌ని పెడితే ఏం తప్పా? నిజానికి ఈ దేశంలో క్రికెట్ సీజన్ అంతా కలిపి మూడున్నర మాసాలుండదు – ఆ కాసిన్ని రోజులు మాంచి ట్రయినింగ్ యిస్తాం అని ఓ పాతిక మంది మెరికల్లాంటి ఫాస్ట్ బౌలర్లని పట్టుకుపోయి కోచింగ్ క్యాంప్‌లో సినిమా వాల్‌పోసర్లు కనిపించనంత జాగ్రత్తా ట్రయినింగ్ యివ్వరాదా? ఇప్పుడు బిషెన్‌సింగ్ బేడీ కాప్టెన్ అయ్యాడు.వెంకట రాఘవన్‌లాగే ఫేడవుట్ అయిపోరాడా? లేక పటౌడీలాగే ఆటమరిచిపోయి కేవలం బౌలింగ్ ఛేంజీ ఫీల్డింగ్ ఛేంజీ మాత్రం చేస్తూ క్రీకులు వెయ్యటం మర్చిపోతాడా? ఎంతైనా పటౌడీమాత్రం మంచినాయకుడు ఇప్పుడు మనం నిజానికి కెప్టెన్ కోసం కూడా వెతుకుతున్నాం... ఔనా? – పాలిటిక్స్ ఆఫ్ క్రికెట్ తెలీనివాడి సొద యిదంతా ఏమంటారు?– ఇన్ సెర్చ్ ఆఫ్ ఎ కాప్టెన్ ఐ రిమైన్. [వీరాజీ]

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

పక్షికి ఎంతో సౌందర్యాన్ని శోభను చేకూర్చాయి.

కోపల్లి కమలకుమారి, ఫిలిప్సు, పూర్ణ, (మహారాష్ట్ర)

సీరియల్

14—11—75 పత్రికలో "శ్రావణ సంధ్య" సీరియల్‌లో బాపుగారు నాగేశ్వరరావుగారు రఘునాథ్ సలీమణిని క్రింది విధంగా వర్ణించారు. "క్రిందినుంచి పైవరకూ ఎత్తువల్లాటు లేకుండా వార్నీసు పులిమిన దేహాయపు స్తంభంవలె వుంది. ఈ అందానికి తోడు ఎలకతోకలాంటి జడ....." కాని బాలిగారి చిత్రంలో ఆవిడకు ఎలకతోకలాంటి జడబదులు ముడి ఉంది.

యస్.కె. జ్ఞానదేవ్, (పూడిమడక).

కథలు

21.11.75 వ సంచిక మీద రిషిక పూర్ ముఖచిత్రం చాలా బాగుంది.

"ఆడబుద్ధి" కథ చాలా బాగుంది. చెలువునాదే కథ చదువుతున్నంత సేపూ ఏదో సినిమా చూస్తున్నట్లే ఉంది.

గుండారపు అప్పారావు, (ఏటికొప్పాక)

* * *

14.11.75 తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో సుపుత్రుడు కథ చాల బాగుంది.

సీరియల్స్ (పత్రికలోవి) చాల బాగుంటున్నవి. ధర్మపథం చాల బాగుంది. కె. రామలక్ష్మిగారి జవాబులు మమ్ముల్ని ఎంతో ఆకర్షించుచున్నవి. ఇకముందు కూడ ఇలాంటి కథలు వేసి శ్రోతలనందరిని ఆనందింపచేయుదురు అని ఆశిస్తున్నాము.

బి. టి. అలకరాజేశ్వరి, బి. టి. జయలక్ష్మి & బి. టి. శ్రీనివాసు, (విశాఖపట్నం.)

* * *

మంజుల, శోభన్‌బాబుల ముఖచిత్రముతో వెలువడిన పత్రిక చాల ఆకర్షణీయంగా ఉన్నది. సుపుత్రుడు కథలో తల్లి తండ్రులు తెగించి చేయలేని పని కుమారుడు చేశాడు. ప్రచురించిన మీకు మరియు రచయితకి నా ధన్యవాదాలు.

కుమారి భవనీదేవి (మహేంద్రవాడ)

సినిమా

శోభన్‌ను 'హిమాన్‌గా' ఉదహరిస్తున్న శ్రీని వాస్‌గార్కి 14—11—75 పత్రికలో రాసె నాయి ఉదయమేగారి జవాబు సమంజసమైంది 'ఎంత కున్న హీరోలందరూ హీమాన్‌లే' అన్నమాట అక్షర సత్యం

పి. సీతారామశర్మ (మద్రాస్—1.)

మినీ ఇంటర్వ్యూ

ఇక 14.11.1975 తేదీన విడుదలైన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో నా మినీ ఇంటర్వ్యూ ప్రచురించినందుకు కృతజ్ఞతలు. వీరాజీగారు అందులో థర్డ్ బి. కాం అయినట్లు ప్రచురించిరి. కాని నేను వాస్తవముగా ఇప్పుడు సెకండ్ బి. కామ్. చదువుచున్నాను.

అళహరి హేమచంద్. (రేపల్లె.)

డాక్టర్ సలహాలు

డాక్టరుగారి సలహాలు జబ్బుకు తగిన సలహాలు ఇవ్వక దగ్గరలోవున్న స్పెషలిస్టును సంప్రదించండి అని ప్రతి ఒక్కరికి సలహా ఇస్తూవుంటారు. ఈ పద్ధతి మరిఏమి బాగాలేదు.

ఎం.ఎస్. సాలమోన్ రాజు, (బెంగుళూరు.)

తేనె చుక్కలు

చిన్నతప్పు : తేనె చుక్కల పుస్తకంలో పేజీలు 30+30 వెల రు. 2—50 లు కాని 21—11—'75 సంచికలో వె. 50 పై. లు అని వడ్డది దయతో చిన్న సవరణ వేయగోర్తాము.

కె. రవీంద్ర ప్రసాద్ (రచయిత) (పొన్నూరు)

అణుయుగంలో ఇండియా

పరిశ్రమలు వ్యవసాయం వాణిజ్యం ఇత్యాది వాటికోసం ప్రత్యేకంగా కృషి చేయగలమన్నభావంతో వెలువడిన 'అణుయుగంలో ఇండియా' మాస పత్రిక ప్రారంభ సంచిక మా కార్యాలయం చేరింది. వెల రెండు రూపాయలు. సంపాదకుడు సి.పార్థ సారధి: ప్రతులకు అణుయుగంలో ఇండియా వినయ సదనం.శివాలయం వీధి, విజయవాడ.11



"మీ అబ్బాయిలంతా ఉద్యోగం కోసం వెతకడం మానేసి హాయిగా స్వయం ఉపాధి పథకం—చేపట్టారంటున్నావ్– ఏం చేస్తున్నా రేవిటి ??"

"పెద్దవాడు జంతికలమ్ముతాడు చిన్న వాడు జిలేబులు, మూడోవాడు బెట్టాచి... వేరుశనగపప్పు అమ్ముతుంటారు !!!"


40 సం॥ అనుభవం

వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును

వివరములకు: రా అండ్ కో రిజిస్టర్డు ఆసుపత్రి

గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్ ఫోన్: 42870, ఇంటి ఫోన్: 38544

ముందుకు సాగిపోతూన్న ఈ కాలంలో జీవితంలోని సుఖసంతోషాల కోసం,



ఇందులో శక్తిని పెంపొందించే ఆయుర్వేద ద్రవ్యాలెన్నో సరిన మానంగా సూత్రీకరించబడ్డాయి. ఆ ద్రవ్యాలు: అశ్వగంధ, కౌంచ, చంద్రోదయ (మకరధ్వజ), మాణిక్య భస్మ, అభ్రక భస్మ, శిలజిత, ఏంబర్ (పచ్చ కర్పూరం), కస్తూరి & ఇటు వంటివి ఇంకా ఎన్నో. వీటన్నింటితో దానికదే సాటి అనిపించే ఉత్పాదనే సైనెక్స్.

సైనెక్స్—వృద్ధాప్యంలోనూ, బలహీన పరిస్థితుల్లోనూ ఒక మహత్తరమైన వర ప్రసాదం.

10 మాత్రలుగల స్ట్రిప్ ప్యాకింగ్‌లలో దొరుకుతుంది.

ZANDU PRODUCT

ది జండూ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్, బొంబాయి-400 025

3 BROTHERS/TEL

వైద్యము

నత్తియుందా? బాగుగామాట్లాడుటకు డా. సూరత్‌కర్ "అంటిస్టామర్ సెట్టు" వాడండి. అనేకులు లాభ పడ్డారు. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాసి, 50 Ps. Stamp జతచేసి పంపండి.

Ramakant Brothers,
480, Shanwarpeth, Poona-30.

గృహిణులకు శుభవార్త!

కరెంటు కవ్వం

5 నిముషములలో వెన్న తయారు
నెలకు 5 పైసలు కరెంటు ఖర్చు
ధర రు. 250 మాత్రం

తయారీ దారులు:
సోనో విజన్,
ఏలూరురోడ్, విజయవాడ-2.

దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగం చిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్ల నష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టుద్వారాకూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, ఫోన్: 551, మార్వాడీగుడివద్ద, తెనాలి.
బ్రాంచి: 9-డి, శివాజీస్ట్రీట్, మద్రాసు—17

రాదారి పడవ

(11వ పేజీ తరువాయి)

విమర్శకుడితోలాగా నాతోవాగ్వివాదం చేయకు'

"నువ్వుకూడా నా శ్రీనివాస్‌లాగే ఆలోచించు. నేను నిర్ణయాలను మార్చుకోవటం నువ్వెరుగుదువా?"

"సరేరా. నువ్వు సుఖపడుతుంటే చూడటం మాకు రాసిపెట్టి వుంటే, భగవంతుడు తప్పకుండా మాకు సహాయం చేస్తాడు" నిస్పృహతో అన్నాడు శ్రీనివాస్.

"అదిగో మళ్లీ చేతకాని మాటలు" నవ్వాడు సుబ్బారావు.

"సరే పోన్లే. ఇవాళ నీకు వేరే ప్రోగ్రామ్ లేవుకదా. సినిమాకి వెడదాం తయారవ్వు" అన్నాడు పేపర్ చేతిలోకి తీసుకుంటూ.

"వంట తగలెట్టాలిరా"

"నాకు తెల్సులేవోయ్"

"మీ ఆవిడకి యిబ్బంది యివ్వడం ఎందుకురా ఊరికే"

"ఐతే ఈసారి యిబ్బంది నీ వంతు. హోటల్లో తిందాం."

"చచ్చాం" చిలిపిగా అన్నాడు, దువ్వెన వెతుకుతూ. (ఇంకా ఉంది)

విద్యార్థుల నాటికకి వుత్తమ బహుమతి

తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ సాంస్కృతికోత్సవాల సందర్భంగా, బాపట్ల అగ్రికల్చరల్ కాలేజివిద్యార్థులుయుటీవలశ్రీ పాత్రో రచించిన "ఆగండి— కొంచెం ఆలోచించండి" నాటిక ప్రదర్శించగా 'ఉత్తమ ప్రదర్శన' బహుమతి లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. ఎల్. నరసింహం ఆధ్వర్యం వహించారు.

మీ దైవపూజల ఫలితం

అసలైన దైవారాధన రహస్యాలు తెలుసుకోకుండా ఒకర్ని చూచి ఒకరు చేసే ఫలపుష్ప ధూపదీప పూజలు జీవితమంతా చేసినా ఫలితం లేకపోగా మానినరోజున కీడు కలుగుతుంది. అలాంటి కొన్ని సందర్భాల్లో పెద్ద ప్రమాదాలకే దారితీయవచ్చు. ఈ నవీన కాలంలో దైవాన్ని పొందిన 59 మంది మహనీయులు, వారి ప్రియశిష్యులకు మాత్రం ప్రత్యేకంగా చెప్పిన అనేక దివ్య దైవారాధన రహస్యాలు, "**దైవదర్శిని**" అనే పుస్తకంలో ఉన్నాయి. దైవాన్ని నమ్మేవారంతా యీ పుస్తకాన్ని వెంటనే చదవటంవల్ల అంతులేని మంచిని పొందుతారు. అన్నీ తమకే తెలుసుననుకొనేవారు కూడా యిది చదివిన తరువాత వారు కని విని ఎరుగని ఎన్నో అద్భుతమైన గొప్ప విషయాలు తెలుసుకోగలిగేమన్నారు. ఇవన్నీ వెంటనే తెలుసుకొని మీ జీవితం వృధా అవకుండా, మీ భక్తికి తగ్గ ఫలితాలతో మీ జీవిత బాధలనుంచి విముక్తి పొందండి. రచన: యం. ఎస్. మూర్తి, యం. ఏ, ధర రూ. 10 పోస్టుఖర్చు రూ. 2 అదనం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు-4, ఆంధ్రకు వ్రాస్తే మీకో పుస్తకం వి. పి. పోష్టుద్వారా వచ్చును.

"శాంతీ! నీ డ్రస్‌లో యింకొంచెం మార్పు రావాలి."

అంటే నైట్ డ్రెస్ వేసుకోవాలా? బెల్ బాటమ్ ప్యాంటూ, బుష్‌షర్టూ ధరించాలా? లుంగీ వేసుకోవాలా? అనుకుంది శాంతి.

"నా మనస్సుకు నచ్చినట్టు, నా కోర్కెలకు తగినట్టు కట్టూ బొట్టూ మార్చాలి. అంటే ఏమీలేదు. నా దృష్టిలో స్త్రీ రాత్రివూట వెన్నెల్లా తెల్లగా వుండాలి. తెల్లటిచీర ధరించి, బర్మాముడి చుట్టుకొని, మల్లెపూలు పెట్టుకొని అప్సరసలా వుండాలి. అప్పుడే వాళ్ళు పులకరించి, కోర్కెలు నులివెచ్చనై, అనుభవాలకు పరిపూర్ణత ఏర్పడుతుంది అవునా?"

ఒక ట్రేలో బ్లాక్ అండ్ వైట్ స్కాచ్ బాటిలూ, రెండు గ్లాసులూ, రెండు సోడాలూ తీసుకొచ్చి టీపాయ్‌మీద పెట్టాడు నర్సన్న.

వాటిని చూడగానే శాంతి మనస్సు స్తంభించింది.

"ఎప్పుడైనా స్కాచ్ టేస్ట్ చేశావా?"

లేదన్నట్టు తల ఆడించింది శాంతి.

"ఓ పెగ్ ట్రై చేయ్. స్వర్గమనేది అరిచేతిలోనే వున్నట్టు అనిపిస్తుంది."

వొద్దన్నట్టు తల తిప్పింది శాంతి.

"మన ఆడవాళ్లకు జీవితాన్ని అనుభవించడం బొత్తిగా చేతకాదు. మనం కిటికీలోంచి చూసేదానికంటె, ప్రపంచంలో ఎక్కువ వెలుగే వున్నదన్న విషయాన్ని వాళ్ళు గ్రహించరు. అభిప్రాయాలూ, అనుభవాలూ వంట ఇంటినీ, పడగ్గదినీ దాటిపోవు." అన్నాడు రఘునాథ్ గ్లాసులో విస్కీ పోస్తూ.

ఓపెనర్‌తో సోడా ఓపెన్ చేసి ఆ గ్లాసులో పోశాడు నర్సన్న. తర్వాత బయటికి వెళ్లాడు.

"నేను విస్కీ తాగడం మా ఆవిడకు నచ్చదు. ఆ రోజు నా పక్కన పడుకోదు. అంచేత నేను అవకాశం వచ్చినప్పుడల్లా విస్కీ తాగుతుంటాను ఏదో నెపంతో."

నవ్వాడు రఘునాథ్.

ఆ జోక్‌కు శాంతి చలించలేదు.

"శాంతీ! జీవితంలో మనం కొన్ని సుఖాలను ఆశిస్తే, మరికొన్ని సుఖాలను వొదులుకోవాలి. నేను లీలామణి ఆస్తిని అనుభవిద్దామని పెళ్లి చేసుకున్నాను గానీ, ఆమెను కాదు. ఆమె పక్కన పడుకొనివుంటే, తుమ్మమొద్దు పక్కన పడుకొన్నట్టే. ఆమె మంచం మీదకు పనికొచ్చే మనిషి కాదు."

మోతాదు పెంచి నవ్వాడు రఘునాథ్. ఆ నవ్వు శాంతికి వెగటుగా తోచింది.

"క్లియోపాట్రా ముక్కు గనక కాస్త పొట్టిదై వుంటే, ప్రపంచ చరిత్ర మరో విధంగా వుండి వుండేదట! అల్లాగే నా భార్య గనక అందమైంది అయివుంటే — నీలాంటి వాళ్లకోసం అర్రులు చాచే అవసరం వుండేది కాదు; నా బ్రతుకు మరోరకంగా ఉండేది శాంతీ!"

గ్లాసులో విస్కీ అయిపోయింది. మరో పెగ్గు స్వర పోశాడు. నర్సన్న వచ్చి సోడా ఓపెన్ చేసి, గ్లాసులో పోసి మళ్లీ బయటకు వెళ్లాడు.

ఆ తర్వాత మరో పెగ్గు...

వొంట్లో నిషా ఎక్కుతోన్నకొద్దీ, గాలిలో

శ్రావణ సంధ్య


(30వ పేజీ తరువాయి)

గడ్డిపోచలగా వొళ్ళు తేలిపోతూన్నకొద్దీ ఏవేవో మాట్లాడుతూనే ఉన్నాడు జీవితాన్ని గురించీ, దాంపత్యాన్ని గురించీ, వ్యాపారాన్ని గురించీ, లోకప్రవర్తనను గురించీ, ఆచార వ్యవహారాల్ని గురించీ.

ప్రాణం వున్న బొమ్మలా కూర్చుని వింటూనే వుంది శాంతి. కాని ఆమె మాట్లాడటంలేదు — మనస్సుతో తప్ప.

ఎనిమిది గంటలు కాగానే విస్కీ గ్లాసును బోర్లించాడు — ఇక చాలు అన్నట్టు.

"శాంతీ! నేను తాగుబోతును కాను. ఇలాంటి అవకాశాలు వొచ్చినప్పుడే తాగుతాను. ఆ తాగటం కూడా పరిమితంగానే తాగుతాను. ఎందుకనుకున్నావ్? విపరీతంగా తాగితే, వొళ్ళు తెలీకుండా పడిపోతాను. పక్కన రంభ వున్నా ఒకటే, రాతి బొమ్మ వున్నా ఒకటే! స్త్రీ కాంక్ష చచ్చిపోతుంది. అంచేత లిమిట్‌గా తాగుతాను. ఇవ్వాళా అలాగే తాగాను — నీ కోసం, నా కోసం. నేను వ్యాపారస్తుడ్నే గానీ డబ్బు మనిషిని కాను. డబ్బు సంపాదనా లాలసతో మిగతా సుఖాల్ని త్యాగం చేసే దద్దమ్మను కాను. కొంతమందిలో ధనాశ పెరిగినకొద్దీ, స్త్రీ వాంఛ క్షీణిస్తూ ఉంటుంది. సంపాదన యావలో స్త్రీ సుఖాన్ని మర్చిపోతారు. నేను అలాంటివాడ్ని కాదు. ఇంకా ఆ దశకు చేరుకోలేదు" అంటూ రఘునాథ్ ఆమె నడుంచుట్టూ చేతులువేసి దగ్గరకు లాక్కున్నాడు.



నోట్లోనుంచి విస్కీ వాసన గుప్పుమన్నది. ఆమె ముక్కు చిట్లించింది. అది గమనించలేదు రఘునాథ్. ఆమెను కౌగిలిలో బంధించి పెదవులమీదా, చెంపల మీదా మోటుగా ముద్దులు పెట్టుకున్నాడు.

అవకాశం కోసం కాచుకొని కూర్చున్న కోర్కెలన్నీ అతనిలో ఒక్కుమ్మడిగా విజృంభించినాయి. ఆమెను అలాగే కౌగిలిలో ఇముడ్చుకొని మెల్లగా ఎయిర్‌కండిషన్డు సూట్‌లోకి, డన్‌లప్ బెడ్‌పైకి తీసుకెళ్లాడు రఘునాథ్. కీ ఇస్తే నడిచే బొమ్మలాగ వెళ్లింది శాంతి ఆ గదిలోకి.

22

మేనేజింగ్ డైరక్టరుకు పర్సనల్ అసిస్టెంట్‌గానే శాంతి స్థిరపడిపోయింది. రెండు మాసాల సెలవు అయిపోవటంతో జ్యోతి వచ్చింది. ఆమె స్థానంలో మరో స్త్రీ వుండటం చూసి ఆమెకు నవనాడులూ క్రుంగిపోయినాయ్. వెంటనే రఘునాథ్ దగ్గరకు వెళ్లింది.

"సార్! లీవ్ తర్వాత ఇవ్వాళ మళ్లీ డ్యూటీలో జాయిన్ అయ్యాను."

"అప్పుడే సెలవు అయిపోయిందన్నమాట! జ్యోతీ! ఈ మధ్య నీ ప్లేస్‌లో మరో లేడీని అపాయింట్ చేశాం. ఆమె వర్క్‌కూడా సంతృప్తిగానే వుంది. ఒక పని చేయ్! మేనేజరు దగ్గరకెళ్లి మరో సెక్షన్‌లో పని చూపెట్టమను. నీ శాలరీ మామూలుగానే వుంటుంది" అన్నాడు రఘునాథ్.

నిరాశతో నిలువునా క్రుంగిపోయింది జ్యోతి. ఎం. డి. కి పర్సనల్ అసిస్టెంట్‌గా వుండటంలో ఉద్యోగపు హోదా వేరు, మరో సెక్షన్‌లో టైపిస్టుగానో, డిస్పాచ్ క్లర్కుగానో, కూడికలు తీసివేతలు వేసుకొనే క్లర్కుగానో, గోళ్ళు గిల్లుకుంటూనో ఉండటంలో హోదా వేరు. ఈ మార్పు ఒక రకంగా డిమోషన్‌గానే తోచింది ఆమెకు — జీతంలో తగ్గింపు ఏమీ లేకపోయినా. శాంతి మీద విపరీతమైన కోపం వచ్చింది. దానికి తగిన శాస్తి చేసి, పూర్వపు స్థానాన్ని నిలబెట్టుకోవాలని నిశ్చయించుకొంది. అంతేగానీ ఎం. డి. ని తాను ఏం చేయగలదు? "యస్సార్!" అంటూ వెనక్కు తిరిగింది జ్యోతి.

రఘునాథ్ ఆమెను వెనక్కు పిల్చాడు.

"జ్యోతీ! ఒక మినిస్టర్‌గారి రికమెండేషన్ మీద శాంతిని తీసుకోవాల్సి వచ్చింది. నీ మనస్సు ఏమైనా నొచ్చుకొంటే, ఐయామ్ సారీ! కాని తప్పదు. అయితే ఈ విషయం గురించి నువ్వెళ్లి మా ఆవిడతో మొరపెట్టుకొంటే లాభం లేదు. అసలు ఈ మార్పును గురించి ఆవిడకు తెలియనివ్వకు. ఏమంటావ్?"

"యస్సార్" అంటూ తల ఆడించి గది బయటకు వెళ్లింది జ్యోతి. అంతమాత్రంచేత ఆమె హృదయంలో శాంతి మీద రగిలిన పగా, ద్వేషమూ, ఉక్రోషమూ సద్దుమణగలేదు. ఆమెను ఆఫీసు నుంచి బయటకు పంపించే పథకాలను ఆలోచించ సాగింది.

[ఇంకా ఉంది]


దాసరి నారాయణ రావు
THARAKA RAMA
బి. రామ తారకం సమర్పించు
శ్రీ లక్ష్మి నరసింహ ఫిలిమ్స్
స్వర్గం - నరకం
నిర్మాతలు : యం.కె. మావుళ్ళయ్య
పి. యస్. భాస్కరరావు
నిర్వహణ. దిడ్డి శ్రీహరిరావు
రఘురామ (తారకరామ)
నవభారత్. శ్రీ తారకరామ